# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
# OFFICIAL REPORT

---

Second Day of the fifth Session of the
Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday the 29th July 1975

The House met at Ten a m of the Clock

(Mr Speaker in the Chair)

## CONDOLENCE MOTIONS

re· 1 The demise of Sri R B Ramakrishna Raju, a former member of the Andhra Pradesh Legislative Assembly.

2 The demise of Sri Gadiraju Jagannatha Raju, a former member of the Andhra Pradesh Legislative Assembly

3 The demise of Sri Addepalli Satyanarayana Murthy, a former member of the Andhra Pradesh Legislative Assembly

Sri J Vengal Rao (Chief Minister):— Sir, I beg to move.

1. "That this House places on record its deep sense of sorrow at the demise of Sri R B. Ramakrishna Raju, a former member of Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the Members of the bereaved family".

2 "That this House places on record its deep sense of sorrow at the demise of Sri Gadiraju Jagannatha Raju a former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family"

3. ' That this House places on record its deep sense of sorrow at the demise of Sri Addepalli Satyanarayana Murthy, a former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Mr. Speaker —Motions moved

10-00 a. m. శ్రీ జె వెంగళరావు ·—అధ్యక్షా, ఆర్. బి. రామకృష్ణరాజుగారు పెద్దలు. వారు పరమపదించడం విచారకరమయిన విషయం వారు మన రాష్ట్రములోను, ఉమ్మడి మద్రాసు రాష్ట్రములోను అనేక పదవులు నిర్వహించి మంచి పేరు ప్రఖ్యాతులు గడించారు. వారు చిత్తూరు జిల్లావారు, ఆంధ్రప్రదేశ్ అవతరించినతరువాత ఇక్కడ శాసన సభ్యులుగా ఉండి ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమి అధ్యక్షులుగా ఉండి వారి జీవితం ప్రజాసేవకు అంకితం చేశారు. వారు పెద్దలు మరణించడం విచారకరమయిన విషయం మన సభా పక్షాన, మా పార్టీ పక్షాన వారి ఆత్మకు శాంతి కలుగచేయాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియచేస్తూ యీ తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను

శ్రీ గాదిరాజు జగన్నాథరాజుగారు శాసనసభలో సభ్యులుగా ఉన్నారు వారు పెద్దలు పట్టుదలగల వ్యక్తి, వారు మంచి క్రిమినల్ లాయరు. తిరుపతి దేవస్థానం ట్రస్టుబోర్డు చయిర్మనుగా ఉన్నారు శాశ్వతంగా వారి కీర్తిప్రతిష్టలు నిలుపడానికి భీమవరంలో కళాశాల స్థాపించి ప్రజాసేవలో నిమగ్నులయినారు. వారి మరణం మనకుతీరనిలోటు, వారి ఆత్మకు శాంతి కలుగచేయాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి మా సానుభూతి తెలియచేస్తున్నాను.

శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తిగారు పాలకొల్లు వాస్తవ్యులు. వారు స్వాతంత్రసమరయోధులు, జైలుకు కూడా వెళ్లారు రాష్ట్ర రాజకీయాలలో ప్రముఖ పాత్ర వహించినవారు ఎన్నో దానధర్మాలు చేసేవారు. స్వాతంత్రముకు ముందు కేంద్ర పార్లమెంటులో సభ్యులుగా ఉన్నారు అనేక పదవులు నిర్వహించారు పది సంవత్సరాలు పాలకొల్లు మునిసిపల్ చైర్మనుగా పనిచేశారు. ఇక్కడకూడా శాసన సభ్యులుగా ఉన్నారు యీ మధ్యనే స్వాతంత్ర్య సమరయోధుల మహాసభ పాలకొల్లులో జరిగినప్పుడు వారిని దర్శించాను. వారు యీ మధ్యనే దివంగతులవడం విచారకరం, వారు పెద్దలు. మన రాష్ట్ర రాజకీయాలలో ప్రముఖపాత్ర వహించారు. వారు మరణించడం చాలా విచారకరమయిన విషయం యీ ముగ్గురు పెద్దలు మరణించడం చాలా విచారింప దగిన విషయం శ్రీ అద్దేపల్లిసత్యనారాయణ మూర్తిగారి ఆత్మకు శాంతి కలుగచేయాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియ చేస్తున్నాను

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుకొండ).—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన యీ సానుతాప తీర్మానాన్ని నా తరపున మా పార్టీ తరపున బలపరుస్తున్నాను శ్రీ ఆర్.బి. రామకృష్ణరాజుగారు జిల్లా రాజకీయాలలో సునిశితమయిన ప్రజ్ఞతో కృషి చేసి పాల్గొని కృషిచేశారు ఉమ్మడి మద్రాసు రాష్ట్రములోను, మన జిల్లా ఆంధ్ర ప్రదేశ్‌లోను చాలా కృషి చేశారు

శ్రీ గాదిరాజు జగన్నాధరాజుగారు మా జిల్లావారు. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా మా జిల్లాలో పెద్ద పేరుపొందిన క్రిమినల్ అడ్వకేటుగా రాణించారు బార్ లో ఆయన అంటే మంచి గౌరవభావం ఉంది, కేవలం వారి ప్రొఫెషనులోనే కాకుండా సోషల్ ఆక్టివిటీస్‌లో పాల్గొని మంచి పేరుగడించారు. వారు శ్రీ ప్రకాశం గారికి ముఖ్యమయిన శిష్యులు వారు ప్రజాపార్టీ స్థాపించారు, అప్పుడు పశ్చిమగోదావరి జిల్లా నుంచి అసంబ్లీకి కంటెస్టు చేశారు. వారు 1942లో స్వాతంత్ర సమరంలో పాల్గొన్నారు, వారిని అరెస్టుచేసి తొమ్మిది మాసములు సబ్ జైలులో ఉంచారు, వారు కాంగ్రెసు శాసన సభ్యులుగా ప్రముఖ స్థానం వహించిన వ్యక్తి తిరుపతి దేవస్థానం అభివృద్ధికి చాలాకృషి చేశారు. ప్రముఖమయిన కాలేజి స్థాపించి ఆ కాలేజి ఎక్స్పాండ్‌కు కృషిచేశారు. డిసిప్లిన్ మెయిన్‌టెయిన్ చేసేవారు, వారు చాలా ఎఫెక్టివ్ అడ్మినిస్ట్రేటరుగా రాణించారు, వారి మరణం మా జిల్లాకు తీరని లోటు

శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తిగారు కాంగ్రెసు వర్కరుగా ఉన్నప్పుడు మేము అంతా కూడా కాంగ్రెసు వర్కరుగా ఉన్నప్పుడు చాలా గౌరవించేవారు, వారు సోషల్ రిఫార్మిస్టు కాలేజికి లక్ష రూపాయలు దానం చేశారు. వారు సహకార సుగర్ ఫ్యాక్టరి స్థాపించారు, ప్రతి గ్రామము తిరిగి షేర్సు కలెక్టుచేసి ఫ్యాక్టరి వృద్ధిపరచారు మా జిల్లాలో అనేక వితంతు వివాహాలు జరిపించి మంచిసంఘ సంస్కర్తగా పేరు గడించారు. పలుమారులు అప్పర్‌హౌస్‌కు అసంబ్లీకి ఎన్నిక అయినారు. మా జిల్లావారయిన ఇద్దరు ప్రముఖ వ్యక్తులను కోల్పోవడం మా జిల్లాకు తీరని నష్టం. వారి కుటుంబసభ్యులకు మా తరపున మా పార్టీ తరపున హృదయపూర్వకమయిన సానుభూతి తెలియచేస్తున్నాను.

Sri Ch Parasurama Naidu (Parvathipuram) —Sir, I and my party associate wholly with the sentiments expressed by the Hon'ble Chief Minister regarding the merits and services rendered by the departed souls. We wish peace and rest to their souls

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి (గూడూరు) :—అధ్యక్షా, శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారు అవిభక్త మద్రాసు రాష్ట్రములో కౌన్సిలు అధ్యక్షులుగా రాణించారు, స్వాతంత్ర యోధులుగా సంఘసంస్కర్తగా వారు ప్రజలకు ఎంతో సేవ చేశారు, వారి మరణం రాష్ట్రానికి తీరనిలోటు.

శ్రీ గాదిరాజు జగన్నాధరాజుగారు తిరుపతి దేవస్థానం ట్రస్టుబోర్డు అధ్యక్షులుగా శాసనసభ్యులుగా అనేక పదవులు వహించి ప్రజలకు సేవ చేశారు.

శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తిగారు అనేక సంస్థలు స్థాపించి సంఘంలో అనేక మార్పులు తెచ్చారు. వారి మరణం రాష్ట్రానికి తీరనిలోటు, యీ ముగ్గురు పెద్దల మరణానికి మా ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరుస్తూ వారి కుటుంబాలకు మా హృదయపూర్వక సానుభూతి తెలియచేస్తున్నాను.

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూరు):—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన యీ సానుతాప తీర్మానముతో ఏకీభవిస్తూ నా తరఫున నా గ్రూప్ తరపున ముగ్గురు పెద్దల మరణానికి విచారం వ్యక్తపరుస్తూ వారి ఆత్మలకు శాంతి కలుగ చేయాలని

భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబాలకు నా తరపున మా గ్రూప్ తరపున సానుభూతి తెలియ చేస్తున్నాను.

Sri A Sriramulu (Eluru) —Sir, fully sharing the sentiments expressed by the Chief Ministet and also my other friends here, I support the three Resolutions.

شری سلطان صلاح الدین اویسی (یاقوت پورہ) - ھاوز میں جو تعزیتی قراردادیں پیش کی گئی ھیں میں اپنی جانب سے اور اپنی پارٹی کی جانب سے انکی تائید کرتا ھوں - چیف منسٹر صاحب اور دیگر اراکین نے جن احساسات کا اظہار کیا ھے میں اپنے آپکو ان سے وابستہ کرتا ھوں -

0-10 a m. శ్రీమతి జె ఈశ్వరీబాయి (యల్లా రెడ్డి) —అధ్యక్షా, శ్రీ ఆర్. బి. రామ క్రిష్ణా రాజు, శ్రీ గాదిరాజు జగన్నాధరాజు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి గార్ల మరణానికి ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టినటువంటి తీర్మానాన్ని నా తరపున, నా పార్టీ తరపున బలపరుస్తూ వారి కుటుంబానికి మీద్వారా సానుభూతి తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. బసప్ప (ఉరవకొండ) —అధ్యక్షా, గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాలను నేను హృదయపూర్వకంగా బలపరుస్తూ న్నాను శ్రీ ఎ. సత్యనారాయణమూర్తిగారు బళ్లారి జిల్లాలో 1940 సంవత్సరంలో సత్యాగ్రహం జరిగినప్పుడు పాల్గొన్నారు. అప్పుడు నేను వారితోపాటు జైలులో ఉన్నాను వారు దయామయులు, సహృదయులు. నేను జైలులో సి క్లాసులో ఉండగా వారు ఎ. క్లాసులో ఉండేవారు. సి క్లాసులో ఉండే కష్టాలను చూసి వారు ఎంతో పరితపించారు. డివైడ్ అండ్ రూల్ పాలసి క్రింద ఎ బి.సి. క్లాసులుగా చేసారని చెప్పి వారు ఎంతో బాధ పడేవారు, వారు ఎంతోకాలం ప్రజాసేవ చేసారు 1930, 1932లో గాంధీగారు ఆ ప్రాంతంలో పర్యటించి నప్పుడు ఆతిధ్యం ఇచ్చిన మహానీయుడు అటువంటి వ్యక్తి పరమపదించడం చాలా బాధాకరంగా ఉంది. ఆయన లేకపోవడం మన రాష్ట్రానికి తీరని లోటు. ఇలాగ పెద్దవారు పోతూ ఉంటే మన రాష్ట్రం వెలితి పడిపోతుంది కాబట్టి దీనిని భర్తీ చేయడానికి శక్తి వంతమైన కార్యక్రమాలను తయారు చేయాలి. ఇప్పుడు శ్రీ ఆర్.బి. రామకృష్ణ రాజు, శ్రీ గాదిరాజు జగన్నాధరాజు, శ్రీ ఎ. సత్య నారాయణమూర్తిగార్లు కీర్తిశేషులైనందున నా తరపున నా కాన్‌స్టిట్యుయన్సీ ప్రజల తరపున వారి కుటుంబాలకు సానుభూతిని తెలుపుతూ వారి ఆత్మలకు శాంతి కలుగజేయాలని భగవంతుని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ మొగల్ సైపుల్లాబేగ్ (పీలేరు) —అధ్యక్షా మహాశయా, సభా నాయకులు ప్రవేశ పెట్టినటువంటి ఈ సంతాప తీర్మానాన్ని నేను హృదయపూర్వ కంగా బలపరుస్తున్నాను శ్రీ ఆర్.బి. రామకృష్ణ రాజుగారు చిత్తూరు జిల్లాకు చెందినవారు. వారికి ఆంధ్ర రాష్ట్రంలోనే కాకుండా మద్రాసు రాష్ట్రంలో కూడా ప్రముఖ న్యాయవాదిగా గౌరవమర్యాదలుండేవి. సామాన్య ప్రజలతో సంబంధం

పెట్టుకొని వారు ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. వారి మరణానికి నేను ఎంతో బాధపడుతున్నాను. శ్రీ గాదిరాజు జగన్నాధరాజు, శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి శ్రీ ఆర్ బి కృష్ణరాజు మరణానికి వారి కుటుంబాలకు నా సానుభూతిని తెలుపుతూ భగవంతుడిని వారికి వైకుంఠాన్ని ప్రసాదించమని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ గొట్టుముక్కల వెంకన్న (ఆచంట) :—అధ్యక్షా, శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారు, శ్రీ గాదిరాజు జగన్నాధరాజుగారు, శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తిగారు ఈ ముగ్గురు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో శాసన సభ్యులుగా ఉన్నప్పుడు నేను కూడా శాసన సభ్యునిగా ఉన్నాను. తరువాత శ్రీ రామకృష్ణరాజుగారు రాయవెల్లూరు, బళ్లారి జైళ్లలో మాతో ఉన్నారు. అక్కడ మాకు ఎన్నో బోధలు చేసేవారు శ్రీ గాదిరాజు జగన్నాధరాజుగారు భీమవరంలో కాలేజీ స్థాపించారు. అంతేగాకుండా ఆయన ఇంకా అనేక సంస్థలు స్థాపించారు. వారు గిరిజనాభివృద్ధికి, హరిజనాభివృద్ధికి ఎంతో సేవ చేసారు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తిగారు నేను అనేక ఉద్యమాలలో పాల్గొని జైళ్లలో ఉంటిమి. 1932 నుంచి లోకల్ బోర్డులలో పనిచేసాము వారు స్వాతంత్ర్యం కోసం పోరాడిన వ్యక్తులలో వారు ముఖ్యులు అక్కడికి ఎవరు వచ్చినా సన్మానించే టటువంటి వ్యక్తి ఆయన. వారుపాలకొల్లులో ఒక కళాశాల స్థాపించారు, షుగర్ ఫ్యాక్టరీ స్థాపించారు. ఎన్నో దానధర్మాలు చేసారు. ఆయన తండ్రిగారు సంపాదించిన భూములు మా గ్రామంలో ఉండేవి. నేను ఒక రైతుగా ఉండి వారి భూములను సాగు చేసే వాడిని. వీరి ముగ్గురి మరణానికి సభానాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ వారి కుటుంబాలకు నా సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి గోపాలరెడ్డి (దుగ్గిరాల) :—అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానాలను బలపరుస్తున్నాను. నేను శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారి కాన్‌స్టిట్యుయన్సీనుంచి వచ్చిన వాడిని వారి కుటుంబ సభ్యులంతా నాకు బాగా తెలుసు. వారు ప్రెసిడెన్సీ కాలేజీలో చదివి పట్టభద్రులైనారు. వారు ప్రముఖ న్యాయవాదిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. వారు తాలూకా బోర్డు చైర్మన్‌గా చాలా సేవ చేశారు అవిభక్త మద్రాసు రాష్ట్రంలో లెజిస్లేటివ్ కౌన్సిలులో చైర్మన్‌గా ఉండి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించారు వారు సంగీత నాటక అకాడమీ అధ్యక్షులుగా ఉండి చాలా కృషి చేసారు చిత్తూరులో రామవిలాస సభ అని ఒకటి ఉంది వారు ప్రత్యక్షంగా నాటకాలు వేసేవారు. వీరు, శ్రీ నాగయ్యగారు కలసి డ్రామాలు వేసేవారు. వారు విరాళాలు వసూలు చేసి రామవిలాస సభను అభివృద్ధి గాంచిన వారిలో ముఖ్యులు. కార్వేటి నగర్‌లో ఉన్నటువంటి బేసిక్ ట్రెయినింగు స్కూలుకు 14 ఎకరాల పొలాన్ని దానం చేసారు, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసుకు 8 ఎకరాల పొలాన్ని విరాళంగా యిచ్చారు. అక్కడ దానిని నెలకొల్పారు. వారు సంగీతంలో ఆరితేరిన వారు. వారు ద్వారం వెంకటస్వామి నాయుడిగారి శిష్యులు మంచి క్రమశిక్షణతో ఉండేవారు. అక్కడ ఉన్నటువంటి జమీందారీ కుటుంబానికి వీరు బంధువు. వీరి చెల్లెలే ఆ ఎక్స్-జమీందారుగారి భార్య. వారికి చాలా గౌరవ

మర్యాదలుండేవి వీరి తండ్రి రాజా బొప్పరాజా లక్ష్మీనరసింహారాజుగారు అప్పుడు దివానుగా కూడా ఉండేవారు వీరు అనేక కార్యక్రమాలలో పాల్గొని ప్రజలకు సేవ చేసారు వారి మరణానికి నా సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నాను అలాగే శ్రీ గాదిరాజు జగన్నాథ రాజు, శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తిగార్ల మరణానికి నా సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ సివెాచ్ ఎస్ ఆర్. వి పి. మూర్తి రాజు (టంగుటూరు) :— అధ్యక్షా, మన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాలను బలపరుస్తున్నాను మన అసెంబ్లీలో ఇదివరకు ఉన్నటువంటి అర్ బి. రామకృష్ణ రాజు గారిని చూస్తేనే ఆనందం వచ్చేటటువంటిది. ఆయన సంస్కృతి, సంస్కారం కలిగిన వ్యక్తి. ఆయన కళాకారుడు కళ లేనివాడికి హృదయం ఉండదనే దానిలో నమ్మకం వున్న మనిషి· ఆయన న్యాయం, ధర్మం, త్యాగం ఉన్న మనిషి. ఆయన స్వలాభం ఎరుగడు. ఇంత త్యాగం చేస్తే ఆయిన పోయేనాటికి ఆయనకు తిండికి ఉందో లేదో తెలియదు. నిజంగా చూస్తే వారికి ఏమీలేదు. నేను మంత్రిగా ఉండగా వారి ఇంటికి ఒకసారి వెళ్లాను. కూర్చోడానికి ఏమి ఉందో, తినడానికి ఏమి ఉందో తెలుసుకుంటే చాలా బాధాకరమైనది. అటువంటి వారికి మనం ఏమీ చేయలేక పోయామనే బాధ ఉంది. చివరలో ఆయన ఆరోగ్యం చెడిపోయింది. వారికి పూర్తి సహకారం లేకపోయింది. శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తిగారు చాలా త్యాగి. ఆయనకు ఉన్నటువంటి ఆస్థినంతటిని ప్రజాసేవకు ఖర్చుపెట్టారు. ఆయన పుట్టినది వైశ్యకులంలో. వైశ్యకులంలో వారంత త్యాగం చేసినవారు ఎవరూ లేరు పాలకొల్లు కోటీశ్వరులు ఉన్న పట్టణము కాని, అక్కడకు గాంధిగారు వస్తే ఎవరూ బిచ్చంపెట్టలేదు. అక్కడ ఏదైనా ఇచ్చినవారు, త్యాగం చేసినవారు వారు తప్ప ఇంకొకరు లేరు. ఎంతో త్యాగం చేసిన వ్యక్తి. ఆ రోజులలో సత్యాగ్రహం చేసినవారికి ఏ విధమైన సౌకర్యాలు కావాలో అవన్నీ వారు కలుగజేశారు. ఏ పార్టీవారు పాలకొల్లు వెళ్లినా, ఏ పౌరుడు పాలకొల్లు వెళ్లినా, వారు తప్ప వేరే భోజనం పెట్టేవారు ఆ పట్టణంలో లేరు· వారు, వారి సతీమణి —20, 30 సింధీ ఆవులను తెప్పించి, పిల్లలందరికి పాలుపోసి పెంచిన కుటుంబము వారిది. వారు మున్సిపల్ కౌన్సిల్ చైర్మన్‌గా ఉన్నప్పుడే— ఆ పట్టణము డెవలప్ అయినది. అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగినవి. వాటర్ వర్క్స వచ్చినవి. మొట్టమొదట మన స్టేటులో ఒకటి, రెండు పట్టణాలలో వాటర్ వర్క్స వస్తే—వాటిలో ఒకటి పాలకొల్లు పట్టణము. వారు ఒక ఇల్లు కడితే అది కూడ చూడటానికి చాలా పొందికైన, ముచ్చటైన, అందమైన ఇల్లు కడతారు. వారికి బెంగుళూరులో ఇల్లు ఉన్నది, మద్రాసులో ఇల్లు ఉన్నది. ఊటీలో ఇల్లు ఉన్నది. వారి ఇల్లు ఎక్కడ కట్టినా, చాలా అందంగా, కొత్తగా చాలా మోడరన్‌గా, కట్టినారు. వారి అల్లుడు ఆర్ట్ నేర్చుకోవటంకోసం ఫ్రాన్స్‌లో ఉండి నేర్చుకొన్నారు. వారు ఏమీ పండని పర్రభూములను బాగుచేసే

పంటలు పండించినవారు వారు తమ జీవితమంతా ప్రజలకోసం త్యాగం చేశారు. ఆ పట్టణంలో కాలేజి పెట్టినది వారు వారు సుగర్ ఫ్యాక్టరీ దగ్గర ఉండి కట్టించారు. అది కూడా చాలా అందంగా కొత్త డిజైన్స్‌తో కట్టించారు ఆ సుగర్ ఫ్యాక్టరీ చూసిన ఫారెనర్స్, వారి ఇల్లు ఇంకా ఎంత అందంగా కట్టారో చూడటానికి వెళ్లారు వారు 42 లో కట్టిన ఇల్లు—యీనాడు కట్టే మోడరన్‌గా ఉండే ఇళ్ళకన్నా కూడ ఇంకెక్కువ మోడరన్‌గా ఉండినది ఎప్పుడూ మోడరన్‌గా, అటువంటి ఆలోచన కలిగిన వ్యక్తి, మా జిల్లాలో మరొకరు లేరు

జగన్నాధరాజుగారు మహా పెంకి మనిషి. ఆయన త్యాగం చేసినా పెంకి అది వారు అనుకొన్నది జరగవలసినదే. వారికి కంచి కామకోటివారి ఆశీస్సులవల్ల ఆధ్యాత్మిక చింత కలిగింది వారు ఆధ్యాత్మికచింత కలిగినవారు "నేను ఆగస్టు 1 వ తేదీవరకు బ్రతకను, నేను వెళ్ళిపోతున్నాను, ఎవరూ బాధపడ నక్కరలేదు" అని వారు మొదటినుండి చెబుతూ వచ్చారు ఆ రోజు రాత్రి డాక్టర్ వస్తే "మీరు ఎవరూ నాకు వైద్యం చేయవద్దు, వైద్యము చేసినా నేను బ్రతకను; నన్ను భగవధ్యానము చేసుకోనివ్వండి, ఆధ్యాత్మికచింతలో ఉండనివ్వండి; నేను 12 గంటలకు చనిపోతాను" అని చెప్పారు. ఎవరైతే తన చావు తెలుసు కొంటారో, అంతకంటె శక్తిపరుడు మరొకరు ఉండరు వారు అటువంటి మనో ధైర్యము కలిగిన మనిషి విద్యాశాలి. దైవచింతన కలవాడు ఈ ముగ్గురు గొప్పవారు ఒకే సంవత్సరంలో పోవడం దురదృష్టకరము వారి ఆత్మకు భగవంతుడు శాంతి కలుగజేయాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి వారి కుటుం బాలకు సానుభూతి తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ ఎ భాస్కరరావు (కంకిపాడు) :—అధ్యక్షా, మన సమక్షంలో ముగ్గురి మరణానికి సంబంధించిన సంతాప తీర్మానము ఉన్నది. ఈ ముగ్గురూ కూడ పాత తరానికి చెందినవారు స్వాతంత్ర్య సమరయోధులు. ఆ నాటి కాలంలో త్యాగం చేయటమంటూ సమాన్యంగా ఉండేదికాదు కాని, వారు ప్రజలకొరకు త్యాగం చేశారు. వారి త్యాగం మనకు ఆదర్శప్రాయమైనది. ఈ ముగ్గురు శాసనసభ్యులు. కళాప్రియులు. న్యాయశాస్త్రవేత్తలు. విద్యారంగంలో విశేషమైన కృషిచేసినవారు వారు లేని కొరత మనకు తీరేదికాదు అయినప్పటికి వారి త్యాగము, వారి సేవ, వారి కార్యదీక్ష మనముందు ఉన్నవి. వాటిని మనమందరము అనుసరించటము మన కర్తవ్యము. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి నా సానుభూతి తెలియజేస్తున్నాను.

Mr Speaker —I fully associate myself with the sentiments expressed by the Leader of the House and the Hon'ble Members Both Mr. R B. Ramakrishna Raju and Mr. Gadiraju Jagannatha Raju were Advocates and also persons who commanded great respect in their respective areas. I also express my deep appreciation for the valuable services rendered by them in the political, educational social and economic fields. As a mark of respect for the departed souls, let us observe two minitues silence

(Pause)

The question is:

"This House places on record its deep sense of sorrow at the demise of Sri R B Ramakrishna Raju, a former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family"

"This Houses places on record its deep sense of sorrow at the demise of Sri Gadiraju Jagannatha Raju, a former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family"

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Addepalli Satyanarayana Murthy a former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The motions were adopted nem con while all members standing

## PAPERS LAID ON THE TABLE

### Annual Report on the working of Nizam Sugar Factory Ltd. for the year ended 30th September 1974.

Sri J Chokka Rao (Minister for Agriculture) —Sir, I beg to lay on the Table a copy of the Annual Report together with the comments of the comptroller and Auditor General of India on the working of the Nizam Sugar Factory Limited, for the year ended 30th September, 1974 in compliance with section 619-A of the Companies Act, 1956 as amended in 1960

### Notification with which certain rules have been made under A P Gram Panchayats Act, 1964.

Sri L. Lakshmanadas (Panchayat Raj Minister).—Sir, I beg to lay on the Table a copy of the following Notification with which certain rules have been made under sections 30 (8) , 36 (2) and 217 (1) of the Andhra Pradesh Gram Panchayats Act, 1964 and which has been published in the Andhra Pradesh Gazette as required under sub-section (5) of Section 217 of the said Act.

| Reference to the G.O and date | Reference to the Gazette and Date |
|---|---|
| G.O.Ms No 226, PR (SI) Department, dated 30-4-1975. | Published at page 1 of Rule supplement to Part VII of Andhra Pradesh Gazette, dated 22-5-1975. |

for 1975-76.

Annual Administration Report The A P. State Electricity Board for the year 1973-74

Sri J Rajaram (Minister for Power) —Sir, I beg to lay on the Table a copy of the Annual Administration Report of the Andhra Pradesh State Electricity Board for the year 1973-74 under Sub-section (1) of Section 75 of Electricity (Supply) Act, 1948 as amended by the Electricity (Supply) Amendment Act, 1966 read with rule 59 of the Andhra Pradesh Electricity (Supply) Rules, 1958

Annual Accounts of the A.P. State Electricity Board together with Audit Report for the year 1973-74

Sri G Rajaram—Sir, I further beg to lay on the Table a copy of the Annual Accounts of the Andhra Pradesh State Electricity Board together with the Audit Report thereon for the year 1973-74 under Sub-Section 5 (a) of Section 69 of the Electricity (Supply) Act, 1948.

Mr Speaker —Papers laid on the Table

SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR THE YEAR 1975-76

Sri P. Ranga Reddy (Minister for Finance) —Sir, on the recommendation of the Governor, I beg to move that a sum not exceeding Rs. 42,04,35,100 be granted for further expenditure in the year 1975-76 as per the Heads of Demand shown below.—

| Demand Number | Service and purpose | Sums not exceeding |
|---|---|---|
| (1) | (2) | (3) |
| | | Rs |
| I | State Legislature | 1,00,000 |
| III | Administration of Justice | 9,73,100 |
| V. | General Administrative Services | 50,000 |
| IX. | Excise Administration | 8,85,200 |
| XII. | Treasury and Accounts Administration | 14,78,900 |
| XVI | Public Works | 49,32,400 |
| XVII | Fire Services | 42,52,100 |
| XX | Education | 69,32,400 |
| XXI | Medical and Health Services | 8,00,000 |
| XXII. | Housing | 10,00,000 |
| XXIII | Urban Development | 32,01,000 |
| XXV | Labour and Employment | 5,000 |
| XXVII. | Social Welfare | 1,76,12,500 |
| XXVIII. | Tribal Welfare | 4,24,000 |
| XXIX. | Women and Child Welfare | 3,00,100 |

| (1) | (2) | (3) |
|---|---|---|
| XXXIII. | Co-operation | 43,23,300 |
| XXXIV | Agriculture | 5,37,00,000 |
| XXXV | Minor Irrigation | 2,28,46,000 |
| XXXVII | Dairy Development | 1,00,000 |
| XXXVIII | Fisheries | 8,59,000 |
| XXXIX. | Forests | 35,00,000 |
| XLI | Industries | 3,23,50,000 |
| XLII | Village and Small Industries | 21,50,000 |
| XLIII. | Mines and Minerals | 1,00,000 |
| XLIV. | Multipurpose River Projects | 2,00,00,000 |
| XLV | Irrigation | 8,65,00,000 |
| XLVI. | Power Development | 13,00,00,000 |
| XLVII | Minor Port Development | 60,000 |
| XLVIII | Road Development | 2,00,00,100 |
| LII. | Loans to Government Servants and other Miscellaneous Loans | 10,00,000 |
| | Total | 42,04,35,100 |

Mr. Speaker:—Motion moved. Now the Members may move their cut motions

1. Sri N. Venkata Ratnam (Guntur II)·— I beg to move:

To reduce the allotment of Rs 9,73,100 for Administration of Justice by 100/-

Government's failure in providing residential accommodation to Judicial Officers.

To reduce the allotment of Rs. 50,000 for General Administrative Services by Rs. 100/-

For arbitrary method of selection to State Administration Service.

Mr Speaker·—Cut motions moved

Sri Syed Hasan (Charminar) ·—I beg to move

To reduce the allotment of Rs 50, 000 for General Administrative Services by Rs. 100

To discuss the discontentment among the Officers, who were not given chance to appear in the recent State Administrative Service and the very method of selection adopted for such selection being highly objectionable,

Mr Speaker — Cut motion moved

Sri N Venkataratnam —I beg to move

To reduce the allotment of Rs 49,32,400 for Public Wroks by Rs 100/-

For the failure to provide drinking water to villages particularly Etukur, Walpuram etc in Guntur Taluk

Mr Speaker —Cut motion moved

Sri N Venkataranam —I beg to move

To reduce the allotment of Rs 69,32,400 Education by Rs 100/-

For bifurcating the Directorate before the act is introduced in the House and for arbitrary appointment of Directors

Mr Speaker —Cut motion moved

Sri N Venkataratnam —I beg to move

To reduce the allotment of Rs 8,00,000 for Medical and Health Services by

Failure to Prevent insanitary conditions in Guntur General Hospital

Mr Speaker —Cut motion moved

Sri Syed Hasan —I beg to move

To reduce the allotment of Rs 32,01,000 for Urban Development by Rs. 100/-

To stress the need of making the present Advisory Committee of the Municipal Corporation of Hyderabad, function effectively by giving it adequate power.

Mr Speaker —Cut motion moved

Sri N Venkataratnam —I beg to move

To reduce the allotment of Rs. 1,76,12,500 for Social Welfare by Rs. 100

For failure to provied house sites to Harijans and other weaker sections.

To reduce the allotment of Rs 4,24,000 for Tribal Welfare by Rs. 100

For failure to provide adequate value for "Addi" leave s and tamarind fruit in tribal areas.

Mr Speaker —Cut motions moved

DEMAND No XXXIII-CO-OPERATION Rs 43,23,300

Sri Syed Hasan —I beg to move

To reduce the allotment of Rs 43,23,300 for Co-operation by Rs 100/-

To stress the need in implementing the policies of Socialism, which could largely be done through Co-operative movement specially to the backward and weaker sections of the Society more effectively

To reduce the allotment of Rs 43,23,300 for Co-operation by Rs 100/-

To bring to the notice of the House the Bureaucratic unhelpful and non-cooperative Depertment in dealing with the matters pertaining to the Co-operative movement and the Governments helplessness to check it

Mr. Speaker —Cut motions moved

Sri N Venkataratnam —I beg to move,

To reduce the allotment of Rs 8,59,000 for Fisheries by Rs 100/-

For failure to hand over rights to lease out fishery rights to the fisheries department, from Panchayat Department

To reduce the allotment of Rs. 35,00,000 for Forests by Rs. 100/-

For failure to control corruption in the Department and destruction of forest property.

To reduce the allotment of Rs 8,65,00,000 for Irrigation by Rs. 100/-

For failure to supply water to tail end ayacutdars.

To reduce the allotment of Rs. 2,00,00,100 for Road Development by Rs.100/-

For failure to provide over bridge at Mangalagiri.

Mr Speaker:—Cut motions moved

10-30 a.m. శ్రీ ఎం. నాగిరెడ్డి (గురుజాల) .—అధ్యక్షా, నిన్నటి రోజంతా దేశంలో ఉన్నటువంటి ప్రత్యేక పరిస్థితుల మూలకంగా అత్యవసర పరిస్థితి ప్రవేశపెట్టిన దానిని గురించి, దానికి సంబంధించిన వాటి మీద చర్చించాము. మంత్రిగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని కూడ ఆమోదించడం జరిగింది. ఈ సందర్భంలోనే ప్రధానమంత్రిగారు 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని ప్రకటించడం, దానిని

అమలు పరచడానికి ఈ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి గారు ప్రకటించారు. దానిమీద రేపో, ఈ రోజో ఒక స్టేట్ మెంటు యిస్తాము అన్నారు. దానికి ముందుగా ఈ సప్లిమెంటరీ డిమాండ్స్ అని ఆర్థికమంత్రిగారు 42 కోట్ల రూపాయలకు పైగా ఆమోదించవలసిందిగా సభముందు పెట్టినారు. ఈ సప్లిమెంటరీ డిమాండ్సులో పెట్టినటువంటి ఖర్చు ఎందుకు వస్తున్నది అనేది ప్రభుత్వం . ...

శ్రీ జె వెంగళరావు :—ఎక్కువ ఖర్చుకాదు. మన ప్లాన్ రు 109 కోట్లు ఉన్నది. 140 కోట్లకు పెంచాము

శ్రీ ఎం నాగిరెడ్డి :—దీనికి ప్రధానమైన కారణం అదనంగా కొన్ని ప్రాజెక్టులు చేపట్టడం, కొన్ని కార్యక్రమాలు చేపట్టడం అనేది వాస్తవం. అది యింకా ఎక్కువ పెంచాలనే దానిలో ఏ మాత్రం సందేహం లేదు ఇంకా పెంచవలసిన అవసరం యున్నది కొన్ని సప్లిమెంటరి డిమాడ్సు సందర్భంలో ప్రధానమైన కారణాలు - సరైన ప్లాన్ లేకపోవడం ధరలు రోజు రోజుకు పెరుగుతున్నటువంటి పర్యవసానంగా ఈ ప్రాజెక్టు ఖర్చులు పెరిగిపోవడం. మూడవది, అధికారుల యొక్క లంచగొండితనం. దానిని ఆధారం చేసుకొని కంట్రాక్టర్లు రేట్సు పెంచడం ఈ పనులు నిర్వహణలో ఎక్కువ భాగం క్రొత్త ప్రాజెక్టులు చేపట్టడం, ప్లాన్ యొక్క కోటాను పెంచుకోవడం వల్ల జరుగు తున్నప్పటికి ఈ మూడు కారణాల వల్ల సప్లిమెంటరి డిమాండ్సు రావలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి ఈ నాడు దేశంలో ఉన్న పరిస్థితులు ఆసరాగా తీసుకొని ప్రధానమంత్రి ప్రకటించిన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని వీటిని సక్రమంగా అమలు జరుపడానికి ప్రభుత్వం పూను కొన్నట్లయితే, కొన్ని అవకతవకలవల్ల ఖర్చులు పెంచుకోవలసిన అవసరాన్ని అరికట్టడానికి అవకాశాలు ఉంటాయి వీటిని దృష్టిలో పెట్టుకోవాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ధరల పెరుగుదల అనేది అత్యవసర పరిస్థితి యేర్పడిన తరువాత ధరలు పెద్దగా తగ్గినాయని చెప్పడానికి వీలులేకపోయినప్పటికి పెరగకుండా అరికట్టబడిందనేది వాస్తవం. కాని యింకా యీ ధరలను అదుపులో పెట్టడం ద్వారా, నిలువలు చేసే బ్లాక్ మార్కెటింగ్ జరగకుండా అదుపులో పెట్టడం ద్వారా తప్పనిసరిగా మన కార్యక్రమాలు అభి వృద్ధి కావడానికి, మన ఖర్చులు తగ్గించుకోవడానికి అవకాశం యేర్పడుతుందని మీద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

ఈ కార్యక్రమంలో ప్రధాన భాగంగా ఉన్నటువంటి లాండ్ సీలింగ్, బంజర్ల పంపకం, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ మన ముందు ఉన్నాయి. వీటి ద్వారా మన ప్లాన్ జయప్రదం చేయగలమనే విషయాన్ని తమద్వారా వారి దృషికి తీసుకు వస్తున్నాను. బలహీనవర్గాలు, హరిజనులు, గిరిజనులు వీరియొక్క స్థితిగతులు బాగుచేయాలంటే బంజర్ల పంపకం జరగాలి అని మేము మనవి చేస్తున్నామని రెవిన్యూ శాఖామాత్యులు, ముఖ్యమంత్రిగారు చెబుతున్నప్పటికీ ఈనాడు కొన్ని లక్షల ఎకరాలు, బంజరు భూములు వుంచుకోవడానికి వీలులేనటువంటి ఇన్ ఎలిజిబుల్

పర్సన్స్ దగ్గర, లాంగ్ లార్డ్సు దగ్గర వున్నాయనేది సందేహం లేదు. గ్రామస్థాయిలో తప్పుడు రికార్డ్సు తయారుచేయబడి వున్నాయి వాటినన్నిటిని విడదీసి పేదలకు పంచడానికి గట్టి చర్యలు తీసుకోవాలి ప్రతిగ్రామంలో లాండ్ మూవ్ మెంట్ లో సర్వే చేసిన సందర్భంలో వందల ఎకరాలు వున్నాయనే విష విషయం తేలినది అని మీదృష్టికి తీసుకువస్తున్నాను మా తాలూకాలో వేమవరం గ్రామంలో 800 ఎకరాలు భూస్వాముల క్రింద వుంటే పేదలు, హరిజనులు ఆక్ర మించుకొని వుంటే ప్రభుత్వం పంచినప్పుడు రాసిస్తాముగాని యిప్పుడు రాసిస్తామా అని వారిని సాగుచేయనీయకుండా చేస్తున్నారు రెంటచింతల గ్రామంలో రెండు వందలు ఎకరాలు బంజర్లు వారి సాగులో వున్నాయి. నాగార్జునసాగర్ ఆయ కట్టు మునక క్రింద వున్న భూముల వారికి తెలంగాణ వారికి యివ్వాలని పలనాడు తాలూకాలో పిల్లుట్ల, ఏకనాం ఫారెస్ట్ 400 ఎకరాలు సిఫారసు చేస్తే వారు రానందువల్ల తెలంగాణలోనే వారు సెటిల్ అయిపోయినందువల్ల మాజీ శాసన సభ్యుడు గడ్డంపల్లి నారాయణరెడ్డి గారు నావి అని అమ్మకం పెడుతున్నారు. పిల్లుట్లలో 640 ఎకరాలు హరిజనులను వారందరిని చాల బాధపెడుతూ వుంటే ప్రభుత్వం పోలీసులను పంపింది ఇప్పుడు చేయడానికి వీలులేదు అంటున్నారు. ఆయన ట్రిబ్యునల్ కు తన లెక్కలో ఇవ్వలేదు 10,006 ఎకరాలు ఉండడానికి వీల్లేదు నా భూమి అని ఆయన అమ్మకం పెడుతున్నారు. వీరు పెడుతూ వుంటే ప్రభుత్వం అడ్డు వస్తున్నది డిఫారెస్టు చేసిన భూములు. తెలంగా వారు వచ్చి ఉంటాము అంటే మాకు ఆక్షేపణ లేదు. కాని వారు రాము అని వారి వారి బంధువుల దగ్గర సెటిల్ అయినారు 10000 ఎకరాలు డిస్ట్రిబ్యూషన్ కాకుండా వుంటే ఎక్కడ వున్నది భూమి అంటున్నారు కలెక్టరు తాసిల్దారు, వారందరు ఇట్లాంటి భూమి వున్నదని మాకు తెలియదు అంటున్నారు. ఇట్లాంటి ఎన్నో ఉదాహరణలు యివ్వవచ్చు బంజరు భూముల పంపకం జరగాలి ప్రభుత్వం చాలచోట్ల యిచ్చాము అంటున్నారు గాని టెంపరరి పర్మిట్స్ యిచ్చారు గాని పర్మనెంట్ పట్టాలు యివ్వలేదు. గ్రామ గ్రామానికి బంజరు భూమి ఎక్కడ ఉన్నది, ఎవరిక్రింద ఉన్నది అనేది పరిశీలించి, గ్రామోద్యోగస్థులలో మార్పులు తీసుకువచ్చి, క్రాష్ ప్రొగ్రాం అంటున్నారు అత్యావసర పరిస్థితిలో చేస్తాము అన్నప్పుడు, ఆ లెక్క లన్నీ పరిశీలించి ఒకటి రెండు మాసాలలో పంపిణి చేసేందుకు ప్రయత్నంచేయాలి. రెండున్నర ఎకరాలు మాగాణి, 5 ఎకరాల మెట్ట ఉన్న వారికి బంజరు భూమి ఉండడానికి వీలులేదనే చట్టం ఉన్నప్పుడు అట్లాంటి భూములకు భూమి లేని నిరు పేదలు వెడుతూ వుంటే పోలీసుల యొక్క మద్దతు, ప్రభుత్వం యొక్క మద్దతు ఎవరికి వుండాలి. ఆ భూములు వారికి యివ్వడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నట్లా? రొటీన్ కోర్స్ లో ఎవిక్షన్ ఆర్డర్స్ యివ్వాలి, రికార్డ్సు తయారు చేయాలి, అవన్నీ అయిన తరువాత ఎప్పుడో అంటే దాని ప్రయోజనం పోతుంది యీ రెండేళ్లు అయినా అనుభవించితే చాలు అనే పరిస్థితి భూస్వాములకు వున్నది. కనుక హరిజనులకు, గిరిజనులకు, పేదలకు వీటి విషయంలో రక్షణ కలుగజేయాలి. ఫారెస్టు బంజరుల విషయంలో పోయినసారి ముఖ్యమంత్రిగారు లెజిస్లేటర్ల

సమావేశంలో ఫారెస్టు బంజర్ల విషయం పరిశీలించి పేదలకు పంచాలి అన్నప్పుడు ముఖ్యమంత్రిగారు వాగ్దానం చేశారు. ఫారెస్టు డిపార్టుమెంటు, రెవిన్యూ డిపార్టుమెంటు జాయింటు ఇనస్పెక్షన్ వేసుకొని వెంటనే పరిష్కారము అని అన్నారు. వచ్చే నెలలో లెజిస్లేటర్స్ సమావేశం జరపాలి అంటున్నారు. మీకు ఉన్నటువంటి యిబ్బందులను వ్రాతపూర్వకంగా పంపమని కోరారు పోయినసారి యిచ్చిన వాగ్దానం ప్రకారం జాయింట్ యినస్పెక్షన్ జరిగిందా? గుంటూరు జిల్లాలతో ఫారెస్టు బంజర్ల విషయంలో జాయింట్ యినస్పెక్షన్ జరగలేదు అందువలన, యీ సమావేశాలు వేయడంవలన లాభమేమిటి? అప్పటికయినా, 10-40 a.m. యీ బంజరుభూములకు సంబంధించి, ఎక్కడెక్కడయితే అప్లికేషన్సు పెట్టారో— అగ్నిగుండాలవద్ద గాని, మూలపాడువద్దగాని, గుత్తికొండవద్దగాని, ఎక్కడెక్కడయితే పెట్టారో— రేపల్లె తాలూకాలో, పిల్లుట్లవద్ద, అనేక అప్లికేషన్సు పెండింగుగా వున్నాయి; వీటికి సంబంధించి తక్షణమే చర్యలు తీసుకుని, యీ ఫారెస్టు బంజర్లు సాగులోకి తీసుకురావడానికి ప్రయత్నించాలని మనవిజేస్తున్నాను.

అలాగే పోరంబోక్సు విషయంలోకూడా ఇవాళ వున్న చట్టంలో ఏమిటంటే యీ పోరంబోక్సు ఎసెస్డ్ వేస్టుగా మార్చాలంటే మునసబు, కరణం, రెవిన్యూ ఇనస్పెక్టరు, తహసిల్దారు, డెప్యూటి కలెక్టరు వరకు పెడితేతప్ప అది మారదు, కన్వర్టు కాదు. అది కన్వర్టు కాకపోతే పట్టా యివ్వడానికి లేదు 30-40 ఏళ్ల నుంచీ చేసుకుంటున్నవారున్నారు ఇంతవరకూ వారికి రావడం లేదు దీనిని సింప్లిఫై చేయవలసిన అవసరం గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. తహసిల్దారు లెవెల్‌లోనే పోరంబోక్సు అన్నీ ఎసెస్డ్ వేస్టుగా కన్వర్టు చేయడానికి అధికారం యివ్వండి అప్పుడు మాత్రమే పేదలకు త్వరగా వస్తాయి మంత్రిగారు కూడా ఇదివరకు, యిది ఆలోచించవలసిన విషయమని ఒప్పుకున్నారు కాని, ఇంతవరకూ మాత్రం అది జరగలేదు. 30-40 ఏళ్ల నుంచీ చేసుకునే కుంటలు, చెరువులు, అబాన్‌డన్డ్ టాంక్సు, డొంక పోరంబోకులు, వాగు పోరంబోకులు యిలాంటివి సాగు చేస్తుంటే వాటికి ఆక్షేపణ లేకపోయినప్పటికి, పట్టాలు యివ్వాలంటేమాత్రం ఎటువంటి ఆడ్డంకులు వస్తున్నవో గమనించి, యీ రెవిన్యూ చట్టములో, రూల్సులో సవరణ తీసుకువచ్చి, తహసిల్దారుకే కన్వర్షన్ జేసే అధికారం యివ్వాలని నేను మనవిజేస్తున్నాను.

ఇంక, యీ లాండ్ సీలింగు యాక్టు విషయమున్నది. ముఖ్యమంత్రిగారు చెప్పారు—ఆరు నూరయినా, నూరు ఆరయినా అటు సూర్యుడు యిటు పొడిచినా అమలు జరుపుతామంటున్నారు. మంచిదే, మేమూ బలపరుస్తున్నాం. అయితే ఈ సందర్భంగా మేముచేసే విజ్ఞప్తి ఏమిటంటే—మొత్తం ఇప్పుడు వచ్చిన డిక్లరేషన్సు, నాలుగు లక్షలుగాని ఐదు లక్షలుగాని యివన్ని పరిశీలించి, అన్నీ ఫైనలైజ్ చేసి అప్పుడు పంచడం మొదలుపెడతాం అనేకంటె—మేము మా పార్టీ తరఫున తీర్మానం చేసి పంపించాం, ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకువచ్చాం—ఎవరయితే తమ వద్ద ఎక్కువగా వున్నదని డిక్లరేషన్ యిచ్చారో, ఎవరివద్దనయితే వందలు, వేల ఎకరాలు అగనపు భూములు వున్నాయో ఉదాహరణకు చల్లపల్లి రాజాగారివద్ద గాని, మరొకరివద్దగాని ఎన్ని వందలు, వేలు ఎకరాలు వున్నవని తెలిసదో వారి

నుంచి తీసుకుని ఆ మిగులుభూమిని పంచడం ప్రారంభిస్తే ముందు ప్రజలకు భూమి వస్తుంది. ఆ విధంగా పై నుంచి పంచడం ప్రారంభించాలి. ఆ తరువాత, మార్జినల్ గా వుండేవి రెండెరాకలు, మూడెకరాలు, అయిదెకరాలు వాటి గురించి అబ్జెక్షన్స్ వస్తూవుంటే ఆ ఆర్గ్యుమెంట్సు వింటూవుండవచ్చు, వాటిని ఫైనలైజ్ చేయడానికి ప్రయత్నిస్తూ వుండవచ్చు; ఆ తరువాత వాటిని పంచవచ్చు అందు వలన. మొత్తం పంచే కార్యక్రమం అంతా ఫైనలైజ్ అయ్యేవరకూ ఆపకుండా, మొదట పై నుంచి పంచడం ప్రారంభించడం అవసరం, దానివలన పేదలకు భూములు వస్తాయి ఆ విధంగా చేయవలసినదిగా కోరుతున్నాను

అలాగే ఎండోమెంటు లాండ్సు విషయంలో కూడా పదే పదే చెబుతున్నాం మంత్రివర్గం కూడా ఒక రకంగా ఆ విషయం కన్సిడర్ చేస్తున్నట్లుగా వుంది, పత్రికలలో వార్తలు చూస్తున్నాం అయితే విజయనగరు, విశాఖపట్నం ఆ ప్రాంతాల నుంచి వస్తున్న వార్తలనుబట్టి చూస్తే—యీ ఎండోమెంటు లాండ్సు అన్నీ కూడా మేము లాండ్ మార్ట్ గేజ్ బ్యాంక్సుకు తనఖా పెట్టి, వేలం వేసి అప్పుడే చేస్తాం అనే కండిషన్ పెడుతున్నట్లుగా తెలుస్తున్నది ముఖ్యమంత్రిగారికి మనవి జేసేదేమంటే — ముఖ్యమంత్రిగారేమంటున్నారంటే లాండ్ సీలింగులో వచ్చిన భూములలాగానే, లేక బంజరుభూముల లాగానే యీ దేవాదాయా భూములను కూడా పేదలకు పంచుతామని అంటున్నారు. కాని, వీరు చెబుతున్నది దానికి కాంట్రడిక్టింగుగా వున్నది వేలంవేసి, ఎల్ ఎం బి ల వద్ద తనఖాలు పెట్టించి భూముల అమ్మకం అంటే అప్పుడు వున్నవారే కొనుక్కోగలరు తప్ప వెనుకబడిన వర్గాలు ఏవయితే వున్నాయో వారికి యీ భూములు వచ్చే అవకాశం లేదు. కాబట్టి, యీ లాండు సీలింగు యాక్టు ప్రకారం వచ్చే భూములను ఏ రూల్సును అనుసరించి పంపిణీచేయబోతున్నారో, బంజరుభూముల డిస్ట్రిబ్యూషన్ ఏ రూల్సును అనుసరించి పంచుతామని అంటున్నారో అదే ప్రకారంగా దేవాదాయ భూముల విషయంలో కూడా చేయవలసిందిగా కోరుతున్నాను. దేవస్థానాలను మూసి వెయ్యాలని మేము చెప్పడం లేదు. ఆ డబ్బు దేవస్థానం తరఫున ఫిక్సెడ్ డిపాజిట్సు వేసి, దేవస్థానం నడుపుతూ, యీ భూములు మాత్రం తతిమ్మా వాటి పంపిణీకి సంబంధించి ఏ రూల్సు ప్రకారం, ఏ పద్ధతిలో చేస్తున్నారో అదేవిధంగా పేదలకు పంచవలసిన అవసరమున్నదని మనవిజేస్తున్నాను వీటి క్రింద ఆంధ్ర దేశంలో మూడు లక్షల అరవై వేల ఎకరాలు వున్నవనే అంటున్నారు. లాండు సీలింగు క్రింద ఏడు నుంచి పది లక్షల ఎకరాల వరకువస్తే యీ మూడు లక్షలు అవి కనీసం పది లక్షల ఎకరాలు, బంజర్లు 10-15 లక్షల ఎకరాలు, యివన్నీ పంచితే, వీటికి తగిన నీటి సదుపాయం కల్పించి, కుటుంబానికి ఒక ఎకరం యిచ్చినప్పటికి, దాదాపు 20 లక్షల కుటుంబాలకు యివాళ భూమి పంచడానికి అవకాశం వుంది కనుక, యీ బంజర్లు, ఎండోమెంటు లాండ్సు, సీలింగు యాక్టు క్రింద వచ్చేవి వీటికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నాను

అలాగే నా నియోజకవర్గంలో రెంటచింతలలో భూమి వుంది, దేవస్థానం భూమి వుంది, అలాగే కొన్నిచోట్ల వుంది. అక్కడ భూస్వాములు మిర్చికల్లాలు

వేసుకున్నారు కొంతవరకు, హరిజనులు, గిరిజనులు ఇళ్లు కట్టుకుని కాపురాలు వుంటున్నారు, అయిదారు సంవత్సరాలుగా ప్రభుత్వం సోషల్ వెల్ఫేర్ నిధులనుంచి లాండ్ ఎక్వయిర్ చేసి ఆ స్థలాలలో వారికి పట్టాలు ఇవ్వాలని కోరుతున్నాను ఇప్పుడున్న రూల్సు ప్రకారమైతే వారికి యిళ్ళ స్థలాలు యివ్వాలని ప్రభుత్వం అనుకున్నా, యీ చట్టం, యీ రూల్సు ప్రకారం పదిహేను, యిరవై ఏళ్ళకు కూడా రావు లాండ్లార్డ్సు, ఎక్విజిషన్‌కు వచ్చినప్పుడు, రెండు యిళ్ళు కట్టడం, లేదా బావి త్రవ్వి మోటారు పెట్టడం, ఆబ్జెక్షన్స్ పెట్టడం, కోర్టుకు పోయి స్టే తేవడం జరుగుతున్నది అందువలన, ఎమర్జెన్సీని అవకాశంగా తీసుకుని, యీ చట్టంలో మార్పులు తేవాలి. ఆ మార్పులు ఏ విధంగా తేవాలంటే-రైల్వే లైనుకు కావలసి వచ్చినప్పుడు ఏ విధంగానయితే స్వాధీనం చేసుకుంటున్నారో, నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టు కట్టాలంటే ఎట్లా స్వాధీనం చేసుకోవడం జరుగుతున్నదో, అదేవిధంగా యీ భూములను కూడా సూటబుల్ అనుకుంటే, ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. రేటు ఫిక్స్ చేయటం విషయం ప్రభుత్వం తరువాత ఆలోచించవచ్చు. లాండ్ ఎక్వయిర్ చేయాలంటే వస్తున్న ఇబ్బందులను అధిగమించడానికి పూనుకుంటేనే ఇళ్ళస్థలాలు త్వరగా వస్తాయి. ప్రొసీజరల్‌గా, ఇప్పుడున్న ప్రకారం పెడితే ఎప్పటికీ రావు అందువలన, హౌస్‌సైట్సుకు సంబంధించి రూల్సులో మార్పు తీసుకురావాలి ఇంక, ఇళ్ళస్థలాలు పంచే విషయంలో కూడా ఇప్పుడు జరిగే పద్ధతి చూస్తుంటే మరొక రకంగా కులతత్వాన్ని వుంచే పద్ధతి కనబడుతున్నది మాలవారికి ఒక కాలనీ, మాదిగ వారికి ఒక కాలనీ, ఎరుకలు వారికి మరొక కాలనీ యీ విధంగా పెట్టే పద్ధతి దీనిలో వుంచుతున్నారు మనం సమూలంగా కులతత్వాన్ని రూపుమాపాలంటే ఖచ్చితంగా అందరికి కలిపి ఒకే పద్ధతిలో ఏర్పాటుచేయాలి. మాలవారుగాని, మాదిగవారుగాని, ఎరకలగాని, యానాదిగాని,హరిజన గిరిజనులు ఎవరయినప్పటికి అందరికి కంబైన్డ్‌గా ప్లాట్స్ పెట్టి, కులతత్వాన్ని రూపుమాపడానికి సరియైన చర్యలు తీసుకుని, అందరికీ కామన్‌గా కలిపి యిచ్చే పద్ధతిలో చేయాలని నేను ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను.

ఇంక, యీ 20 సూత్రాలలో ఒకటిగా మారిటోరియం విషయం వున్నది ఋణ విముక్తి విషయం, ఇది ప్రధానమంత్రిగారు ప్రకటించిన సూత్రాలలో ఒకటిగావున్నది. నిన్న ముఖ్యమంత్రిగారు చెప్పారు—ఆల్టర్నేటివ్ అరేంజిమెంట్సు చేసిన తరువాత, దీనికి సంబంధించి సరియైనబిల్లు తేవాలని ప్రయత్నిస్తున్నామని, వాస్తవమే బలహీన వర్గాలకు ప్రత్యేకమైన సొసైటీ పెట్టి, ప్రత్యేకంగా గ్రాంట్సు యివ్వకపోతే, ఇప్పుడున్న పరిస్థితులలో బలహీన వర్గాలకు అప్పులుదొరకవు ఉన్నవాళ్ళే అల్లుళ్ల పేర కొడుకులపేర, మనవల పేర అప్పులు తీసుకొని బయట వడ్డీ వ్యాపారం చేస్తున్నారు. అందువలన బలహీన వర్గాలవారు, మార్జినల్ ఫార్మర్స్ వీరి ఆర్థిక పరిస్థితిని దృష్టిలోకి తీసుకుని, 50 పర్సెంట్ వీరికి ప్రత్యేకంగా కేటాయించి, వీరికి అప్పు సౌకర్యం కల్పించడం ద్వారా, వడ్డీ వ్యాపారుల హస్తాలనుండి వీరు బయట పడేందుకు

ఆ రకంగా ప్రత్యేకంగా సహకార సంఘాలు పెట్టడంద్వారా యిది పరిష్కరించడానికి ఖచ్చితంగా ప్రయత్నించాలని మనవిచేస్తున్నాను.

మరొక ముఖ్యమైన విషయం యీ సందర్భంలో ప్రభుత్వ దృష్టికి తీసుకు రావలసిన అవసరమున్నది ఇవాళ రైతాంగం విషయంకూడా ప్రత్యేకంగా ఆలోచించవలసి వుంది ధరలు విపరీతంగా పెరగడం, ధరలలో ఒడుదుడుకులు రావడం—అంటే రైతు పండించినప్పుడు ధర పడిపోవడం, తరువాత పెరగడం యీ పరిస్థితులవలన సామాన్య రైతు అప్పులభారంతో క్రుంగిపోతున్నాడు ఇందుకుగాను అగ్రికల్చర్ డెట్ రిలీఫ్ యాక్టు తీసుకురావడం, వారికి వున్న అప్పులకు సంబంధించి ఒకటి రెండు సంవత్సరాలు వాయిదా వేసి, ప్రత్యేకంగా అప్పుసౌకర్యం సొసైటీస్ ద్వారా కల్పించడానికి ఆలోచించాలి బాక్వర్డ్ కమ్యూనిటీస్, అట్టడుగునవున్నవాటికి సంబంధించి వారి అప్పులగురించి చేయదలచుకున్న పద్ధతిలోనే యీ సామాన్య రైతు గురించి కూడా, వీరి అప్పుల పరిస్థితిని కూడా దృష్టిలో తీసుకుని, సామాన్యమైన రైతులు, వీరి విషయం కూడా దృష్టిలోకి తీసుకుని చర్యలు తీసుకోవాలి వేలరులు ఖర్చుపెట్టి పత్తి పండిస్తే, ధర లేకపోతే దివాలా ఎత్తేసిన వారున్నారు కాస్త వున్నవారు కూడా యీ ధరల ఒడుదుడుకుల వలన దివాళా ఎత్తిన వారున్నారు అందువలన యీ సామాన్య రైతుల అప్పుల పరిస్థితిగురించికూడా తగినచర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నాను

ఇంక రెవిన్యూ డిపార్టుమెంటు, యీ దొంతరల విషయం చెప్పారు. ముఖ్యమంత్రిగారు చెప్పారు, పంచాయితిరాజ్ ఇన్‌స్టిట్యూషన్స్ కో-టెర్మినస్ చేయడం విషయం రెవెన్యూబోర్డు రద్దుచేయడానికి కమిటీ వేశారు, త్వరలోనే వారి రిపోర్టు రావచ్చు. రెవిన్యూబోర్డు రద్దుతోపాటుగా యీ బ్లాకుల తాలూకా లెవెల్ లోకి తీసుకొచ్చి అప్పుడువున్న తాలూకాలన్‌ను, బ్లాక్సుకలిపి, తాలూకాలన్‌ను పెంచి, బ్లాక్సు సంఖ్య తగ్గించి, జిల్లాల సంఖ్యను పెంచడం అవసరం ఇప్పుడు వున్న కలెక్టరు పని సంతకాలకే అయిపోతున్నది కోఆపరేషన్, ఇండస్ట్రీస్, ఫారెస్టు అన్ని డిపార్టుమెంట్సు అతనిపైన వున్నవి అన్ని డిపార్టుమెంట్సు కలెక్టరుపైన వున్నప్పుడు అతను చేయగలిగినది లేదు

10-50 a.m. అందువల్ల జిల్లాల సంఖ్య పెంచాలి. ఆర్. డి. ఒ. ఎట్లాగూ ఐ ఎ ఎస్. ఆఫీసరే ఉంటున్నారు ఆయన కొన్ని పనులు, కలెక్టరు కొన్ని పనులు పంచుకొనే బదులు పెద్ద జిల్లాలను తగ్గించి జిల్లాల సంఖ్య, తాలూకాల సంఖ్య పెంచి బ్లాకులతో కో టెర్మినస్ చేసినట్లయితే యీ ఆర్థిక కార్యక్రమాన్ని కలెక్టరు స్థాయిలో కూడా నడిపించడానికి, ఆయనకు డైరెక్టు పార్టిసిపేషను ఉండడానికి, అమలు భాగం సక్రమంగా జరుగుతున్నదా లేదా అనేది చూడడానికి వీలవుతుంది. రెవిన్యూ ఎడ్మినిస్ట్రేషనులో యిటువంటి మార్పులు తేవడానికి యిదివరకు కూడా వాగ్దానం చేసివున్నారు. ఇప్పుడు ఆ మార్పులు వెంటనే తేవడానికి పూనుకోవాలని కోరుతున్నాను. పవర్ ప్రాజెక్టులు, ఇరిగేషను ప్రాజెక్టుల విషయం ఉంది నాగార్జున సాగరు ప్రాజెక్టు 122 కోట్ల రూపాయలనుకొని ప్రారంభిస్తే, ధరల

పెరుగుదల వల్ల ఇప్పటికి 210 కోట్ల వరకూ ఖర్చుపెట్టితే ఇంకా దానికి 140 కోట్ల రు ల వరకూ కావాలంటున్నారు ఇది ఇంకా ఎప్పటికి పూర్తి అవుతుందా అని పిస్తున్నది ఇది ప్రధానంగా వెనుకబడిన, కరువు కాటకాలకు గురయ్యే ప్రకాశం జిల్లాకోసమని ఉద్దేశించబడినది అయినప్పటికీ ఆ జిల్లాకు నీళ్లు పోవడానికి ఇంకా పది, ఇరవై ఏండ్లు పట్టుతుందేమోనని ఆందోళన చెందడం జరుగుతున్నది ఇప్పుడు కొత్తగా ఏర్పడిన పరిస్థితుల మూలంగా కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి 20 కోట్ల రూపాయల అదనపు గ్రాంటు యిస్తామని చెబుతున్నది. సంతోషం కానీ, దేశం లోని ఆహార ధాన్యాల కొరతను తీర్చడానికి, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయ డానికి వీలయిన యీ పెద్ద యిరిగేషను ప్రాజెక్టు విషయంలో మిగిలిన పని పూర్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత ఎందుకు తీసుకోకూడదు? ఇందు కోసం మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మీద ఏ విధమైన ఒత్తిడి చేస్తున్నది? కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి 20 కోట్ల రూపాయలు యిస్తామన్నప్పటికీ, ఈ లోపున మళ్లా ధరలను పెరగకుండా చేయగలిగితే, అందరి సహకారం వుంటేకూడ పదెని మిది సంవత్సరాలకు కానీ ప్రకాశం జిల్లాకు నీళ్లు చేరవు ఈ పదెనిమిది సంవత్స రాలు వారికి నీరు అందించకుండా బాధపెట్టడమేనా? దీనికోసం కేంద్రం మీద మన మంత్రివర్గం వారు ఒత్తిడి తేవాలి. పవరు ప్రాజెక్టులు, ఇరిగేషను ప్రాజె క్టులు—పోచంపాడు, తుంగభద్ర హై లెవెలు కెనాలు, నాగార్జున సాగరు—యీ లాంటి ప్రాజెక్టులన్నిటినీ కొరత పనులుగా కేంద్ర ప్రభుత్వం గుర్తించి తన నిధుల నుంచే యీ పనులన్నీ పూర్తి చేసేటట్లయితే మనం ఇతర రాష్ట్రాలకు ఆహార ధాన్యాలను ఎగుమతి చేసి, వారి ఆకలిని తగ్గించడానికి అవకాశం వుంటుంది కాబట్టి ఆ విధంగా చేయాలి, పవరు లేకపోతే పరిశ్రమలు ఉండవు. పవర్ లేకపోతే మన బసిరెడ్డిగారు ఎన్ని రాష్ట్రాలకు వెళ్ళి ఎంత తంటాలు పడినాకూడ ప్రయోజనం లేదు పవర్ ఏది అని అడుగుతున్నారు వారు. ఇతర రాష్ట్రాల వారు వచ్చి యిక్కడ పరిశ్రమలు పెట్టాలన్నా, యిక్కడివారే పెట్టాలన్నా కూడ రోజుకు మూడునాలుగు గంటలకంటే పవరు యివ్వలేకపోతే ఎట్లా? శ్రీశైలం కానీ, నాగార్జునసాగరు పవరు ప్రాజెక్టువంటివి వీలయినంత త్వరలో పూర్తిచేసి పవర్ సప్లయి చేసినట్లయితే అప్పుడు పరిశ్రమలు అభివృద్ధి అవుతాయి. దానికి కావలసిన నిధుల విషయంలో తీవ్రమైన ఆందోళన చేయాలి

లిఫ్ట్ యిరిగేషనుకు ఒక కార్పొరేషను పెట్టారు. సంతోషం. ఆ కార్పొ రేషను చేసే పని ఏమంటే—ఎవరైనా ఒక అప్లికేషను పెట్టితే సర్వే చేసి ఎస్టిమేట్సు తయారు చేస్తుంది. దానికయ్యే ఖర్చంతా రైతులే భరించాలంటారు ఇది సాధ్యమా? కరెంటు ఛార్జీలు, సంవత్సరంవారీ అయ్యే రొటీను ఖర్చు—ఒక కాను అయితే 70 రూపాయలు. రెండు కానులు అయితే 120 రూపాయలువరకూ రైతులే ఖర్చు భరించాలంటున్నారు. పెద్దపెద్ద ప్రాజెక్టులను ప్రభుత్వమే మొత్తం ఖర్చు భరించి నిర్మిస్తున్నప్పుడు, ఒక విధంగా శిస్తులు కూడా వాటికి తక్కువ వుంటున్నప్పుడు, నదులు లేనిచోట్ల రాయలసీమ, తెలంగాణావంటి వెనుకబడిన ప్రాంతాలలో లిఫ్టు యిరిగేషను సౌకర్యం కావాలన్నప్పుడు దీనికయ్యే ఖర్చు

రైతులే భరించాలంటే సాధ్యమవుతుందా? అందువల్ల కనీసం 50 శాతం ఖర్చు అయినా ప్రభుత్వ నిధుల నుంచి వాటికి యివ్వాలి కోస్టల్ డెవలప్ మెంటు క్రింద ప్లానింగు అండ్ డెవలప్ మెంటు క్రింద అరు సూత్రాల పథకం క్రింద వచ్చే డబ్బు నుంచి అయినా కనీసం 50 శాతమైనా భరిస్తే మిగతా 50 శాతం ఏ లాండు మార్టుగేజి బాంకులనుంచో భూమి తనఖాల ద్వారా తెచ్చుకొని భరించడానికి వీలవుతుంది. దీనికోసం ప్రత్యేకంగా ఒక బిల్లు తెచ్చి చట్టం చేయవలసిన అవసరం కూడా వున్నది. ఏ కొద్దిమంది అయినా అవసరం లేదంటే ప్రభుత్వం చేయడానికి అవకాశం లేదు. లిఫ్టు యిరిగేషను స్కీముల క్రింద వచ్చే భూములన్నిటికీ కూడా అందరూ దీనిని ఆమోదించాలి. తప్పనిసరిగా అనే రూపంలో ఒక చట్టం చేయవలసిన అవసరమున్నది ఈ ఇరిగేషను కార్పొరేషను 50 శాతం గ్రాంట్సు మంజూరు చేసి ఎస్టిమేట్సు శాంక్షన్ చేసే అవకాశం కలిగిస్తారని మనవిచేస్తున్నాను

మా జిల్లాలో యీ సంవత్సరం ఫుడ్ గ్రెయిన్స్ ప్రొక్యూర్ మెంటులో టార్గెట్సు పూర్తికావడం లేదంటున్నారు గుంటూరు జిల్లాలో యీ సంవత్సరం అనేక కారణాలవల్ల దాళవాధాన్యంలో తాలు ఎక్కువగా వుండడంవల్ల ఫుడ్ కార్పొరేషను వారు పెట్టిన ఉద్దేశానికి సరిపడునట్లుగా లేదు అందువల్ల ఎఫ్.సి.ఐ. వారు ఆ ధాన్యం కొనము అంటున్నారు నాలుగు శాతం తరుగుదలకు ఇచ్చారు వారు ఇప్పుడది చాలదు. రైతుల దగ్గర ధాన్యం నిలవపడిపోయి వున్నది. వ్యాపారస్థులు కొనడం లేదు. అందువల్ల మొత్తం ధాన్యం ప్రభుత్వమే తీసుకొని మిల్లు చేసి, ఏ పర్సంటేజీ వస్తుందో చూచి ఆ పర్సంటేజిలో రైతులకు డబ్బు యిచ్చే విధంగా ఏర్పాటు చేయకపోతే కష్టం అవుతుంది మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వమే కొనడానికి తగిన పథకం వేయాలి.

ప్రతి తాలూకా కేంద్రంలోనూ సూపరుబజారులు పెట్టాలని ప్రభుత్వము అంటున్నది చాలా మంచిది. చౌక దుకాణాల ద్వారా— గ్రామాలలో మార్కెటింగు సొసైటీల ద్వారా సప్లయి చేయాలి. కానీ యిప్పుడున్న పద్ధతిలో అయితే క్రింది ఉద్యోగస్తులు-- జిల్లా మార్కెటింగు సొసైటీలు, కోఆపరేటివ్ మార్కెటింగు సొసైటీలు కూడా—వాటిలోని వారు 40-50 లక్షల రూపాయల వరకూ తినేసి వాటిని దివాళా తీయించి వున్నారు వాటిలో మార్పులు తేవాలి. సూపరుబజారులలో—యిప్పుడు ఎన్నికలు లేవు కాబట్టి- మెంబర్సును, డైరెక్టర్సును నామినేట్ చేయబోతున్నారు. పబ్లిక్ డిస్ట్రిబ్యూషనుకు సంబంధించి కమిటెడ్ పర్సన్సును వేయాలి. మంగళగిరిలో సూపర్ బజార్ కు డి.ఆర్.ఓ. ఒక కమిటీని వేశారు అన్నారు. వారు ఎటువంటివారిని వేశారంటే-దీనికి వ్యతిరేకమైన వారిని, అవసరమైతే కాంగ్రెసు నుంచి కూడా వెనుకకు దూకే మనుషులతో సూపరుబజారులను నడపడానికి తయారవుతున్నారు ఇట్లాచేస్తే ప్రభుత్వ ధ్యేయం నెరవేరడం అసంభవం అవుతుంది జిల్లా మార్కెటింగు సొసైటీలు, కన్స్యూమర్స్ కోఆపరేటివ్ స్టోర్స్, సూపరుబజారులు—వీటిలో కమిటెడ్ పర్సన్సును వేయాలి. వెనుకబడినవర్గాలమీద, హరిజనులమీద గిరిజనులమీదజరిగే దౌర్జన్యాలనరికట్టడానికి కమిటీలనువేయాలంటున్నారు.కార్పొరేషన్సు వేస్తున్నారు. ఈఆర్థిక కార్యక్రమాన్ని హృదయపూర్వకంగా అమలుచేయడానికి సంసిద్ధమైన పార్టీలతో, వ్యక్తులతో,

కమిటెడ్ పర్సన్సుతో యిటువంటి కమిటీలు వేయకుండా ఇష్టం వచ్చినట్లుగా వేయమని డి ఆర్ ఓ.లకూ, కలెక్టర్సుకూ అవకాశం యిచ్చేస్తే అవి సక్రమమైన కమిటీలుగా ఉండవు. తప్పనిసరిగా వీటిని పునర్వ్యవస్థీకరించవలసిన అవసరము వున్నది డి సి సొసైటీలకూ, జిల్లా భూమి తనఖా బ్యాంకులకు ఎన్నికలు లేవు పర్సన్స్-ఇన్-ఛార్జిలను— కమిటీలను వేయాలంటున్నారు వీటన్నింటి విషయం లోనూ సరైన ప్రతినిధులతో— డైరెక్టర్సును, కమిటీలనూ వేయవలసివుంటుంది. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ను సక్రమంగా అమలుజరగడానికి అందుబాటులో వుండే విధంగా ఏర్పాటుచేయాలి, లేకపోతే యీ కార్యక్రమం జయప్రదం కాదు. దీని కోసం కలెక్టర్సు మీదనే ఆధారపడడం సమంజసమైన విషయం కాదు ఈ విషయం కూడా ఆలోచించాలని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం తీసుకున్న చర్యల ద్వారా కానీ, ఇతరచోట్ల నుంచి రావడం ద్వారాగానీ రసాయనిక ఎరువులు పుష్కలంగావచ్చాయి దీనినిఅదునుగా తీసుకొని అప్పుడేకొంతమంది వ్యాపారస్థులు కార్డు పద్ధతి తీసేసి, ఫ్రీ సేల్ పద్ధతి పెట్టండి అని ప్రభుత్వంమీద ఒత్తిడి తెస్తు న్నారు. దీనికి లొంగి, ఇందులో ఏ విధమైన కాంప్లసెన్సీ చూపించినప్పటికీ వ్యాపారస్థులు మళ్ళా హోర్డింగు చేసి రేట్లు పెంచేస్తారనడంలో సందేహంలేదు ఇప్పుడున్న పద్ధతి ప్రకారం కార్డులను బట్టి, ఏకరేజీని బట్టి పంపకం చేయవలసిందే కానీ ప్రభుత్వం ఈ పద్ధతి మారిస్తే మళ్లా ఇబ్బందులకు గురికావలసివుంటుంది. పరిశ్రమలను ఎక్కువగా అభివృద్ధి చేయాలని చెబుతున్నారు మా పల్నాడు 11-00 a. m. తాలూకా వెనుకబడిన తాలూకా ఐనప్పటికి అక్కడి రైతాంగం సహకార చక్కెర మిల్లుకోసం 22 లక్షల రూపాయలను రెండు సంవత్సరాల క్రితమే వసూలు చేసారు అనేక ఇబ్బందులు వారికి ఉన్నప్పటికి మొత్తం తాలూకాకు ఉపయోగం ఉంటుందనే భావంతో 22 లక్షల రూపాయిలను వసూలు చేసారు. కోస్టల్ డెవలప్‌మెంటు కమిటీలో కూడా చర్చలు జరిగాయి. ఈ ఫ్యాక్టరీ వచ్చే నమ్మకం లేదు అంటున్నారు ఏడు కోట్ల రూపాయిల వరకు అవసరం ఉంటుందని అంత పెద్ద మొత్తం బ్యాకులు ఇచ్చే అవకాశం లేదని అంటున్నారు. చక్కెరకు మంచి డిమాండు ఉన్నప్పుడు రెండు సంవత్సరాల క్రితమే అక్కడ ప్రజలు 22 లక్షలు వసూలు చేసి పెట్టినప్పుడు బ్యాంకులనుండి కాని నేటి అత్యవసర పరిస్థితులలో అదనపు గ్రాంట్లు ఇచ్చి కాని దీనిని వచ్చేట్లు చేయాలి. ఇటువంటివి వెనుకకు నెట్టి పరిశ్రమలు అభివృద్ధి కావాలంటే ఎట్లా? అందువల్ల గురజాల చక్కెర ఫ్యాక్టరీ రావడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. బంజరు భూములను ఫారెస్టు బంజరులను పంచడం విషయంలో కాని, భూకమతాల చట్టం అమలు చేయడం విషయంలో కాని, పరిశ్రమల అభివృద్ధి విషయంలో కాని ఏ కమిటీలు ఏర్పాటు చేసినప్పటికి పెద్ద భూస్వాములు, అభివృద్ధి నిరోధకులతో నింపుతున్నారు. ఈ కమిటిలను పునర్వ్యవస్థీకరించి 20 సూత్రముల ఆర్థిక కార్యక్రమాన్ని అమలు చేయడానికి కృషి చేయాలి ఈ విషయంలో కాంగ్రెసు పక్షం నుంచి కూడా తీర్మానం వచ్చింది చక్కెర ఫ్యాక్టరీ యజమానులు ఇది వరకే కోట్ల రూపాయిలు లాభం సంపాదించారు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉన్న ఈ ఫ్యాక్టరీలను స్వాధీనం చేసుకోడానికి ఎందుకు పూనుకోరు? వాటినుంచి వచ్చే లాభాలతో ఇతర చోట్ల చక్కెర ఫ్యాక్టరీలు పెట్టడానికి అవకాశం ఉంటుంది.

మిగతా విషయాలు ఎట్లా ఉన్నా, నిజాం షుగర్ ఫ్యాక్టరీ ప్రభుత్వ రంగంలో ఉండడం వల్లనే మిర్యాలగుడాలో మరొక ఫ్యాక్టరీ పెట్టడానికి వీలుంటున్నది అక్కడ వచ్చే లాభాలను మరొక చోట పెట్టడానికి తరలించవచ్చును ఒక సంవత్సరం వచ్చే లాభాలు యజమానులకు ఇవ్వవలసిన కాంపెన్సేషనుకు సరిపోతాయి వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ముందుకు వెళ్లాలి. ఎమెర్జెన్సీ ప్రకటన ద్వారా వెనుకబడిన వర్గాలకు బలహీన వర్గాల సరైన సౌకర్యాలు కలుగుతాయని ఆంధ్ర దేశంలో ఎదురు చూస్తున్న సమయంలో ఈ కార్యక్రమాలను అమలు చేయడానికి ప్రభుత్వం పూనుకోకపోతే అందుకు ఆటంకం కలిగించే అధికారులను అదుపులో పెట్టకపోతే ఇదంతా మరొక రూపం తీసుకుంటుంది అనడంలో ఆశ్చర్యం ఉండదు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తారనే ఆశ నాకు ఉంది కమిటెడ్ పర్సన్స్ నుంచి సహాయం సహకారాలు తీసుకుని జయప్రదంగా ముందుకు వెడతారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Sri N Venkataratnam —Sir, a point of order Now, we are dealing with supplementary demands, and the procedure for supplementary demands is controlled by Rule 170 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly. The rule says:

> "The demands for supplementary or additional grants shall be dealt with as if they were the demands for grant"

Therefore, the same procedure as is followed when we discuss the Budget shall be followed in the case of supplementary demands also.

Rule 162 (2) says.

> (2) The Finance Minister shall have a general right of reply at the end of the discussion

These Demands are for about Rs. 42 crores, which concern almost all the Ministers. While this is being discussed, is it not the duty of all the Ministers to be present, and give a reply to the points raised by various Members during the Discussion If they are not present, the whole burden falls on the Finance Minister, and you will appreciate the difficulty of the Finance Minister to give a reply for all the matters with which he is not directly concerned. He may give a reply where the finance is concerned. Just now so many things are going to be dealt with by the Members which do not concern only the Finance Minister When so much money is going to be sanctioned, the Chair may give a ruling that all the Ministers whose Demands are going to be sanctioned should be present in the House so that they could note down the points raised by the Members and give replies to all the points.

Mr. Speaker :—What is the basis on which you say that every Minister should be present here.

Sri N. Venkatratnam :— I rely on Rule 162, which says that the Finance Minister shall have a general right to reply, that is with refrence to the general budget But the procedure here is that points raised on every Demand has to be answered by the Minister concerned for his protfolio

Mr. Speaker —There are two procedures · one is with regard to the general budget and the other is regarding the supplementary one This procedure had been different If you are depending on the Rules, then it is not valid

Sri N. Venkatratnam —Sir, Chapter XVIII deals with the procedure in regard to financial matters Rule 162 (2) referes to Finance Minister who has a right to give a reply, but the procedure adopted all these days has been same as during the General Budget , and every Minister whose Demands are included in the Supplementary Budget gives a reply

Mr Speaker —As far as procedure is concerned, the same procedure is being followed But the procedure is distinct in regard to General Budget and in regard to additional grants.

Sri N Venkatratnam ·—I am referring to Rule 162 (2) where the Finance Minister has a right to reply only during the "General Budget"

Mr. Speaker ·— You are referring to a procedure which is not prescribed by the Rules. The procedure followed in regard to General Budget is distinct from the one followed in regard to supplementary budget. There is no violation of Rules I am sorry, there is no point of order.

11- 0 a m.

శ్రీ ఎ భాస్కరరావు (కంకిపాడు) —అధ్యక్షా, ఆర్థిక మంత్రి గారు ప్రవేశపెట్టిన అనుబంధ అంచనాల పద్దులను బలపరుస్తూ కొన్ని విషయాలను మనవి చేయదలచాను. ముఖ్యంగా వీటిలో ప్రొడక్టివ్ సైడున వుత్పత్తిదాయకమైన కార్యక్రమాలకు యిరిగేషన్ మైనరుగాని, మేజరుగాని యిరిగేషన్ పనులకు 14 కోట్ల రూపాయలు కేటాయించబడినవి ఇవి కోరుతున్న పద్దులలో మూడవస్థానం ఆక్రమించింది. అదే విధముగా పవరు ప్రాజెక్టుకు కూడా 13 కోట్ల రూపాయలు కేటాయించబడినవి. అది కూడా దాదాపు 1/3 వంతుకు కొంచెం తక్కువగా ఉంది మొత్తం మీద చూస్తే ఈ రెండు కార్యక్రమాలకు 27 కోట్ల రూపాయలు అనగా సగానికి పైగా యీ కార్యక్రమాలకు కేటాయించడం అనేది రాష్ట్రంలో చాలా అభ్యుదయకరమైన విధానాలకు ప్రాతిపదిక అని చెప్పదలచు కున్నాను ఈ సందర్భంలో యీ కార్యక్రమాలు తీసుకున్నందుకు గాను ఆర్థిక మంత్రి గారిని అభినందిస్తున్నాను అధ్యక్షా, వాటితోపాటు యీ నాడు సమాజంలో ఎక్కువ ఆందోళనకు కారణమైన అంశాలు వున్నాయి. సత్వర చర్యలు తీసుకోవడం చాలా అవసరం ఈ సందర్భంగా ఇటీవల ఆర్డినెన్స్ ప్రకటించబడిన

తరువాత ధరవరలలో కొంత అదుపు వచ్చినప్పటికి కూడా ఆశించినంత రాలేదనేది గమనించవలసిన విషయం. వాటిని అదుపులో పెట్టాలంటే స్వేచ్ఛామార్కెట్టును యథాతథంగా కొనసాగించినంతమాత్రాన ఆశించిన ఫలితాలు వస్తాయనే నమ్మకం లేదు ఇటీవల ప్రభుత్వం ప్రతి తాలూకాలో ఒక సూపర్ బజార్ ఏర్పాటు చేయాలనే అభిప్రాయంతో వున్నందున సంతోషం. అయితే గ్రామీణ ప్రాంతాలలో పంపిణీ విధానం సరియైన పద్ధతిలో అమలు జరగకపోతే ధరలు అదుపులో వుండక చాలాఅసంతృప్తికి గురి కావలసి వస్తుంది. గ్రామాలలో జీవితం దుర్భరముగా వుంది ఆహారపదార్థాలు సరియైన ధరలకు దొరక్క నానా యిబ్బంది పడుతూనే వున్నారు అందుచేత ధరలను అదుపులో పెట్టడానికి తాలూకా స్థాయిలో సూపర్ బజారులను పెట్టడమే కాకుండా గ్రామీణ స్థాయిలో సహకార సంఘాలను ఉపయోగించుకొని వినియోగదారుల సహకార సంఘాలను వెంటనే రిజిష్టరు చేసి వాటి ద్వారా పంపిణీ కార్యక్రమం వెంటనే చేపట్టాలని మనవి చేస్తున్నాను సేకరణ పంపిణీవిధానం సహకార సంస్థల ద్వారా గ్రామాలలో మలచి రూపొందించితే ధరవరలలో మార్పు రావడానికి అవకాశం వుంది అర్బన్ ఏరియాలలోను సెమీ అర్బన్ ఏరియాలలోను మాత్రమే ధరలను అదుపులో పెట్టడానికి చర్యలు తీసుకొని గ్రామీణ ప్రాంతాలను నిర్లక్ష్యం చేయడం అనేది న్యాయమైన విషయం కాదు గ్రామాలలో కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను 20 సూత్రాల పథకంలో ఇండ్ల స్థలాలను కేటాయించడం ప్రాముఖ్యం వహిస్తుంది సోషల్ వెల్ఫేర్‌కు కేటాయించినది ఒక కోటి డెబ్బది రెండు లక్షల రూపాయలు మాత్రమే. ఇది సరిపోతుందని తృప్తిపడడం న్యాయమైన విషయం కాదు ఇటీవల ప్రభుత్వం సెంటరును రెండున్నర కోట్ల రూపాయలు అడగడానికి నిశ్చయించినట్లు పేపరులో మా శాం. 5 కోట్లరూపాయలు అయినప్పటికి పరిస్థితి తారుమారు కాదనిమనవి చేస్తున్నాను. దీనికి ప్రత్యేకంగా ఉన్నతస్థాయి ఆలోచనలుజరిపి సాధ్యమైనంతత్వరలో సమస్యను పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేయాలి. ఇండ్ల స్థలాలను కేటాయించే విషయంలో ప్రభుత్వం అక్వైయిరు చేయవలసిన లాండు కావలసినవారు 40 లక్షల మంది ఉన్నారని గతంలో అంచనాలు ఉన్నాయి వాటికి 5 కోట్ల రూపాయలు ఏ మాత్రం కూడా సరిపోవు అదీ కాకుండా ఈ కేటాయింపులు కేవలం హరిజనులను మాత్రం దృష్టిలో పెట్టుకుని చేయబడినవి. సమాజంలో యిండ్లులేనివారు అనేక మంది ఉన్నారు. వారందరికి యిండ్లు యివ్వడం ప్రభుత్వం యొక్క కనీస ధర్మం ఈ ప్రకారం కొద్దిమందికి మాత్రం సౌకర్యం కల్పించి తక్కిన వారిని ఉపేక్ష చేయడం న్యాయం కాదు. అందుచేత నిముత్తం లేకుండా ఎవరికైతే ఇండ్లుకాని ఆస్థిగాని లేకుండా ఉంటారో వారందరికి యిండ్ల స్థలాలు కేటాయించే కార్యక్రమం త్వరగా చేపట్టడం మంచిది. వెనుకబడిన తరగతులకు ఆర్థిక సహకారం యిచ్చే నిమిత్తం ఒక సంస్థ ఏర్పాటు చేసిన మాట నిజం గ్రామాలలో గాని జిల్లాలలో గాని ఆ మొత్తం యింతవరకు ఖర్చుపెట్టినది శూన్యం అని చెప్పడానికి విచారిస్తూన్నాను. ఏదైనా ఒక స్కీము యిస్తే ఎద్దుబండో లేక సైకిలు రిక్షా యివ్వాలన్నా అటువంటి కార్యక్రమాలకు మా దగ్గర డబ్బులేదు, కేటాయించిన డబ్బు

లక్ష రూపాయలు మాత్రమే దీనిలో ఎవరికి ఎంత యివ్వాలో అగమ్య గోచరంగా ఉందని సోషల్ వెల్ ఫేర్ వారు చెబుతూంటే తలవంచుకోవలసి వస్తున్నది. ప్రకటనలు చూస్తే సహకారం చేస్తున్నట్లుంటవి ఆచరణలో మృగ్యంగా కని పిస్తున్నవి. నేషనలైజ్డ్ బ్యాంక్స్ ధోరణి మరింత అధ్వాన్నంగా ఉంది. ఈ కార్యక్రమాన్ని మీరు చాలా త్వరగా ఎఫెక్టివ్ గానడిపితే తప్ప బలహీనవర్గాలకు ఏదో చేస్తున్నారని రుజువు చేసుకోవడం చాలా కష్టమైన విషయం. దానికి బడ్జెటులో రెండు కోట్లు మాత్రమే కేటాయించడం విచారకరం రాష్ట్రంలో షుగర్ యిండస్ట్రీ చాలా పెద్ద ఎత్తున ఉంది అక్కడ పర్చేజింగ్ టాక్సు టన్నుకు పది రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో సమితి ఏరియాలో రోడ్స్ మరమత్తు విషయంలో అన్యాయం జరుగుతున్నది మూడు కోట్ల పై చిల్లర వసూలు చేస్తూ ఆర్ అండ్ బి వారికి 25 లక్షలు మాత్రమే యిస్తున్నారు. అందులో గ్రామీణ ప్రాంతాలకు ఏమీ ఉండవు స్టాండర్డు రోడ్సు మాత్రమే తీసుకున్నారు మిగిలిన రోడ్సుకు ఎంత కేటాయించినారో యింతవరకు ఏమీ కేటాయించడం లేదు దీని గురించి అనేక పర్యాయములు మననిచేశాను మరొక సారి మనవిచేస్తున్నాను ఖండసారి ఫ్యాక్టరీ నుంచి షుగరు ఫ్యాక్టరీ నుంచి పర్చేజి టాక్సు వసూలు చేస్తున్నారు. దానిలో 50 శాతమైన గ్రామీణ ప్రాంతాలలో ఖర్చు పెట్టడానికి జిల్లా పరిషత్తులకు సమితులకు యిప్పించవలసిన దని మరొకసారి అర్థిస్తున్నాను ఈ సందర్భంలో ఖండసారి ఫ్యాక్టరీలనుంచి పర్చేజి టాక్సు వసూలు చేయడమే తప్ప ఆ ఏరియాలలో రోడ్సు గాని బ్రిడ్జిలు గాని బాగు చేయడానికి ఒక నయా పైస కూడా ఖర్చుపెట్టలేదు. అప్రోచ్ రోడ్సు ఖండసారి ఫ్యాక్టరి ఎరియాలకు వేస్తామన్నారు, ఒక ప్రశ్నకు జవాబుగా ఖండసారి ఫ్యాక్టరీకి మూడు మైళ్ళ పరిధిలో రోడ్సు అన్నింటిని మరమ్మత్తు చేయడానికిగాను ఖండసారి ఫ్యాక్టరీనుంచి వసూలు చేసిన పర్చేజ్ టాక్సులో 50 శాతము గ్రామీణ ప్రాంతాలకు ఖర్చు పెట్టడానికి కేటాయించ వలసినదిగా తమ ద్వారా కోరుతున్నాను. ఈ సందర్భంలో 20 సూత్రాల పథకాన్ని అనుసరించి బలహీన వర్గాలకు యిండ్ల స్థలాలకు ఉత్పత్తిదాయకమైన కార్యక్రమాలకు వినియోగించి సమాజంలోఉన్న అసంతృప్తిని సంతృప్తిగా మార్పు చేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్ వెంకటరత్నం:—అధ్యక్షా, మామూలుగా సప్లిమెంటరీ బడ్జెటు అంటే రెగ్యులరు బడ్జెట్ పాసైన తరువాత ఏదైనా మైనరు అడ్జస్టుమెంట్సు ఉంటే అత్యవసర పరిస్థితులలో అదనంగా ఖర్చు పెట్టడానికి మాత్రమే. అట్లా కాకుండా యిప్పుడు మినీ బడ్జెటుగా చూస్తున్నాం చీఫ్ మినిస్టరుగారు ప్లాన్ ఔట్ లే పెరిగింది కాబట్టి పెట్టవలసి వచ్చిందని అన్నరు చెప్పారు ప్లాను ఔట్ లైను పెరిగింది. పెరగాలనే ఆశిస్తున్నాం కాని ఏఏ పద్దు క్రింద ఎందుకు అద నంగా తీసుకుంటున్నారో చెప్పకుండా హౌసును యిబ్బంది పెట్టి తీసుకొనడం తప్ప మరొకటి కాదు ఏ గ్రాంటు ఎందుకు అదనంగా తీసుకోవలసి వచ్చిందో ప్రతి శాఖకు చెందిన మంత్రి ఎక్స్ప్లెయిన్ చేయకుండా కేవలం ఆర్థిక మంత్రిగారిచేత ప్రతిపాదింపచేసి వారిచేతనే సమాధానం చెప్పించడం అనేది హౌసును చిన్నచూపు

చూసినట్లవుతుందని మనవిచేస్తున్నాను 42 కోట్లు అడ్మినిస్ట్రేషనుకు గ్రాంటు చేసేటప్పుడు అవి సద్వినియోగం అవుతున్నవా లేదా అని చూడాల్సి ఉంటుంది. కట్ మోషన్సు ఇచ్చిన వాటిలో మొదట అడ్మినిస్ట్రేషన్ ఆవ్ జస్టిస్ గురించి మొదట మనవిచేస్తాను జుడిషియరీ మీద ఎగ్జిక్యూటివ్‌ను ఎప్పుడూ చిన్నచూపే చూస్తున్నారు ఎగ్జిక్యూటివ్ సర్వాధికారాలు తీసుకుంటున్నారని యిది అన్యాయం అని మొదటినుంచి మనవి చేస్తున్నాను

11-20 a.m. మన దేశములో డిక్టేటర్‌షిప్‌కి దారి తీస్తున్నది, అందులో మొదటి చర్య జుడిషియరీని నేగ్లెక్ట్ చేయడమును మనము ఈనాడు ప్రత్యక్షముగా అనుభవిస్తున్నాము, జుడిషియరీకి అది చేస్తామని ఇది చేస్తామని మొదటినుంచి ప్రామిస్ చేస్తున్నారు. కాని చేసినదేమీ లేదు. జుడీషియల్ ఆఫీసర్లకు రెసిడెన్షియల్ క్వార్టర్స్ యివ్వాలని పదేపదే చెబుతున్నాము ఇంతవరకు జరగలేదు జ్యుడీషియరీ ఎగ్జిక్యూటివ్‌మీద ఆధారపడకుండా వుండాలని జుడిషియరీని సెపరేట్ చేశారు. కాని ఈ హౌసెస్ అలాట్‌మెంట్‌కి ఎగ్జిక్యూటివ్‌పైన ఆధారపడవలసి వస్తున్నది క్వార్టర్స్ మఫిసిల్ ఏరియాస్‌లో లేవు ఉన్నచోటకూడ ఎగ్జిక్యూటివ్‌పైన ఆధారపడాలి జుడిషియరీలో పనిచేసేవారికి 1, 2 శాతం కంటె ఎక్కువ దొరకడము లేదు అందువల్ల ఈ విషయములో ప్రభుత్వము సరియైన గమనిక చేయాలని మనవిచేస్తున్నాను. జుడీషియరీని ఎక్కువగా గౌరవించే అలవాటును మన ప్రభుత్వము చేసుకొనకపోతే ఇప్పటికే వాటిల్లిన ముప్పు ఎక్కువ అవుతుందని మనవి చేస్తున్నాను. ఐ.ఎ.యస్. సెలక్షన్‌లో మనకు అన్యాయము జరుగుతోందని, న్యాయము చేయాలని స్టేటు అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌ని క్రియేట్ చేద్దామని చేశారు అది సూపర్ ఐ.ఎ.ఎస్ గా తయారైనట్లు కన్పిస్తున్నది 700 రూపాయల జీతానికి మించినవారు, ఒక పర్టిక్యులర్ సర్వీసు వున్నవారిని ఎగ్జామినేషనుకు పంపించి సెలక్ట్ చేయాలని ప్రిన్సిపుల్ పెట్టారు కాని ఎగ్జామినేషనుకు పంపించడములో కొంత పొరపాటు జరిగింది పెట్టిన క్వాలిఫికేషను ప్రకారము అందరికి అవకాశము యిచ్చి మెరిట్ వున్నవారిని సెలక్ట్ చేస్తే బాగుండేది. కాని అది జరగలేదు. ఇది చాల విచారకరమైనవిషయము. టావ్ ప్రామిసెస్ చేస్తున్నారు డ్రింకింగ్ వాటర్ యివ్వాలని చాలమంది చెబుతున్నారు మా గుంటూరుకు అనుకొని వున్న రెండు గ్రామాలకు మంచినీరు యివ్వాలని దాదాపు నాలుగు దశాబ్దములనుంచి కోరినా యివ్వలేదు. ఇలాంటి గ్రామాలు రాష్ట్రము మొత్తముమీద వేలకొద్ది వున్నవి. ఇక ఎడ్యుకేషనుచూస్తే ఈ డిమాండ్‌పైన ఎక్కువ కేటాయిస్తున్నాము. ఒక ఎనాక్ట్‌మెంట్ తీసుకు వస్తున్నారు. అందులో ఎడ్యుకేషను డిపార్టుమెంటును బైఫర్‌కేట్ చేయాలనే సూచన చేశారు కాని ఆ ఎనాక్ట్‌మెంటు రాకపూర్వమే బైఫర్‌కేట్ చేశారు. ఇంతవరకు ఒక డైరెక్టరు వుంటే 3, 4 మంది డైరెక్టర్లగా వారి యిష్టము వచ్చిన మనుష్యులను వేశారు. హైయర్ ఎడ్యుకేషన్‌కి హైలీ ఎడ్యుకేటెడ్ పెర్సన్‌ని వేయాలని, అవసరమైతే ఇతర స్టేట్స్‌నుంచి తీసుకువచ్చి పెడతామని ప్రామిస్ చేశారు. కాని మామూలుగా డిపార్టుమెంటులో పనిచేసే వారినే డైరక్టరుగా వేయడము జరిగింది, ఎనాక్ట్‌మెంట్ చేయకముందే బైఫర్‌కేట్ చేయడమంటే

మనలను మధ్య పెట్టినట్లు అవుతుందని మనవిచేస్తున్నాను. జనరల్ హాస్పిటల్స్ విషయము రాజమల్లుగారు ఆరోగ్యశాఖా మంత్రిగా రావడముతోనే అది చేస్తున్నాము, ఇది చేస్తున్నామని హామీలు యిచ్చారు. ఏ హాస్పిటల్ కి వెళ్ళినా నిలబడటానికి వీలులేని పరిస్థితులు వుంటున్నవి. నేను కొద్దిరోజుల క్రితము గుంటూరు జనరల్ హాస్పిటల్ కి వెళ్లవలసి వచ్చినది. అక్కడ గైనిక్ వార్డ్ లో నిలబడడానికి వీలులేకపోయింది. మునిసిపల్ గట్టర్ దగ్గర అయినా నిలబడ వచ్చును కాని వార్డ్ లో నిలబడడానికి వీలులేని పరిస్థితి ఏర్పడినది, కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఏమి చేస్తున్నారో తెలియడము లేదు ప్రభుత్వమునకు పదేపదే చెప్పినప్పటికి ఈ విషయములో శ్రద్ధ తీసుకొనడములేదు ఇక హరిజనులు బలహీన వర్గాల విషయము వచ్చేసరికి మేము వారికోసమే బ్రతుకుతున్నాము. వారికోసమే నీరు త్రాగుతున్నాము అని ప్రకటనలు చేస్తున్నారు. హరిజనులకోసం 15 సం॥ల క్రితము మొదలు పెట్టిన స్కీములు ఇంతవరకు ప్రక్టిఫై కానివివున్నవి. ప్రభుత్వానికి చెప్పినా ఏమి జరగడములేదు. ట్రైబల్ సెక్షన్స్ విషయములో చెప్పవలసిన పనే లేదు వారి అభివృద్ధికోసము కార్పొరేషను పెట్టామని మన ప్రభుత్వమువారు అంటున్నారు వారు మంచి జీవనము చేస్తున్నట్లు చెబుతున్నారు. మేము ఈ మధ్య పాడేరు ఏజన్సీ ఏరియాను చూడడము తటస్థించినది అక్కడ అన్యాయాలను విన్నపుడు ప్రభుత్వము ఇన్ని ప్రతిజ్ఞలు ఏందుకు చేస్తున్నది, ఎందుకు మరచి పోతున్నారు అన్పిస్తున్నది? ట్రైబల్స్ నుంచి అడ్డ ఆకు కార్పొరేషను తీసు కొనివారికి యిచ్చే ధర లెక్క వేస్తే కట్టకు 4 అణాల కంటె ఎక్కువ రావడములేదు. ఇటువంటి పరిస్థితులలో ట్రైబ్స్ వుంటే కార్పొరేషను పెట్టాము. డైరెక్టరును యిచ్చాము వారికి కారు యిచ్చాము ఎయిర్ కండిషన్ బంగళా యిచ్చాము అంటే ట్రైబ్స్ అభివృద్ధి ఏమి అవుతుంది? అక్కడ చింతపండు చూద్దాము, బయట అమ్ముకొనడానికి వీలులేదు కార్పొరేషనుకే యివ్వాలి వారు యిచ్చే రేటు మార్కెటు రేటులో పదవవంతు వుంటుంది. ఇట్లా చేస్తే వారిని ఎక్స్ప్లాయిట్ చేసిన దానిక్రిందకు వస్తుంది కాని వారికి సహాయము చేసినట్లుకాదు ఇక ఫిషరీస్ కి సంబంధించి, గ్రామాలలో వున్న చెరువులను పంచాయతీలకు యిచ్చారు. ఫిషరీస్ డిపార్టుమెంటుకి యివ్వండి అంటే యివ్వడానికి వీలులేదు అంటున్నారు పంచాయతీ నుంచి తీసి ఫిషరీస్ డిపార్టుమెంటుకి యిస్తామని మంత్రిగారు ప్రామిస్ చేశారు. ఫిషర్ మన్ కో ఆపరేటివ్ సొసైటీలకు యిస్తామని చెప్పారు. కాని ఇంతవరకు చేయలేదు. ఇక ఫారెస్ట్ డిపార్టుమెంటులోని కరప్షన్ కి 1 శాతమయినా కంట్రోల్ చేయగలిగితే మనకు రావలసిన ఆదాయము బాగా పెరుగుతుంది డి.యఫ్.ఓ. పేరు చెప్పడము అనవసరము. వారు గంటలో 2 లక్షలు వసూలు చేసిన ఉదాహరణలు వున్నవి. మంత్రిగారు చర్య తీసుకొంటామంటె తెలియచేస్తాము ఇక్కడ జరిగే డిస్ట్రిక్షన్ ఆఫ్ ప్రాపర్టీస్, కరప్షన్ కంట్రోల్ చేయాలన్నట్లయితే అన్సారీగారిలాంటి పెద్ద మనిషి పనికిరారు గట్టి మంత్రి అవసరమని మనవి చేస్తున్నాను. వారు పెద్ద మనిషి దీనికి పనికిరారు, ఇక రోడ్స్, ఇవి జాతి జీవ నానికి చాల ముఖ్యము మంగళగిరి దగ్గర ఓవర్ బ్రిడ్జి కడతామని ప్రామిస్ చేస్తున్నారు కాని యింతవరకు కట్టలేదు. రైలు వచ్చినపుడు అర్థ గంట రైలు

గేట్ వేస్తే 23 ఫర్లాంగుల దూరము వరకు కార్స్ ఎట్లా ఆగివుండేది మంత్రిగారు అక్కడకు వెళ్లినపుడు చూస్తే తెలుస్తుంది ఓవర్ బ్రిడ్జి ఇక్కడనుంచి ప్రారంభమవుతుంది, ఇక్కడతో ఆఖరుఅవుతుందని బోర్డ్సుమాత్రం పెట్టారు ఆబోర్డ్సు 6 సం ల నుంచి చూస్తున్నాము రాయిలేదు, నిర్మాణంలేదు నీటికాలువలుత్రవ్వుతున్నాము బావులుత్రవ్వుతున్నాం అంటున్నారు టెయిల్ ఎండర్స్‌కి నీరులేదు అక్కడున్న భూమిని ఆయకట్టులో చేర్చారు. మాగాణిక్రింద చేసుకోవాలని అన్నారు. చేసుకొన్నారు కాని నీరు లేదు, నీరులేదు కనుక మాగాణి పంటలు పండవు మాగాణి భూములుగా చేసుకొన్నారు కనుక మెట్ట పంటలు పండవు వారు దుర్భరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు వాటర్ సెస్ కట్టాలని అంటున్నారు ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తెచ్చాము అక్కడున్న కలెక్టర్స్ సెస్ విధిగా వసూలు చేస్తున్నారు. నీరు లేకుండానే సెస్ వసూలుచేస్తున్నారు. ఇటువంటి విషయాలలో ప్రభుత్వము తగు చర్య తీసుకొనవలసి వుంటుందని మనవిచేస్తున్నాను.

11-30 a.m శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) :—అధ్యక్షా, అత్యవసర పరిస్థితి డిక్లేర్ చేసిన తరువాత మన ప్రభుత్వం కేవలం ప్రతిపక్షాలు. ప్రతి పక్షాలలో వుండే రాజకియవేత్తలు మాత్రమే ఎనిమీస్ ఆఫ్ ది సొసైటీ అనుకోవడం పొరపాటు. నిజానికి చూస్తే అసలు రియల్ ఎనిమిస్ ఆఫ్ ది సొసైటీ ఫుడ్ ఎడల్ట్రేషన్ చేసేవారు డ్రగ్ ఎడల్ట్రేషన్ చేసేవారు అని నేను చెబుతున్నాను ఈ రోజువరకూ ప్రభుత్వం రాజకీయవేత్తలనే జైళ్లలో పెడుతున్నది కాని ఈ ఫుడ్ ఎడల్టేషన్. డ్రగ్ ఎడల్ట్రేషన్ చేసేవారిని ఏమీ చేయడంలేదు వారు లక్షాధికారులు. కోటీశ్వరులు కావడంవల్ల హై అఫిషియల్స్‌ను ఇన్‌ఫ్లూయన్స్ చేస్తున్నకారణంగా ఎన్ని ప్రయత్నాలు చేసినా వారిని పట్టుకోలేక పోవడం జరుగుతున్నది. రాజమల్లుగారు మంత్రిగా అయిన వెంటనే ఎంతో మందిని ఫుడ్ ఎడల్ట్రేషన్ చేసిన వారిని అరెస్టు చేయడానికి ప్రయత్నించారు. ఏదో కొద్దిగా సాధించినా అనుకున్నంత మేరకు వారు కూడా సాధించలేకపోయారు. మన స్టేట్‌లో డ్రగ్ ఎడల్ట్రేషన్ దారుణంగా వుంది లైఫ్ సేవింగ్ డ్రగ్స్ కాప్‌సూల్స్‌లో టర్మరిక్ పౌడర్ వేసి యారోమైసిన్ క్లోరోమైసిన్ వంటివి అమ్ముతున్నారు. ఇలాంటి దుర్మార్గం పనులు చేస్తున్న లక్షాధికారులు, కోటీశ్వరులు ఈ ట్విన్ సిటీస్‌లో ఎంతోమంది వుండి వారు చట్టాన్ని తప్పించుకు తిరుగుతున్నారు ఈనాడు ప్రకటించిన ఎమర్జన్సీ పరిస్థితుల్లో అటువంటి వారందరనూ రౌండప్ చేస్తూనే కామన్ మాన్‌కు మిడిల్ క్లాస్ మాన్‌కు నిజమైన సేవచేసిన వారు అవుతారు ఫుడ్ ఎడల్ట్రేషన్ చెక్ చేయడానికి ప్రత్యేకంగా ఒక డి. ఐ. జి. సహాయం తీసుకోవడం జరిగింది. కాని వారికి వెరి వెరి పూర్ ఫాలిఫెర్సియా ఇచ్చారు వారికి ఏమీ పవర్స్ లేవు వారు కేసులు తీసుకువచ్చినా యాక్షన్ తీసుకోలేని పరిస్థితులు వున్నాయి. ఫుడ్ ఎనాలిసిస్‌కు ఏ ఎడల్ట్రేటెడ్ ఫుడ్‌ను లేబొరేటరికి తీసుకువెళ్ళినా ఇది సెంటు పర్సెంట్ హెల్దీ ఫుడ్ అని సర్టిఫై చేస్తూ వుడటంవల్ల అక్కడ కరెప్టెడ్ ఆఫీసర్స్ వుండటంవల్ల ఏమీ చేయలేని పరిస్థితి వుంటున్నది. అందువల్ల డి. ఐ. జి. వంటి పెద్ద అఫిషియల్ కూడ ఏమీ చేయలేని నిస్పృహాయపరిస్థితిలో వుండటం జరుగుతున్నది. వారికి సరైన ఫోలిఫోర్నియా

ఇచ్చి పూర్తి అధికారాలు ఇస్తే కాని ప్రయోజనం లేదు లేబొరేటరిలో పని చేసే వారిని అవసరమైతే రిటైర్ చేయించి దానిని స్ట్రీమ్ చేయకపోతే సొసైటీకి న్యాయం చేసిన వారు కారని నేను మనవిచేస్తున్నాను.

ఇక ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటు విషయం చూస్తే చైర్మన్‌గారు డొమెస్టిక్ కన్సమ్షన్‌కు ఎగ్రికల్చరల్ కన్సమ్షన్‌కు సెంట్ పర్సెంట్ కరెంట్ ఇస్తామని చెప్పారు. కాని గ్రామాలలో చూస్తే రోజులో పద్నాల్గు పదిహేనుగంటలు మాత్రమే కరెంటు ఇస్తున్నారు కాని మిగతా పదిగంటలు కరెంటు వుండటం లేదు. ఆ ఇచ్చే కరెంటు కూడా ఏ టైమ్‌లో ఇస్తారో తెలియదు. వర్కర్స్‌ను తెచ్చుకోటానికి, పొలానికి నీళ్ళు పెట్టుకోటానికి అన్ని ఏర్పాట్లు చేసుకొని కరెంటు సప్లయిలేక గ్రామాలలో ఇబ్బంది పడుతున్నారు చైర్మన్‌గారు చెప్పిన మాటలకు, ఆచరణలో జరుగుతున్నదానికి సంబంధం వుండటంలేదు అక్కడ అఫిషియల్స్‌ను అడిగితే పై అధికారులు అట్లాగే చెబుతారు సార్ అని సమాధానం చెబుతున్నారు. చైర్మన్‌గారికి క్రింది సబార్డినేట్స్‌కు కోఆర్డినేషన్ వున్నట్లు కనిపించడంలేదు తాతారావుగారు ఎఫిషియంట్ ఇంజనీర్ అని అనుకుంటున్నాము ఎంత ఎఫిషియన్సీ వున్నా. స్టేటుకు ఎంతో మేలు చేయాలనే ఉద్దేశం వున్నా క్రింద వుండే సబార్డినేట్స్ యొక్క కోఆపరేషన్ కోఆర్డినేషన్ లేకపోవడం వల్ల ఆయన తన ఉద్దేశ్యాలను అమలు జరపలేక పోతున్నారు. ఈ ఎమర్జన్సీ టైమ్‌లో సయినా కొంతమందిని రెటైర్ చేయించి ఈ డిపార్టుమెంటును రిఒరియంటేషన్ చేయవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను.

ఎగ్రికల్చర్ విషయంలో చొక్కారావుగారు శ్రద్ధ తీసుకుని రైతులకు సహాయ పడటం జరుగుతున్నది ఎరువులు బాగా వచ్చాయి. తూర్పు గోదావరి జిల్లాలో నాట్లు పడ్డాయి. కాని అప్పుడే పెస్టు ప్రారంభించింది ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దాన్ క్యూర్ అని ముందే జాగ్రత్తలు తీసుకోవాలి అందుకు ఎగ్రికల్చరల్ మినిస్ట్రీని గేరప్ చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఎగ్రికల్చరల్ ఆఫీసర్లను ప్రతి గ్రామంకు పంపి తగిన చర్యలు తీసుకొనేటట్లు చూడాలని కోరుతున్నాను.

గోదావరి నీరు ఫిబ్రవరి తరువాత సెకండ్ క్రాప్‌కు ఇవ్వబడింది క్రిందటి సంవత్సరం రెండు లక్షలపైన ఎడిషన్‌ల్‌గా ఎకరాలకు నీరు ఇవ్వడం జరిగింది. ఫలితాలు కూడా చక్కగా వచ్చాయి. పంట బాగా రావాలంటే ఎరువుల విషయంలో జాగ్రత్త చూపాలి. దిగుమతి చేసుకోవలసిన ఎరువులు ఆపడంవల్ల లోకల్ ప్రొడక్షన్‌కు రెండవ క్రాప్‌కు ఎక్కువ డిమాండు వుంటుంది. కనుక తీవ్రంగా దీనిని గురించి ఆలోచించి సప్లయి చేయాలని కోరుతున్నాను.

డ్రయినేజ్ సెస్‌కు సంబంధించి ప్రభుత్వ వాటా ఇంతవరకూ రాలేదు. క్రిందటి సంవత్సరం ఫండ్స్ లేవని చెప్పారు. ఇప్పుడు అయినా అది ఇవ్వాలని కోరుతున్నాను

లాండ్ రిఫార్మ్స్‌కు సంబంధించిన ఒక యాక్టు తయారు చేశాము ఈనాడు గోదావరి దగ్గర డబుల్ క్రాప్‌కు ఎడిషనల్ జోన్ ఇచ్చాము కనుక ఎస్యూర్డ్ వాటర్ క్రింద డబుల్ క్రాప్ వెట్ ల్యాండు క్రింద వేస్తే ఇబ్బంది కలుగుతుంది. సైక్లోన్స్ వల్ల పంట రాకపోవచ్చు. ఇందువల్ల ట్రిబునల్స్ వద్ద లాయర్లుతో హాస్యాస్పదంగా సమాధానం చెప్పటం మీ ముల్లాలు, గిల్లాలు మా దగ్గరపనికిరావు అని అంటున్నారు. మినిమం పది ఎకరాలు పెట్టమంటే మిడిల్ క్లాస్ మనిషికి రెండు పూటలా తినటానికి సరిపోతుంది పది ఎకరాల డబుల్ క్రాప్ వెట్ ల్యాండు సక్రమంగా బ్రతుకగల్గుతాడు కాని ఎస్యూర్డ్ వాటర్ క్రింద పది ఏకరాల వాడు బ్రతకటానికి వీలు లేదని దృష్టిలో పెట్టుకోవాలి. తూర్పు గోదావరి జిల్లాలో నాగార్జున ఫర్టిలైజర్సు ఫ్యాక్టరీ పెట్టాలనే ప్రపోజలు వుంది. అది రావాలంటే నెససరి యిన్‌ఫ్రాస్ట్రక్చర్ వుండాలి, పోర్టు డెవలప్ అయితే యూరియా అమోనియా తయారు చేసే అవకాశం వుంటుంది పోర్టు డెవలప్ చేయాలంటే పది కోట్లు అవసరం వుంది. స్టేటు గవర్నమెంటు మీడియం పోర్టు కావాలన్నారు, సెంట్రల్ గవర్నమెంటు అది మైనరు పోర్టు మీరే చేయాలి అంటున్నారు. పెద్దప్రాజక్టు వస్తున్నప్పుడు మన స్టేటు కొంత సహాయం చేసి యిన్‌ఫ్రాస్ట్రక్చర్ యిచ్చి అవసమైతే పది కోట్లు యిచ్చి చేస్తే యాన్సిలరీ యిండస్ట్రీస్ డెవలప్ అయి, రైతాంగానికి చీప్ రేట్స్‌కు ఫర్టిలైజర్సు దొరికే అవకాశం వుంది. అక్కడ లయజన్ ఆఫీసరు లేదు. చాలా యిబ్బందిగా వుంది, స్టేటు గవర్నమెంటు నుండి లయజన్ ఆఫీసరును యిచ్చి చేస్తే బాగుంటుంది. ఈ ప్రాజక్టును వెంటనే తీసుకురావడానికి వీలుంటుంది

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, ఎమర్జన్సీ పెట్టి 20 పాయింట్సు అని తీసుకువచ్చారు. హైకోర్టు డిసిషన్ ఇందిరాగాంధీ గారిని ఆరు సంవత్సరాల వరకు అన్‌సీటు చేసింది, ఎమర్జన్సీ ఎందుకు అనేది చెప్పాలి హైకోర్టు డిసిషన్ యివ్వగానే ఆమె 20 రోజులు టైము తీసుకొని సుప్రీం కోర్టుకు పోతాను అని ఎమర్జన్సీ తీసుకు వచ్చింది. మొత్తం అపోజిషన్ లీడర్సును బీహైండ్ ది బార్స్ పెట్టింది.

Mr. Speaker.—You must speak on the subject I will not allow you other things.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి .—ఇవాళ కరప్టు ఆఫీసర్సు, మాల్‌ప్రాక్టీసెస్ చేసేవారు, బ్లాకు మార్కెటు చేసేవారు వున్నారు, వారందరిని వదిలి పెట్టి అపోజిషన్ లీడర్సును పెట్టారు. కాంగ్రెస్‌వారి కండ్లు తెరువాలని కరప్షన్ వుంది, బ్లాకుమార్కెటు అవుతుంది వారిని పట్టుకోండి అని మేము చెప్పడం తప్పా ?

Hang them publicly. We are saying every time. మేము చెప్పడం పాపమా? 28 సంవత్సరాలుగా ఎవరు రాజ్యం ఏలినారు? కాంగ్రెస్‌వారు. రాజ్యాన్ని బాగు చేయడం చేతగాకపోతే ప్రతిపక్షాలు మీరు చేసేది అన్యాయం. యీ విధంగా చేస్తే పేదవారు నాశనం అయిపోతారు.

అట్లా చేయవద్దని చెప్పడం పాపమా? బంగ్లాదేశ్ విషయములో అపోజిషన్ లీడర్సు అందరూ మీ యిష్టం వచ్చినట్లు చేయుమని ఇందిరాగాంధీ చేతిలో పెట్టి ఆ మె కు వదిలిపెట్టారుగదా ఆ విధంగా బ్రాడ్ మైండెడ్‌గా ఆపోజిషను లీడర్సు చేస్తే అమె ఏమి చేసింది? బంగ్లాదేశ్‌ను గెలువగానే ఎలక్షన్స్ పెట్టింది...

Mr. Speaker :—Next time, I will give you an opportunity for such things.

శ్రీమతి జె. ఈశ్వరిబాయి .—మేము బియ్యం రు. 1.30 లకు కిలో యివ్వండి అని చెబుతున్నాము అని పేపర్లో వస్తుంది ఎక్కడ అమ్ముతున్నారు? ఒక కొబ్బరి నూనె ధర తప్ప దేని ధర తగ్గలేదు. పప్పుల ధరలుగాని మి గ తా నూనెల ధరలుగాని ఏవీ తగ్గలేదు. నిజంగా ఇందిరాగాంధీ ఆమె అన్‌సీటెడ్ కాకముందు 20 పాయింట్సు ప్రోగ్రాం తెచ్చి వుంటే మేమంతా చేయూతనిచ్చే వారము, పోతే మీకు తెలుసు పాల్కీవాలా ఓపెన్‌గా సహాయం చేయాలని వచ్చాడు, ఎప్పుడైతే ఆమె యిది తీసుకు వచ్చిందో ఆయన వెనక్కు వెళ్ళాడు. This is the state of affairs. ఇక ముఖ్యంగా షెడ్యూల్డు కాస్టుల విషయం చెబుతాను దానికి ఫైనాన్స్ కార్పోరేషను వేశారు ఎన్నో కార్పోరేషన్సు వున్నవి షెడ్యూల్డ్స్ బేక్‌వర్డు క్యాస్టుల కొరకు కార్పొరేషన్సును వేసినందుకు అభినందిస్తున్నాము అయితే యిక్కడ మీరు చేసింది ఏమిటి? అన్ని కార్పో రేషన్సులో నాన్‌అఫిషియల్సును వేశారు. కాని షెడ్యూల్డు క్యాస్టుల కార్పోరేష నులో బేక్‌వర్డు క్లాసెస్ కార్పోరేషనులో మాత్రం అఫిషియల్సును వేశారు. ఎందుకు యీ పార్శియాలిటి? గిరిజన కార్పోరేషను గురించి వెంకటరత్నం గారు చెప్పారు నేను కమిటీలో మెంబరుగా వుండి చూశాను. గి రి జ ను లు పులులకు గుడ్డేలుగులకు భయపడకుండా ప్రాణాకి తెగించి ఏదో మైనరు ఫారెస్టు ప్రొడ్యూస్ తెస్తే యీ ష్యాండీ యినస్పెక్టర్సు వారి యిష్టం వచ్చినట్లు తోకుతారు. యిష్టం వచ్చిన ధర యిస్తారు గోండ్ బయట పది రూపాయల ధర వుంటే వీరు రెండు రూపాయలు యిస్తు న్నారు. వారి కొరకు అని రేషను షాప్స్ పెట్టారు అందులో ఎన్ని బియ్యం వుంటవి ? ఊరుకు రెండు బస్తాలు యిస్తే ఎంతమంది తింటారు ఆ కార్పొరేషన్‌లో వేల లక్షల రూపాయలు తిన్నవారు వున్నారు. నిజంగా పేద వారు బాగుపడడంలేదు షెడ్యూల్డు క్యాస్టులవారికి అది చేస్తున్నాం, యిది చేస్తున్నాం అని చెబుతారు, నేను దానిలో డైరెక్టరును, మెదక్ వెళ్ళి చూశాను బ్యాంకులు డబ్బు యివ్వడంలేదు, బుల్లక్స్ కావాలంటే డబ్బు యివ్వడంలేదు, ష్యూరిటి కావాలంటారు. ఎక్కడినుండివస్తుంది ష్యూరిటీ ? భూములు యిచ్చారు గాని పట్టాలు లేవు, నిజంగా బీదవాడు బ్రతకాలంటే ప్రభుత్వం భూమి యిచ్చి తక్కిన సామాన్లు కూడా యివ్వాలి మన దేశము రైతుల దేశము, ఎక్కువ మంది వ్యవసాయంమీద ఆధారపడివున్నారు. అటువంటప్పుడు వారికి తగిన సౌకర్యాలు కల్పించాలి ఏదో మేము చేస్తున్నామని లిప్‌సింపథి చూపడం దేనికి? Banks are not coming forward అది చేస్తున్నాం, యిది చేస్తున్నాం అని చెప్పడందేనికి ? బ్యాంకులు మేము ఎట్లా యివ్వాలి అంటున్నాయి ? ప్రభుత్వం

దాని గురించి ఏమి చర్యలు తీసుకుంటున్నది వారికి యిదివరకు యిండ్ల నిమిత్తం 1800 రూపాయలు యిచ్చారు, వారికి భూములు లేవు, చాలావరకు వూరు వూరు వెళ్ళి చూశాము పర్సనల్‌గా ఇండ్ల స్థలాలు లేవు, ఎక్కడైనా స్వంతభూములు వుంటే కష్టపడి బావులు త్రవ్వుకుంటే పంపుసెట్లు లేవు, పంపుసెట్లు వుంటే ఎలక్ట్రిసిటీ లేదు, మీరు ఏమి ముఖాలు పెట్టుకొని మాట్లాడుతారు ? సిగ్గూ బొగ్గూ లేదు, యివి అన్నీ ఫ్యాక్ట్సు కావా ? I have personally gone from village to village, ఇటువంటివి అన్నీ వున్నవి త్రాగేనీరు లేదు, మున్సిపాలిటీల విషయం, మున్సిపల్ మినిస్టరు ఒకమాట చెప్పమంటె గంట మాట్లాడుతాడు వెనక్కు చూస్తూ. మున్సిపల్ గార్డెన్స్ వున్నవి, వాటి పరిస్థితి ఎట్లా వుంది ? మనకు 28 మంది మినిస్టర్లు వున్నారు, ప్రజల పైసలు తిని కూర్చుంటున్నారు పంకాల క్రింద సోఫా సెట్లమీద కూర్చున్నారు వెల్వెట్ కార్పెట్స్‌మీద నడుస్తున్నారు. ఒక్క గార్డెన్ బాగుందా ? పందికొక్కులు వుంటున్నాయి విజయవాడలో గార్డెన్ సెంటరులో వుంది, మున్సిపాలిటి ఏమి పని చేస్తున్నది ? కొంతమంది మంత్రులు వున్నారు, పొట్టలు నింపుకుంటున్నారు, కరప్టు ఎం ఎల్.ఏలు మినిస్టర్లు ఎంతోమంది వున్నారు, వారి ఏరియాలో ఎలక్షన్స్ అయినప్పుడు చూడాలి వారిని పట్టుకుంటేగాని ప్రజలు బాగుపడరు అని మీరు యీ విధంగా చేయమంటే చేయరు, ఎప్పుడు కరంటు వస్తుంది ? ఆ మినిస్టరు మూవ్‌చేశాడు, వెళ్ళిపోయాడు హెల్తు విషయం తీసుకుంటే XXX డాక్టర్సు లేరు.

(Sri Kudipudi Prabhakara Rao rose up)

Smt. J. Eswari Bai :—I don't want to be interrupted. I am on my legs. ఎన్నిసార్లు చెప్పినా No Doctors are posted in almost all the places. 6 నెలలు అయిపోయింది, డాక్టరును వేయలేదు, యిక హాస్పిటల్‌లో ఎక్కడ పోయినా ఉచ్చవాసన You come personally with me. I will show you. They are Urine Khanas. ఏమి చేస్తున్నారు వీరు ?

11-50 a.m. పేషెంట్సుకు మందులు అనలేలేవు. బెడ్‌పాన్స్ అసలు ఎవరికి ఇవ్వనే ఇవ్వరు చాలా అన్యాయంగా వుంది ఆసుపత్రులలో ఉన్న పేషెంట్సు పరిస్థితి, రాజమల్లుగారు షెడ్యూల్డు క్లాస్‌వారు, ఆ జాతివారు చాలా ధైర్యవంతులు, చాలా ధైర్యంగా ముందుకు వెళ్ళే జాతి, వారు ముందు చాలా గట్టిగా పని చేశారు కాని ఒకేసారి చల్లబడిపోయారు

Sri Kudipudi Prabhakara Rao —The hon Member while speaking made an unparliamentary word XXX Unless there are any allegations .

Mr Speaker :—I will just find out whether that word XXX is unparliamentary or not If it is unparliamentary I will expunge.

శ్రీమతి జె ఈశ్వరిబాయి —ఇక్కడ ప్రెస్‌వారు చేతులుకట్టుకుని కూర్చున్నారు. అక్కడి ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్‌గారు రబ్బరుస్టాంపు వేస్తున్నారు.

---

XXX Expunged as ordered by the Chair.

Sri Ch Parasurama Naidu — Sir, it has become a custom in this House to sanction all moneys for the more asking Any amount of money is made available as demanded Last time in the general budget we have made available Rs 675 crores Now another Rs. 42 crores is made available As much as necessary and as the Government has conceived the necessity for money is placed at their disposal But the unfortunate thing is, after 27 years of Swaraj we see that there is any amount of dissatisfaction and any amount of inflation The whole-sale price is said to have fallen down That also is not stamped with reality on things Something will have to be done very drastically, very quickly and very emphatically The emergency has come We have all approved emergency yesterday on the ground that it will be of much use for the society, for the reformation of administration and for the elimination of evils which my good friends have listed out All the speakers have been listing out any number of defects, lapses and any number of improvements required and the social reforms all these are not unknown to our friends They know fully well They are also conscious, but there seem to be an incapacity within the situation itself. I don t say that they have also no zeal for remedying it But there is some difficulty, something which they are not able to surmount. That difficulty is always with the administrative machinery through which we have to work. The administrative machinery is a wooden machinery It is not suited to the social needs of the day It is not a machinery capable of ushering in a new society. I am aware that they want a State Administrative Service There again also they are committing some mistake which was committed when the All India Administrative Service was conceived These IAS officers have been brought in the place of ICS These people are much more arrogant, intoxicating and much more alien to the people They think they are born to rule and they think that they are the descendants from heaven, high above the common rung of the people That mentality will have to go. They have to be dealt with In the name of State Administrative Service what you are doing? You are bringing the same old lot. What is required now is fresh men who are qualified, competent and trained in social relationship. You have been stating that there shall be a commitment to the service of the people Commitment not to any particular ideology but should be Commitment to the service of the people Things should be done for the benefit of the people But they don't have that mentality Such people should be recruited and not the old personnel to be conferred again some degree or some qualification This cannot be a remedy. You have to take this opportunity to dismantle these things. Next, I bring to your kind notice once again about the V B Raju and M. T. Raju scheme of administration. It is most obstructive, useless and unfair

one It is one that has been frustrating the intentions of the administration The Collecto is made the chief man, chief administration. He is the Collector for Cooperation, Collector for Agriculture, Collector for so many things This is IAS gentleman having read a few books with some five years service is made the chief administrator I cannot understand this Note even one department is being dealt with satisfactorily by our good friends, the ministers. How can this gentleman in the district level could render justice to so many things Srikakulam district consists of 25 lakhs of population For this, this man deals with all the portfolios When the chief Minister was dealing with 41 portfolios in the beginning, we were complaining near. This gentleman is dealing with hundred portfolios. How can he do justice to it Will it not certainly perpetuate red tapism? The file does not move To-day we get a signature from our friends, ministers The signature will be a dead letter and it will be in some of the piegeon holes of the bureaucracy. This scheme will have to be scrapped. Make the departmental heads responsible There is always the thinking that district shall be smaller and the taluk shall be made smaller The population has been increasing When there is so much of population, so much of demand and request and the same administrative areas have been kept up. There are Tahsildars, Deputy Tahsildars, Collector, District Revenue Officer and then P A for Cooperation, P A for Agriculture what is all this and as far as possible, it should be within the reach of the people and
12-00 noon you have made more concentration. Therefore, what is necessary is the change of this staff With regard to spending of money, I have to state that 70% of the budget goes to services You must minimise the expenditure not only on services but also on equipment and more money has to be allocated to community services A decision was taken, some time back, by the Government not to fill up the existing vacant posts because there was superfluous staff. There is ever so much staff which is beyond control and it is beyond the requirment. Greater the number, lesser the efficiency. The excess staff has to be reshuffled elsewhere. What is the use of solving the employment problem by creating non prodution jobs? You are creating thousands of peons and clerks jobs. Production and the employment should be equated. This is the fundamental principle. Unless you do it, no amount of emergency can give satistfaction to the people You take proper decision, quick decision and do what is necessary to the people. Thank You.

శ్రీ కె. నరసయ్య (పాలకొండ) :—అధ్యక్షా, మన గౌరవనీయ ఆర్థిక శాఖామాత్యులు పూజ్యశ్రీ రంగారెడ్డిగారు ప్రవేశపెట్టినటువంటి సప్లిమెంటరీ డిమాండ్సును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఎమర్జన్సీలో ఈవేళ యిది పాస్ చేస్తున్నాము. మన భారతదేశ ప్రియతమ నాయకురాలైన ఇందిరాగాంధీగారు భారత ప్రధాని అయిన తరువాత ప్రజల సముజ్వల భవితవ్యంకోసం, సమభావిత

జీవితంకోసం, సర్వమానవ సౌభ్రాతృత్వంకోసం తీసుకున్న చర్యలు కొంతమంది వ్యక్తులకు పార్టీలకు కష్టం అనిపించి దేశ సమగ్రతను, సమైక్యతను భగ్నం చేయ డానికి పూనుకున్నారు. ఇవన్నీ ఆమె గుర్తించి ఈ ఎమర్జెన్సీని తీసుకొనివచ్చింది ఇది చాలా సంతోషకరమైనది నేను ఈ చర్యను బలపరుస్తున్నాను. దేశంలో సర్వమానవ సౌభ్రాతృత్వం కావాలని అందరూ హృదయపూర్వకంగా బలపరచడం జరిగింది ఇది చారిత్రాత్మకమైన విషయం. బుద్ధుని తరువాత అశోకుడే తమ సంఘాన్ని దృష్టిలో పెట్టుకొని సమభావిత జీవితానికి, సర్వమానవ సౌభ్రాతృత్వా నికి పని చేసాడు అదేరకంగా గాంధీగారు స్వాతంత్ర్యం చేకూర్చిన తరువాత సమభావిత జీవితంకోసం, సముజ్వల భవితవ్యం సరిదిద్దడానికి అశోకుని తర్వాత ఆమె జన్మించిందా అని అనుకోవలసి యుంటుంది ఇప్పుడు ఆవిడ ఇచ్చినటువంటి 20 పాయింట్సు ప్రోగ్రాం చాలా ఉత్కృష్టమైనది. భారతదేశం బాగుపడాలనే అభిప్రాయంతో ఆమె ఈ కార్యక్రమాన్ని రూపొందించింది ప్రజలందరూ ఆమెకు తోడుగా ఉండి పని చేసినప్పుడే ఈ దేశానికి భవిష్యత్తు ఉంది. ఆంధ్రప్రజల సమైక్య తను సంరక్షించినటువంటి మన ముఖ్యమంత్రిగారు శ్రీమతి ఇందిరాగాంధీగారు ఈ ప్రోగ్రాంను ప్రకటించిన వెంటనే ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్‌ను ఏర్పాటు చేసి ప్రధానమంత్రిగారికి సంపూర్ణంగా మద్దతు యిస్తున్నామని ప్రకటించారు ఈ సంద ర్భంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని బలపరుస్తున్నాను. ఈ వేళ ఫైనాన్సు మినిస్టరుగారు ప్రవేశపెట్టిన డిమాండువల్ల సామాన్య ప్రజలకు ఎన్నో అవకాశాలు కలుగుతాయి. వాటివల్ల ఫలితాలు వస్తాయి శ్రీకాకుళం జిల్లా అన్నింటిలోను వెనుకబడి వుంది. మాకు చరిత్ర పురుషులైన ముఖ్యమంత్రిగారు, రవాణాశాఖా మాత్యులు సంకెళ్ల బ్రిడ్జి ఓపెన్ చేయడం జరిగింది 100 సంవత్సరాల నుంచి వంశ ధార ప్రాజెక్టు కావాలని అంటూవుంటే దానికి 8 కోట్ల రూపాయలు కేటాయించి అతి త్వరలో పూర్తి చేయడానికి పూనుకున్నారు మేము దానికి అభినందిస్తున్నాం. మేము 1974 నుంచి నేటివరకు జూనియర్ కాలేజీకురించి ప్రయత్నం చేయడం జరుగుతున్నది. పోస్టు-గ్రాడ్యుయేషను విషయంలో—గుంటూరులో ఒక యూని వర్శిటీ, వరంగల్‌లో ఒక యూనివర్శిటి పెడతామని అంటున్నారు కాని శ్రీకాకుళంజిల్లాలో ఒక డిగ్రీ కాలేజీకూడా లేకపోవడం, పోస్టు-గ్రాడ్యుయేషను లేకపోవడం చాలా విచారకారమైన విషయం. కాబట్టి ఆర్థిక శాఖామాత్యులు, విద్యాశాఖామాత్యులు ఆలోచించి పాలకొండలోను, ఒరిస్సాకు బోర్డరు అయిన ఇచ్ఛాపురం, పార్వతీపురంలలో డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను అలాగే పోస్టు గ్రాడ్యుయేషను కోర్సులు ఏర్పాటు చేయాలనికూడా మనవిచేస్తున్నాను. శ్రీకాకుళం జిల్లాలో సుమారు 100 మైళ్ల విస్తీర్ణంగల కోస్టల్ బెల్టు వుంది. అక్కడ 20 వేల ఫిషర్‌మెన్ ఉన్నారు. అక్కడ ఒక హాస్పిటల్‌ను ఏర్పాటు చేయమని ఎంతోకాలంనుంచి అడుగుతున్నాము. దానికి మంత్రివర్యులు అంగీకరించారు. కాబట్టి వెంటనే 30 బెడ్సు కలిగిన గవర్నమెంటు హాస్పిటలును నిర్మించాలని కోరుతూ నేను సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అధ్యక్షా, ఏ ప్రజాస్వామ్యదేశంలో అయినా ప్రజాఅవసరాలకు అనుగుణ్యంగా సప్లిమెంటరీ బడ్జెట్ ఎస్టిమేట్స్ ప్రతిపా 12-10 p m

దించటము సహజమైన విషయమే. ఎవరము అభివృద్ధిని నిరోధించేవారము కాదు. కాబట్టి అందరూ దీనిని బలపరుస్తారనే ఉద్దేశ్యము నాకు ఉంది అభివృద్ధి అతి త్వరలో సాధించటానికి అన్ని అవకాశాలు కల్పించాలని ఆర్థికమంత్రిగారిని కోరుతున్నాను. ఆరు సూత్రాల పథకం క్రింద 1975-76 సంవత్సరం పనులు, జరగవలసినటువంటి కార్యక్రమముకు ఇప్పటివరకు రాష్ట్రప్రభుత్వం ఆమోదం లభించలేదు. పైన ప్లానింగ్ కమీషన్ ఆమోదం కూడ లభించలేదు. మీరు కూడ కోస్టల్ బోర్డు అధ్యక్షులుగా ఉన్నారు. గత సంవత్సరం ప్రథమ సంవత్సరం కాబట్టి ఆలస్యం అయింది గత సంవత్సరం ప్రారంభించవలసిన కార్యక్రమాలు యీ సంవత్సరమే ఏప్రియల్ ఇవతల ప్రారంభమైనవి కాని, 1975-76 కార్యక్రమాలు పోయిన మార్చికి ముందే రాష్ట్రస్థాయిలో ఆమోదించబడి ప్రణాళిక సంఘానికి వెళ్ళి ఉంటే బాగుండేది అటువంటిది జరగలేదు కనీసం రేపు ఆగస్టు ఒకటవ తేదీ జరిగే కేబినెట్ సమావేశములో అయినా యీ మూడు బోర్డ్సు తీర్మానం చేసినటువంటివన్నీ కూడ ఆమోదించి ప్రణాళికా సంఘానికి ఇప్పటికైనా పంపిస్తే బాగుంటుంది. ఆగస్టు ఆఖరు లోపల ప్రణాళిక సంఘం ఆమోదం తెప్పించుకొని సెప్టెంబరులో యీ 1975-76 కార్యక్రమాలు ప్రారంభిస్తే బాగుంటుందని నేను కోరుతున్నాను. 1976-77 లో ప్రారంభించవలసినటువంటి కార్యక్రమాలు కూడ-వెంటనే మూడు రీజినల్ బోర్డులను కాల్ ఫర్ చేసి ప్రపోజల్స్ తీసుకొని రాష్ట్రప్రభుత్వం పంపించగలిగితే ఏప్రియల్ ఒకటి నుండి 1976-77 కార్యక్రమాలు చేపట్టటానికి అవకాశం ఉంటుంది, ఎట్లాంటి జాప్యంలేకుండా అభివృద్ధి కార్యక్రమాలు జరిగేదానికి అవకాశం ఉంటుంది అనవసరమైన జాప్యాన్ని నివారించటానికి ఆర్థికమంత్రిగారు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. సోమశిల ప్రాజెక్టుకు ఇటీవల ముఖ్యమంత్రిగారు పునాదిరాయి వేయటం జరిగింది. కాని నాన్ డెల్టా తాలూకాలకు అది విస్తరించటం జరగటంలేదు. జరిగే కార్యక్రమాలకు అవకాశం ఉండేటటువంటి ప్రతిపాదనలు ప్రభుత్వం ముందు అందరం పెట్టాము. ఇపుడు తమిళనాడు ప్రభుత్వం మద్రాసు పట్టణానికి మంచినీరు కోరుతున్నారు. దానికి మన రాష్ట్రప్రభుత్వం సూచన ప్రాయంగా ఆమోదం తెలిపినట్లుగా పత్రికలలో వచ్చింది. ఆ రాష్ట్రప్రభుత్వ అధికారులు, యీ రాష్ట్రప్రభుత్వ అధినేతలు ఇరువురు ఒక సంయుక్త సమావేశము హైదరాబాద్‌లో ఏర్పాటుచేసుకొని త్వరలోనే చర్చలు ప్రారంభం కాబోతున్నాయని తెలుస్తున్నది కృష్ణాజలాలకు సంబంధించి ట్రిబ్యునల్ ఎవార్డు వచ్చినది ఇక దానిలో మార్పు ఉండేదానికి అవకాశం లేదు. కేంద్రప్రభుత్వాన్ని ఏ రాష్ట్రప్రభుత్వమైనా క్లేరిఫికేషన్ అడగటానికి అవకాశం ఉందిగాని ట్రిబ్యునల్ ఎవార్డును మార్చమని అడిగే అధికారం ఏ రాష్ట్రప్రభుత్వానికి లేదని ఈ శాసన సభలోనే మంత్రివర్గం తరపున చెప్పటం జరిగింది. అందువల్ల మనకు వచ్చే నీరును మార్పు చేసే అధికారం లేదు కాబట్టి

12.10 p.m. మనము మనకు యిచ్చే నీరును సర్దుకొని రాయలసీమకు, నెల్లూరు జిల్లాకు యివ్వవలసిన అవసరం ఉంది. మద్రాసు పట్టణానికి మంచినీరు యివ్వటానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. ఒకప్పుడు కృష్ణా పెన్నార్ ప్రాజెక్టుతో అది పొందుపరచి ఉన్నారు. అందువల్ల మీరు మద్రాసుకు నీరు యిచ్చేటప్పుడు నెల్లూరు జిల్లాతో

ఉన్నటువంటి నాన్ డెల్టా తాలూకాలను వదలివేయకుండా దానిని జాయింటు వెంచర్ గా తీసుకొని, అక్కడ నాన్ డెల్టా తాలూకాలకు వ్యవసాయానికి నీరు యిస్తూ మద్రాసు పట్టణానికి మంచినీరు యివ్వటానికి ప్రయత్నం చేయండి అందుకు మాకు ఎటాంటి ఆక్షేపణలేదు. కేంద్రంలో సి సుబ్రమణ్యంగారు ఫైనాన్స్ మినిస్టర్ గా ఉన్నారు కాబట్టి—మద్రాసుకు నీరు యివ్వటంలో వారు కూడ సంతోషిస్తారు. జాయింట్ వెంచర్ కు కేంద్ర ప్రభుత్వం యొక్క ఆశీర్వచనం వుంటుంది కాబట్టి దీనిని తప్పకుండా వెంటనే టేకప్ చేయటానికి ఏర్పాటు చేయాలి నెల్లూరు జిల్లాలో ఉన్న నాన్ డెల్టా తాలూకాలకు ఈ ప్రాజెక్టు యొక్క ఉపయోగం విస్తరింపజేయాలని కోరుతున్నాను. మన రాష్ట్రంలో ఉన్నటువంటి పవర్ ప్రాజెక్టులు-అవి హైడల్ ప్రాజెక్టులు, థర్మల్ పవర్ స్టేషన్స్ కానివ్వండి. నాగార్జునసాగర్ కాలవలు యిరిగేషన్ ప్రాజెక్టులు కానివ్వండి—అవన్నీ కూడ కేంద్ర ప్రభుత్వం యొక్క సహాయం లేకుండా, కేవలం రాష్ట్ర ప్రభుత్వమే ప్రాకులాడి వాటి నిర్మాణం పూర్తి చేయాలంటే అది చిన్న విషయం కాదు. మనం ధాన్యం విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని, యితర రాష్ట్రాలను కూడ అదుకొంటున్నాము అంగుకు మన రాష్ట్రానికి ప్రతిఫలం ముట్టిలేరాలి మనం విదేశాలనుండి అహారధాన్యాలను దిగుమతి చేసుకొనే అవసరం లేకుండా చేయాలంటే, విదేశీ మారకద్రవ్యాన్ని సేవ్ చేసుకోవాలంటే తప్పకుండా కేంద్ర ప్రభుత్వంమీద వత్తిడిచేసి, ఒప్పించి మెప్పించి మన ప్రాజెక్టు లన్నింటికి కేంద్ర ప్రభుత్వం పెట్టుబడి పెట్టేటట్లు చేసి అతి త్వరలో మనం ఈ ప్రాజెక్టులన్నీ పూర్తి చెయవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ మనకు బొగ్గు గనులు ఉన్న ప్రాంతంలో పెట్టాలని విద్యుచ్ఛక్తి బోర్డు చైర్మన్ తాతారావుగారు, విద్యుచ్ఛక్తి మంత్రిగారు రాజారాంగారు, మంత్రివర్గం అందరు కృషిచేసినప్పటికీ-ఆ సూపర్ థర్మల్ స్టేషన్ మనకురాకుండా, తమిళనాడుకు వెళ్ళి పోయినట్లు తెలుస్తున్నది. మన పార్లమెంటు మెంబర్స్ లోపమా, లేక, రాష్ట్ర ప్రభుత్వం కృషిచేయనందువల్ల ఇది జరిగిందా అన్నది మనం ఒకసారి ఆత్మపరిశీలన చేసుకొని వెంటనే దీనికి కృషి ప్రారంభించాలని, అన్ని వనరులుఉన్న ఆంధ్రప్రదేశ్ లో బొగ్గు గనులు ఉన్న ఆంధ్రప్రదేశ్ లో-ఒక సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ కేంద్ర ప్రభుత్వ పరంగా నెలకొల్పబడేటట్లు వారిమీద వత్తిడి తీసుకురావలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను. ఎలక్ట్రిసిటీకి సంబంధించి నార్మల్ ప్రోగ్రామ్ క్రింద విద్యుచ్ఛక్తి పొందటానికి మన రాష్ట్రంలో ఒక్క కొత్త గ్రామం కూడ నోచుకోలేదు. ఒక గ్రామం కూడ నార్మల్ ప్రోగ్రామ్ క్రింద చేపట్టటంలేదు. కేవలం రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ దయాధర్మం ఉంటేనే మనకు కొత్త గ్రామాలకు మినీ క్లస్టర్ స్కీముగాని, మినీ ఫారమ్ స్కీముగాని మనం ఏర్పాటు చేయగలుగుతున్నాము. అంతేగాని నార్మల్ ప్రోగ్రామ్ క్రింద ఒక్క గ్రామానికి కూడ మనం విద్యుచ్ఛక్తి యివ్వలేకపోతున్నాము. ఈ మినీ ఫారమ్ స్కీము గాని, మినీ క్లస్టర్ స్కీముగాని కొన్ని గ్రామాలకు కలిపి తేయ్యాలంటే ఒక్క స్కీము కూడ రెమ్యూనరేషన్ కావటంలేదు. ఎందుచేతనంటే, ఎక్విప్మెంట్ మెటీరియల్ కాస్టు పెరిగిపోయింది దానిని దృష్టిలో పెట్టుకొని ఈ గ్రామాలకు

విద్యుచ్ఛక్తి విస్తరణ కార్యక్రమము ఏ రూపంలో మనం తయారుచేసి ఇవ్వాలో మనం ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను మనం ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఒకటి సృష్టించుకొన్నాము. కోస్టల్ బోర్డు ఫండ్ నుండి కాని, రాయలసీమ డెవలప్‌మెంట్ బోర్డు ఫండు నుండి కాని, తెలంగాణా బోర్డు ఫండు నుండి కాని కేటాయించే డబ్బుతో ఇప్పటికీ — ఆ యిండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వారు ఒకచోటనైనా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ కల్పించలేదని నేను ఆరోపణ చేస్తున్నాను. ఆ ఫండ్సు డెడ్ కేపిటల్‌గా పడిపోయాయి. మనం యిచ్చే ఫండ్సు వినియోగించకుండా, కేవలం లాండు ఎక్విజిషన్ స్థాయిలో ప్రతిదీ నిల్చిపోయి ఉంది. ఉదాహరణకు రెండు చెబుతాను. గూడూరులో ఒకటి, తడలో ఒకటి కోస్టల్ డెవలప్‌మెంటు బోర్డ్ ఫండ్సు ఎలాట్ చేసింది ప్లానింగు కమీషన్ క్లియరెన్స్ యిచ్చింది. ఒక సంవత్సరం అయినా కూడా యింతవరకు అక్కడ పునాది వేయటానికి మేము నోచుకోలేదు యీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌ను ముందుకు నడిపించే బాధ్యత యీ ప్రభుత్వం తీసుకోవాలని కోరుతున్నాను. రోడ్సు అండ్ బిల్డింగ్సు శాఖకు సంబంధించి- 8 లక్షల రూపాయల ఎస్టిమేట్, 100 గ్రామాలకు సంబంధించిన ఒక బ్రిడ్జి. వర్షాకాలంలో ఆ బ్రిడ్జిదాటి 100 గ్రామాలకు పడవలో పోవలసిన దుస్థితిలో ఉంది గూడూరు—దుగిరాజపట్నం రోడ్‌లో 18/4 కిలోమీటర్‌లో ఒక బ్రిడ్జి నిర్మించటానికి రోడ్స్ అండ్ బిల్డింగ్సు శాఖ వారు ఫైనాన్స్ కంకరెన్స్‌కొరకు—8 లక్షల రూ.ల కొరకు ఎస్టిమేట్ పంపించారు. రంగారెడ్డిగారు ఆ ఎస్టిమేట్ తెప్పించుకొని దానికి ఫైనాన్స్ కంకరెన్స్ ఇవ్వాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను,

శ్రీ కె. రంగదాస్ :—అధ్యక్షా, సప్లిమెంటరీ ఎస్టిమేట్స్ బడ్జెట్ 42 కోట్లకు మించింది ఈరోజు మనముందు ఫైనాన్స్ మినిస్టర్ గారు వుంచారు. దాంట్లో ఒక పద్దు టెక్స్‌టయిల్ కార్పొరేషన్ కొరకు-అని ఒక కోటి 45 లక్షల రూ.లు ప్రభుత్వం గ్రాంట్ చేసి-ఆ కార్పొరేషన్‌కు యిచ్చినటువంటిది యిందులోచేర్చారు. అసలు దీనిని ఒక పాలసీ మేటర్‌గా తీసుకొని యాన్యువల్ బడ్జెట్‌లో చేర్చి-దాని యొక్క ఉద్దేశం ఏమిటో చెప్పవలసి ఉండెను. అట్లాంటిది ఏమీ చెప్పకుండా మే, జూన్ నెలలలో వారు దీనికొరకు కేటాయించిన రెండు పద్దులకు కలిపి ఒక కోటి 45 లక్షల రూపాయలు ఇందులో చూపించారు. సివిల్ ఏవియేషన్‌కు సంబంధించిన ఫ్లయింగ్ క్లబ్‌కు ఒక లక్ష 27 వేల రూపాయలు ప్రభుత్వం ఏదో సబ్సిడీ ఇస్తున్నదట. యిది సెంట్రల్ గవర్నమెంట్‌కు సంబంధించిన వ్యవహారము. అది కార్పొరేషన్‌గా ఉన్నదా, సెంట్రల్ గవర్నమెంటుకు సంబంధించి ఉన్నదా? ఈ సివిల్ ఏవియేషన్ క్లబ్ కొరకు మన స్టేట్ ఫండు నుండి లక్షా 27 వేల రూపాయలు ఎందుకు యివ్వవలసి వచ్చినదో నాకు అర్థం కావటంలేదు. ఈ పద్దులలో పవర్ కొరకు 18 కోట్ల రూపాయలు కేటాయించటం జరిగింది. నిజంగా పవరు మనకు చాలా అవసరమే. పవరు కొరకు మనం ఎంత వెచ్చించినా మన రాష్ట్రానికి లాభమే నని అనుకొనేవారిలో నేను ఒకడిని. కాని దురదృష్టవశాత్తు ఎలక్ట్రిసిటీ బోర్డులో వున్న అధికారులు సక్రమంగా ఈ డబ్బును వినియోగించటంలేదని చెప్పకతప్పదు. ఈ మధ్యనే 6 పాయింట్ ఫార్ములాకు సంబంధించిన బడ్జెట్‌ను వివిధ శాఖలకు

కేటాయించవలసిన సందర్భంలో మా జిల్లాకు సంబంధించిన డబ్బులో మేము అత్యధికంగా ఈ ఎలక్ట్రిసిటీకి యివ్వాలని ప్రయత్నంచేసి-ఇస్తామంటే-చీఫ్ ఇంజనీర్ గారు "మెటీరియల్ లభించదు; మీరు డబ్బు యివ్వవద్దు, మీరు డబ్బుఇచ్చినా పనిచేసె పరిస్థితిలో మేము లేము" అన్నారు. యితర రాష్ట్రాలలో ఆ శాఖ క్రింద కోటాను కోట్ల రూపాయలు ఖర్చుపెడుతూ మంచి అభివృద్ధి సాధిస్తుంటే—ఇక్కడ అధికారులు కోరకుండానే మేము ఎక్కువ డబ్బు ఇస్తామని చెప్పే కమిటీలు ఉన్నప్పటికీ, ఆ డబ్బు తీసుకొని ఖర్చుపెట్టే పరిస్థితిలో అధికారులులేరు. తెలంగాణా రీజినల్ కమిటీ కొన్ని కోట్ల రూపాయలు ఆయా గ్రామాలలో ఎలక్ట్రిఫై చేయటానికి వారి ఎస్టిమేట్సు ప్రకారమే డబ్బు ఇస్తే ఆ డబ్బు అప్పుడు ఉపయోగించకుండా, ఆ డబ్బుతో మెటీరియలు కొనకుండా వారి యిష్టంవచ్చిన యితర కార్యక్రమాలకు వాడుకొని ఆ గ్రామాలకు విద్యుచ్ఛక్తి లేకుండా చేశారు. ఇపుడు రివైజ్డు ఎస్టిమేట్ చేశాము, చాలా డబ్బు పెరిగిపోయింది, కాబట్టి మేము చేయలేము అంటున్నారు. ఆ పరిస్థితిలో గౌరవనీయులైన విద్యుచ్ఛక్తి శాఖామాత్యులగారిని విచారించిన సందర్భంలో అది ఎక్కువ అయినా సరే మేము భరించి చేయిస్తామని వాగ్దానం చేశారు 12-20 p.m కనీసం వారి రిజీమ్‌లో అవుతుందని విశ్వాసం ఉన్నది తప్ప నిజంగా అవుతాయో కావో భగవంతుడికి ఎఱుక. ఈ విధంగా డిపార్టుమెంట్ కోటాను కోట్ల రూపాయలు తీసుకొని ఖర్చుపెట్టవలసినవాటికి పెట్టక తమ యిష్టం వచ్చిన వాటికి ఖర్చుపెడుతూ, వాటిని కుంటుపడేటట్లుచేస్తే దీనిని ప్రజలు ఎట్లా సహించాలో తామే ఆలోచించాలి పబ్లిక్‌హెల్తు గురించి చెప్పాలంటే మంత్రిగారు లేరు యిక్కడ. దోమలు వారి వీనులకు విందుగా ఆనందభైరవి మొదలయినవి కాకుండా ముఖారి రాగంలో అలాపిస్తున్నవి. ఇది పట్టణాలలోనే కాకుండా పల్లెలలో కూడ విపరీతంగా దోమల బాధ ఎక్కువ అయింది 80 లక్షల రూపాయలు ఖర్చు పెట్టి దోమలను సంహారించాలనుకుంటే ఏదో ఒకరోజు స్ప్రే చేస్తే రెండోరోజు అదేవిధంగా ఉంటున్నాయి. 80 లక్షల రూపాయలు ఖర్చుపెట్టడం కొరకు ఈ డిపార్టుమెంట్ పూనుకొని యున్నది గాని ఎంతవరకు ఫలితం వస్తున్నది, చేసేది సమగ్రంగా చేస్తున్నారా లేదా అని చూడడంలేదు. లెజిస్లేటర్స్ క్వార్టర్సులో దిగినప్పుడు ఒకరోజు బాగా వానన ఉంటుంది కాని మరురోజు లేకుండా పోతుంది. ఈ శాఖలో కోటానుకోట్ల రూపాయలు ఈ విధంగా తగలేస్తూ పనికి మాలిన పనిచేస్తూ ఉంటే యిది ప్రభుత్వం యొక్క క్లీన్ అడ్మినిస్ట్రేషన్ అని ఎట్లా అనుకోవాలి? ఎంత గుడ్డివాడు అయినా, చెవిటివాడు అయినా ఎట్లా అను కుంటాడు, ఎట్లా స్తోత్రం చేస్తున్నాడు? ఇట్లాంటి పనులుచేస్తూ ఉంటే ప్రభుత్వము తన బాధ్యతను సక్రమంగా గుర్తించి పని చేస్తున్నదని ఎట్లా అనుకోవాలి. కోటానుకోట్ల రూపాయలు వెచ్చిస్తున్నది. ప్రజల బాగోగులకు ఖర్చుపెడుతున్నామని చెపుతున్నది ఈరోజు ఈ ఎమర్జెన్సీని ఉపయోగించుకొని ఈ శాఖను సంస్కరించండి

ఫారెస్ట్ వ్యవహారాలకు సంబంధించి మంత్రిగారు యిక్కడే ఉన్నారు. శాసన సభ్యులు ఫారెస్ట్ వ్యవహారాలలో జరుగుతున్న లోటుపాట్ల గురించి ఎన్ని

విధాల చెప్పినా, వ్రాసి యిచ్చినా, నేను స్వంతంగా ఫలానా డివిజన్‌లో ఏ విధంగా జరిగింది, లక్షల రూపాయల డిస్ట్రిక్షన్ ఉన్నది, దానిని విచారించాలి, నేను ప్రూఫ్ చేస్తాను అని వ్రాశాను. 5, 6 మాసాలుగా వ్రాస్తున్నా వారు గాని డిపార్టుమెంట్ గాని ఖాతరు చేయడంలేదు 15 రోజుల లోపల చర్యలు తీసుకోవాలి, రిపోర్టు యివ్వాలి అని వ్రాస్తే 5 మాసాలు అయినా ఖాతరుచేయడము లేదు. శాసనసభ్యుడు ఖచ్చితంగా ప్రూఫ్ చేస్తాను అని వచ్చినప్పటికి ప్రభుత్వము ఏమాత్రం లక్ష్యంచేయడం లేదంటే ఎవరు చెపితే ప్రభుత్వం వింటుందో నాకు అర్థంకావేదు. ప్రజల ప్రాపర్టీ. దానికి నష్టం కలుగుతున్నప్పుడు ఎవరు చెప్పాలి ఎవరు చెపితే వారి చెవిలో దూరుతుంది అని అడుగుతున్నాను అగ్రికల్చరల్ వ్యవహారాలకు రూ. 5 కోట్ల 87 లక్షలు కేటాయించారు. ఈమధ్య ఢిల్లీ నుంచి ఒక వార్త విన్నాము రేట్స్ తగ్గినట్లు. యూరియా రూ 7-50 పైసలు తగ్గినట్లు ఉంటుంది ఆ తగ్గుదల మనదగ్గరలేదు. ఉన్న స్టాక్స్ అదే రేటుకు ఇస్తాము, వచ్చే స్టాక్స్‌కు తక్కువ రేట్‌కు యిస్తాము అంటున్నారు ఇప్పుడున్న స్టాక్స్ ఈ సంవత్సరం ఖర్చు కాగా మిగులుతుంది. ప్రచారం కోసం చెప్పిన మాటలా? మీ అధికారులు మీ మాటమ ఖాతరు చేయకుండా అదే రేట్స్‌కు యిస్తున్నారు ఆ రకంగా ఢిల్లీ నుంచి ప్రకటించిన తరువాత యిక్కడ చొక్కారావుగారు ప్రకటించిన తరువాత మూడు రోజుల తరువాత నేను స్వంతంగా ఫర్టిలైజర్ తీసుకొన్నాను. దాని రసీదు నా దగ్గరయున్నది ప్రజలకు తక్కువకు యిస్తున్నారు. సబ్సిడి ప్రభుత్వం భరిస్తున్నది అని చెప్పడం తప్ప రైతులకు అందడంలేదు. అధికారము ఉన్నదని, ఎవరైనా తెలిసో, తెలియకో లెవి యివ్వకపోయినట్లయితే జైలుపాలు చేసిన పరిస్థితి యున్నది. ఫర్టిలైజరు చౌక ధరకు యివ్వకపోయినా, ప్రకటించిన రేట్స్‌కు యిప్పించలేకపోతే ఈ ప్రభుత్వం గురించి ఏమీ అనాలో నాకు తెలియదు ఇరిగేషన్ గురించి 18 కోట్ల రూపాయలు యిందులో కేటాయించారు. సంతోషమే. కాని కొందరు ఎక్జిక్యూటివ్ యింజనీర్స్ ఉన్నారు. వారు మీరు కేటాయించే డబ్బులో మళ్ళీ సంవత్సరానికి 50 పర్సెంట్ కూడా ఖర్చు చేయకుండా సరెండర్ చేస్తున్నారు. ఇలాంటి ఎక్జిక్యూటివ్ యింజనీర్స్‌ను పెట్టి బాక్‌వర్డు ఏరియాస్‌లో ప్రజలను ఎందుకు బాధిస్తున్నారు? వారిని హెడ్ ఆఫీసులో పెట్టి మంచివాళ్ళను పంపించవలసిందని మొర పెట్టుకొన్నా వారు అమయాయులు చెపితే అక్కడనే వారిని ఉంచుతున్నారు. సంవత్సరానికి ఒక్కొక్క డివిజన్ నుంచి బాక్‌వర్డ్ ఏరియా నుంచి, 12, 14 లక్షల రూపాయలు సరెండర్ అవుతూ ఉంటే ఎందుకు చర్య తీసుకోలేదో అర్థం చేసుకోలేకపోతున్నాము. లంచగొండి విధానం గురించి ఎన్నోసార్లు ఎన్నో అనుకొన్నాము ప్రత్యేకించి చెక్‌పోస్ట్స్ దగ్గర జరుగుతున్న వ్యవహారం అనేక పర్యాయములు మంత్రులకు విన్నవించడం జరిగింది ఈ ఎమర్జెన్సీ పురస్కరించుకొని వాటిని సక్రమంగా అరికడతారని. మీరు అంటున్న క్లీన్ అడ్మినిస్ట్రేషన్ ఈ ఎమర్జెన్సీని పురస్కరించుకొని 50 పర్సెంట్ అయినా స్థాపించగలుగుతారని ఆశిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. దామోదరరావు (బుగ్గారం):— అధ్యక్షా, ఈ సందర్భంలో ప్రభుత్వానికి ఒక విషయం మనవి చేయదలచుకొన్నాను. ఇందిరాగాంధీగారు

ఈ దేశ సౌభాగ్యం కొరకు 20 సూత్రాలను ఫ్రేమ్ చేశారు కాని రైతుల గురించి యింకొక సూత్రం ఏర్పాటు చేసి 21 సూత్రం ప్రవేశపెట్టవలసింది రైతుల పరిస్థితి ఎట్లా యున్నది అంటే—వారు పండించే పంటకు అమ్ముకొనే ధరకు ఎలాంటి పోలికలు లేని పరిస్థితి యున్నది. ప్రభుత్వం ఏ మాత్రం కూడ దానిని గుర్తించడం లేదు ధరలు దిగిపోయినాయి అంటున్నారు అది ఎక్కడ దిగింది అంటే—హోల్ సేల్‌లో మాత్రమే దిగింది. రైతులు అమ్ముకొనే వారికి ధర రావడం లేదు రిటెయిల్ ప్రైస్‌లో కన్‌స్యూమర్‌కు దొరుకుతుందా అంటే పూర్వం ధర కంటె ఏ మాత్రం తగ్గడం లేదు ఇది ఎవరి జేబులోకి పోతున్నది అర్థం కావడం లేదు. మక్కలు 100 రూపాయలు క్వింటాల్ హోల్ సేల్‌లో దొరుకుతోంది కన్‌స్యూమర్‌కు రు. లు 150 పైసలకు దొరుకుతున్నది. 50 రూపాయలు ఎవరి చేతిలోకి పోయినట్లు, ఎవరు తిన్నట్లు? అది ప్రభుత్వం గుర్తించిందా లేదా? రైతులకు దొరికే పరిస్థితి తప్పితే, వాస్తవంగా ధరలో ఎరువులు, డీసెల్ ఆయిల్ మొదలైన వాటి విషయంలో రైతుకు ఎలాంటి గిట్టుబాటు లేని పరిస్థితి యున్నది ప్రభుత్వం దానిని విచారించి సైంటిఫిక్ బేసిస్ మీద ప్రైస్ ఫిక్సేషన్ చేయాలి డిస్ట్రిక్ట్ ఒక యూనిట్‌గా తీసుకొని, ప్రైస్ ఫిక్సేషన్ ప్లాన్ తీసుకొని చేయండి గాని ఏదో అడ్డగోలుగా ఏ ఒక్కరిదో బేసిస్‌గా తీసుకొని నిర్ణయం చేసి రైతులపై రుద్దడం న్యాయం కాదని మనవి చేస్తున్నాను

అధ్యక్షా, ఇంక ఎలక్ట్రిసిటీ విషయమున్నది అగ్రికల్చర్‌కు వుపయోగించేది చిత్తూరు తరువాత కరీంనగర్ డిస్ట్రిక్టు కరీంనగర్ డిస్ట్రిక్టు గురించి మేమొకసారి రిప్రజెంట్ చేశాము. అక్కడ దినం రెండు మూడు గంటలు కూడా రావడం లేదు ఒక్కొక్క రోజు అసలే రావడం లేదు రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు, బాధపడుతున్నారు వారి సర్వస్వం నష్టపడే పరిస్థితి వుంది. దానిపైన చర్యలు తీసుకోవాలి 12-30 p.m

మావద్ద పోచంపాడు ప్రాజెక్టు నడుస్తున్నది దాని పరిస్థితి ఎట్లా వున్నదంటే అక్కడొక టన్నెల్ వుంది అక్కడ ఆ ఏరియాకంతా ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంది 76 లో యిస్తామన్నారు కాని, అక్కడొక డీప్ కట్ మూలంగా పని కుంటుపడే పరిస్థితి వుంది. ఈ పరిస్థితి గురించి ప్రభుత్వానికి చెబితే రివైజ్డ్ ఎస్టిమేట్ వేసి లెట్ ఔట్ చేస్తామన్నారు. కాని ఇంతవరకు రివైజ్డ్ ఎస్టిమేట్ అయి, అక్కడ పని మొదలు పెట్టలేదు అది రాకపోతే, ఇంకొక సంవత్సరం వెనుకబడే ప్రమాదం వుంది ఇప్పుడయినా ప్రభుత్వం అతిత్వరగా రివైజ్డ్ ఎస్టిమేట్ వేసి, ఆ పని లెటవుట్ చేయించాలని మనవి జేస్తున్నాను

ఇంక, యీ ఫీల్డు చానెల్స్ టెయిలెండ్ వరకూ తీసుకుపోకుండా వన్ ఫోర్త్ ఆఫ్ ది ఫీల్డ్ ఛానెల్ చేసి, మిగతాది ప్రజలే చేసుకోవాలి అంటే లోకల్ పొలిటిక్స్‌వలన పూర్తి డెవలప్‌మెంట్ కాకుండా వుంది కాబట్టి టెయిలెండ్ వరకూ ప్రభుత్వమే ఫీల్డు చానెల్ చెయ్యాలని మనవి జేస్తున్నాను.

అధ్యక్షా, ఇవాళ ప్రభుత్వం కులవ్యవస్థను రూపుమాపాలని, అంటరాని తనాన్ని పారద్రోలాలని అంటున్నది. అందుకు ప్రయత్నిస్తున్నామంటున్నారు కాని హరిజనుల ఇళ్ల స్థలాల విషయమే తీసుకుంటే—యీ కులవ్యవస్థను, అంటరాని తనాన్ని పరోక్షంగా మీరే ప్రోత్సహిస్తున్నారనిపిస్తుంది దీనికొక సొల్యూషన్ వుంది. ఇప్పుడు ఇళ్లు లేనివారు అనేకమంది వున్నారు షెడ్యూల్డు కాస్టులోగాని ట్రైబ్సులోగాని, బాక్‌వర్డ్ క్లాసెస్‌లోగాని, ఎకనమికల్లీ బాక్‌వర్డ్ క్లాసెస్‌లోగాని అనేకమంది ఇళ్లులేని వారున్నారు వారందరికి కలిపి ఇళ్లు కడితే అంటరాని తనం పోవడానికి అవకాశం ఉంటుంది ఆ విధంగా చేయాలని మనవిజేస్తున్నాను

ఇంక, కమర్షియల్ బ్యాంక్సు నేషనలైజ్ చేశారు, సంతోషం, కానీ, అవి ప్రజలకు ఎంతవరకు రుణాలు యిస్తున్నావో ప్రజలకు ఎంతవరకు వుపయోగకరంగా వున్నవో ప్రభుత్వం ఒక్కసారయినా విచారించిందా ? అని నేను అడుగుతున్నాను ఇవి ప్రజలకు ఎంతవరకు అందుబాటులో వున్నాయో గమనిస్తే పరిస్థితి ఎంత ఘోరంగా వుందో తెలుస్తుంది. టౌన్స్‌లో ఏవో ఒకటి రెండు రిణాలు, అప్పులు యివ్వడం తప్ప రూరల్ ఏరియాస్‌లో—గ్రామాలలో ఎవరికి యివి అందుబాటులో లేవు అందువలన వీటిని పల్లెల దిక్కుకు మళ్ళించాలని ప్రభుత్వానికి మనవిజేస్తున్నాను

మీరు ఎమర్జెన్సీ తెచ్చారు, సంతోషం ఎమర్జెన్సీ రాజకీయ నాయకులను అణచి వెయ్యడానికా ? లేక, ప్రజలకు వున్న ఇబ్బందులను దూరం చేయడానికా? ప్రజల ఇబ్బందులకు కారకులయిన వారిని, ప్రజల జీవితాన్ని స్థంభింపజేస్తున్న వారిని పట్టుకోవడానికా ? ఎందుకు మీరు ఎమర్జెన్సీ తీసుకువస్తున్నారు ? ప్రత్యక్షంగా మీకు బ్లాక్ మార్కెటీర్స్, బ్లాక్ మనీడ్ కనిపించవచ్చు కాని, పరోక్షంగా ఎంకరేజ్ చేస్తున్న ప్రభుత్వ యంత్రాంగంలో పలుకుబడి వున్న నానఫిషియల్స్, కరప్టు అఫిషియల్స్ వున్నారు వీరిని మరచిపోకూడదు మీ వద్ద ఆర్ ఎస్ ఎస్ లో మెంబరు అయితే వారి లిస్టు, రికార్డు మీ వద్ద వుంది. కోట్లాది ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న, ప్రభుత్వ యంత్రాంగంలో వున్న కీలక పాత్రలు వహిస్తున్న ప్రభుత్వోద్యోగుల లిస్టు మీవద్ద లేదా ? దేశం కొరకు మేము బ్రతుకుతున్నాం అని గొప్పలు చెప్పుకుంటూ డబ్బులు గడించే నానఫిషియల్స్ లిస్టు మీ వద్ద లేదా ? అని నేనడుగుతున్నాను. వారిని పట్టండి ఇకనయినా మీరు మంచి ఎడ్మినిస్ట్రేషన్‌ను, జాతిని సృష్టించండి 'దేఖా దేఖీ చల్లా పూకీ' అన్నట్లు—వకరు కష్టపడకుండా, నీతి నిజాయితీ లేకుండా, కరప్టు అయి డబ్బు సంపాదించి విలాసాలతో వినోదాలతో జీవితాన్ని అనుభవిస్తున్నారు మరొకరు, నీతి నిజాయితీలతో పని చేస్తున్నవారు జీవించలేక బాధపడుతున్నారు కరప్టు అయిన వారు శిక్షింపబడకుండా వున్నందువలన, వారే ఎక్కువ అయిపోతున్నందు వలన మంచి వారు కూడా మనలేని పరిస్థితి వస్తుంది మనం సరిగా చేసినా ప్రయోజనమేమున్నది వారుచక్కగా అనుభవిస్తున్నారు అనుకునే పరిస్థితి వస్తుంది. అందువలన ఎమర్జెన్సీ పుణ్యమా అని అయినా కొందరు నానఫిషియల్సును, కరప్టు అఫిషియల్సును రూపుమాపండి. ఆ ప్రయత్నం చేయండి. అప్పుడే దేశం సౌభాగ్యవంతం అవుతుంది. మీరు ఏమి చేస్తారో మేము చూస్తాం. దేశ

సౌభాగ్యానికే యీ ఎమర్జెన్సీ తీసుకువచ్చారా, లేదా అనేది, లేక తమ పదవులు కాపాడుకోవడం కొరకే తెచ్చారా అనేది నిరూపించుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నదని మనవి జేస్తున్నాను

శ్రీ పి జనార్ధనరెడ్డి (కమలాపూర్) —అధ్యక్ష మహాశయా, ఈ దినం ఎమర్జెన్సీ బిల్లు పాస్ అయిన తరువాత—సప్లిమెంటరీ బడ్జెట్ ఆమోదం గురించి యిక్కడ కూర్చున్నాం ఎమర్జెన్సీ ఎందుకు తెచ్చారండి? మా ఓంకార్ వుంటే చెప్పేవాడు. ఎమర్జెన్సీ ఎందుకు తెచ్చారు? తాడిచెట్టు ఎందుకు ఎక్కావు అంటే దూడ గడ్డికి అన్నట్లు-ఎమర్జెన్సీ ఎందుకు తెచ్చారు అంటే 20 పాయింట్-ఫార్ములా కొరకు, 20 పాయింట్ ఫార్ములా ఏమిటి అంటే—దేశాన్ని సుభిక్షం చేస్తాం, ఒక్కడు కూడా బీదవాడు వుండకుండా, అందరికీ బిల్డింగ్సు కట్టేద్దామని, యీ 20 పాయింట్ ఫార్ములా మొన్న వాసుదేవరావుగారు వచ్చారు మా వద్దకు, ఎపెక్సు బ్యాంక్స్ చైర్మన్, వారు సభలో మాట్లాడుతూ—యీ ఎమర్జెన్సీ రాకముందు ఇందిరాగాంధీగారు గ్రామాలలో ఎవరయినా అప్పులు తీసుకుంటే తిరిగి తీర్చవలసిన అవసరం లేదు, కోర్టుకుపోయే అధికారం అప్పులు యిచ్చిన ఆయనకు లేదు అన్నారు-అందుకు ప్రజలు—మేమంతా సంతోషించాము, ఈ కోఆపరేటివ్ బ్యాంక్సులో తీసుకున్న అప్పులు గాని, యీ తహసిల్, గవర్నమెంటు అప్పులుగాని, ఈ బ్యాంక్స్ అప్పులుగాని, రైతులపై ఎన్నో సంవత్సరాలుగా వున్నాయి. రిజర్వు బ్యాంకు లిస్టు ప్రకారం నూటికి 63 మంది అప్పులతో సతమతమవుతూ బాధపడుతున్న దేశం మనది అని రిజర్వుబ్యాంకు వారు రిపోర్టులో పబ్లిష్ చేశారు ఆ నూటికి 63 పర్సెంట్ మంది సంతోషపడ్డాము కాని, తీరా అది చదివితే, ఒక్క ప్రైవేటువారివద్దతీసు కున్న అప్పులను మాత్రమే మీరు ఎగగొట్టవచ్చు అని ఇందిరాగాంధీగారు చెప్పారు చాలా సంతోషం. ఎందుకంటే—నిన్న వెంగళరావుగారు కూడా చెప్పారు మేము యిచ్చే అప్పులు నూటికి 18 నుంచి 20 పర్సెంట్ దాకా మాత్రమే ప్రజల సౌకర్యం కొరకు ప్రభుత్వం అప్పులు పనికి వస్తున్నవి. తక్కిన నూటికి 80 మందికి గవర్న మెంటు అప్పులు దొరకడం లేదు. వాస్తవమే కాని యీ గవర్నమెంటు అప్పులు, యీ ఇందిరాగాంధి అప్పులు ఎగగొట్టడం 80 మందికి సౌకర్యం లేకుండా చేయడం తప్ప వేరే ఏమీలేదు ఇట్లా మనం రాజ్యం చేస్తున్నాం గ్రామాలలో ఎవరయినా, ఏ కులం వాడయినా, కొంత ద్రవ్యం వున్నవాడు అప్పులు ఇవ్వడం, వడ్డు యివ్వడం జరుగుతున్నది ఇప్పుడు మొత్తం గ్రామ వ్యవస్థను, దారుణంగా నాశనం చేయడానికి యీ ప్రభుత్వం పూనుకున్నది

అధ్యక్షా, ఇప్పుడున్నది ఒకటే పార్టీ ప్రభుత్వం పరిపాలిస్తున్నదనడంలో తప్పేమీలేదు అది నూటికి నూరుపాళ్ళు సత్యమైన విషయం. అటువంటి పార్టీ చైర్మన్ బారువాగారు—వారికి కొందరు ఎమర్జెన్సీకి పూర్వం బఫూన్ బారువా అనేవారు, వారు ప్రాపర్టీలెస్ డెమొక్రసీ అంటున్నారు. దాని నిర్వచనం ఏ గ్రంథంలోనూ దొరకదు, డెమొక్రసీ ప్రాపర్టీలెస్ బారువాగారి ఖర్చు, ఇందిరాగాంధీ గారి ఖర్చు—మేమంతా పేపర్సు చదువుతూ వుంటాము-ఢిల్లీలోకూడా అనుకుంటూవుంటారు, ఆ జడ వెయ్యడానికి, కొప్పుచుట్టడానికి, అల్హాబాద్

కోర్టులో వచ్చింది-40 వేలు ఖర్చు, కొప్పుతిప్పడానికి, నూనె పెట్టడానికి......

(Interruption)

Smt. Sarojini Pulla Reddy :—Sir, no, no.

Sri Janardhan Reddy :—This fact, I will prove.

(Interruptions)

I have got my right. I am speaking on the economic front, Sir.

12-40 p m కుమారి ఎం కమలమ్మ (న్యాశికల్) అది మాట్లాడడం తప్పు....

శ్రీ పి. జనార్దనరెడ్డి :—తప్పు కాదు ఇది అలహాబాదు హైకోర్టులో వచ్చింది నేను ప్రూవ్ చేయగలను......

శ్రీమతి జె ఈశ్వరీబాయి :—కోర్టులో వచ్చింది వీరు చెబుతున్నారు కానీ, ఊహించుకొని చెప్పడం లేదు

శ్రీ పి. జనార్దనరెడ్డి :—శారు వాగారు చెప్పినవి నీతి నిజాయితీ లేనివి. ప్రాపర్టీలెస్ డెమొక్రసీ అని యీ స్లోగన్ను ప్రజలను మభ్యపెట్టలేవు 25 సంవత్సరాల తరువాత-సోషలిజం అని ఒకసారి-ఆమె తండ్రి సోషలిస్టిక్ పాట్రన్ ఆఫ్ సొసైటీ అనీ, యీమె పూర్తిగా ప్రాపర్టీలెస్. ఇప్పుడు క్రొత్తగా వస్తున్న క్లాసు-న్యూక్లాస్ వస్తున్నదని నేనొక పుస్తకంలో చదవడం జరిగింది. ప్రాపర్టీ అనేదాని డిఫినిషనే మారిపోతుంది అందులో, ఎట్లా అంటే-బ్రహ్మానందరెడ్డిగారికి సన్మానసభ పెట్టారు. అందులో పి. వి నరసింహారావుగారు తుణంగా చెప్పారు. ఆయన చాలా తెలివిగల మనిషి. వారు సభలో మాట్లాడుతూ ఆయురారోగ్య, ఐశ్వర్యం కలగాలి, ఇంకా కలగాలి అన్నారు. ఆయురారోగ్య, ఐశ్వర్యం, అర్థం-అన్నీ అందులోనే వున్నాయి-వారికి వచ్చిన అవకాశంలోనే, ఆ సీటులోనే అన్నీ ఉన్నాయి. ఎప్పుడూ సీటు లభిస్తూ ఉండాలి, మంత్రి పదవులు లభిస్తూవుండాలి అంటే సరిపోతుంది-ఆయురారోగ్యం, ఐశ్వర్యం అన్ని ఆ ఒక్క సీటులోనే వస్తాయి. ఆ సీటు అనేదే ఇప్పుడు ప్రాపర్టీగా వచ్చింది, ఇంక వేరే క్రొత్తగా ప్రాపర్టీ అవసరంలేదు నాకొడుకులను, నన్ను యిట్లాగే 30-40 ఏండ్లు ఎం ఎల్ ఏలుగా చేస్తేచాలు, ఇంట్లో వేరే ప్రాపర్టీ అవసరం లేదు అని అర్థం ఇటువంటి ఒక క్రొత్త క్లాసు క్రొత్తగా అవతరించింది. ఇందిరా గాంధిగారు ప్రాపర్టీ అవసరం లేదు అంటారు కుష్టురోగులు, బిచ్చగాళ్లు-వీరంతా తిరుగుతున్నారు, వీరికోసం ప్రభుత్వం ఏమీ చేయడంలేదు. ప్రాపరిటీ లెస్ డెమొక్రసీ అని మాత్రం అనేశారు దానితో సమస్య తీరుతుందా ? తీరదు. ఈ క్రొత్త క్లాసు వారికి ప్రాపరిటీ అవసరం లేదు. వీరు ఉండేది ఎయిర్ కండిషన్డు ఇళ్లలో, ప్రయాణాలు చేసేది విమానాలలో, కొడుకులు ఏ యూరోపులోనో ఉంటూవుంటారు. ప్రధానమంత్రి పదవి, మంత్రి పదవి, కాంగ్రెసు ప్రసిడెంటు పదవి వంటివి వుంటే చాలదా? ఇంకా వేరే ప్రాపర్టీ ఎందుకు? పదవులుంటే ఎప్పటికికూడ అదేచాలు.ఇప్పుడు దానికోసమే స్ట్రగుల్ వచ్చింది కాబట్టి యీ 20 పాయింట్ ఫార్ములా వచ్చింది. మేము, మా కోడళ్లు, కొడుకులు ఎప్పటికీ యిట్లాగే వుండాలి అనేదానికి ఒప్పుకుంటారా, ఒప్పుకోరా ? ఒప్పుకోకపోతే పార్టీలెస్, అంతే. దీనికి ఏమంటారు ? 20 పాయింట్ ఫార్ములా సరిపోతుందా ? ఇందులో ఏమి వున్నది ? ఇందులో నీతి,

నిజాయితీ లేదు కదా 20 పాయింట్ ఫార్ములా అమలుచేయడానికి—ఇంత వరకూ ఏ యిన్‌స్ట్రుమెంటు వున్నదో అందులో మార్పు వచ్చిందా అని నేను ఇందిరా గాంధిని అడుగుతున్నాను. ఇక్కడ మా సోదరులను కూడ అడుగుతున్నాను అందులో మార్పు రానిది యీ 20—పాయింటు ఫార్ములా ఎవరు అమలు చేయాలి? 25 ఏండ్లుగా రాజ్యం చేసినది వారేకదా వారు అమలు చేయరు. ఇప్పుడు క్రొత్తగా ఏదో అమలు చేస్తామంటే నమ్మేది ఎవరు? అమలు చేసే శక్తులు మారినాయా లేదా అనేది చూడాలి. ఇక్కడ సోషలిస్టు కేడరు లేదు దీనిని అమలు చేయడానికి సోషలిస్టు దేశాలనుంచి కేడరు తెస్తే తప్ప ఇక్కడ వీరు మాత్రం అమలు చేయరని గత 25 సంవత్సరాల నుంచి మనకు తెలిసిపోయింది. ఇంప్లిమెంటు చేసే శక్తులు ఇక్కడ లేవు 25 ఏళ్ళ అనుభవం చూచాము, ఇందిరా గాంధి మీద ప్రజలకు నమ్మకం లేదు క్రెడిబిలిటీ గాప్ గాప్ స్పష్టంగా గుజరాతు ఎన్నికలలో వచ్చేసింది. అది సత్యం ఇంటలెక్చువల్స్ అంతా ఒప్పుకొంటున్నారు కానీ అఫిషియల్ కేడరు వున్నదా లేదా? లేదు కనుక ఏ ఫార్ములా పెట్టినా—సోషలిస్టు ఎక్స్‌పర్ట్సు వుంటే వారిని తెప్పించుకొని యింప్లిమంటు చేస్తే—అప్పుడు పాసిబిలిటీ వుంటే వుండవచ్చు అది కూడా చెప్పలేము.

స్టేటులో క్రొత్తగా ఒక ఎస్ ఎ ఎస్. కేడరు నిర్మాణం అయింది ఐ.ఎ.ఎస్ కు కౌంటరుగా దీనిని తెచ్చారు అందులో కొన్ని కమ్యూనిటీలు—హరిజనులు లేరనీ, గిరిజనులు లేరనీ కొందరు అంటున్నారు రాజారాం గారి ఎలక్ట్రిసిటీ వున్నది చాలా గ్రామాలలో ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచవలసిన అవసరమున్నది. కొన్ని లెక్కల ప్రకారం గవర్నమెంటు యిచ్చే యీ కరెంటు షార్టేజస్ వల్ల ఎలక్ట్రిసిటీ సప్లయి కానందువల్ల గ్రామాలలో 105 కోట్ల రూపాయలు నష్టం వచ్చినట్లున్నది. గవర్నమెంటు లెక్కల ప్రకారం 105 కోట్లు అయితే మా అంచనా ప్రకారం రైతులకు 500 కోట్లు నష్టమైంది ఇందులో వారు ప్రొడ్యూస్ చేసినదానికి ఇందిరాగాంధి రాజ్యంలో వచ్చేదేమీ లేదు ధరలు పెరిగాయని ప్రజలు అంటే ముఖ్యమంత్రులు, మంత్రులు కూడ మేమేమి చేయాలి, మా చేతిలో ఏమి వున్నది, మేమంతా గ్రేటర్ మునిసిపాలిటీలలో సభ్యుల మాదిరి ఉన్నాము, గాస్ నూనె ధర తగ్గించలేము, కొరత తీర్చలేము, ప్రత్తి ధర పెంచలేము. ప్లానింగు కమిషనులో నిర్ణయమైనది మేము ఒప్పుకొంటున్నాము, అక్కడ క్వింటాలు ధర 70 రు.లు అని నిర్ణయించారు అంటున్నారు. ఫర్టిలైజర్సు ధర దించాలంటే మా చేతిలో లేదు అంటే యిక వీరు చేసింది ఏమిటి? ఇప్పుడు ఎమర్జన్సీ వచ్చేసింది. ఇప్పుడు అసలే లేదు వారి చేతిలో ఏమీను. ఏదైనా కాదు అంటే మంత్రులను కూడా బిహైండ్ ది బార్స్ అంటారు. సెంట్రల్ గవర్నమెంటులో మినిస్టర్సును కూడా—అంతకు ముందువారిని—మొన్న సస్పెండు చేశారు. ప్రజలు అపోహలలో—భయభ్రాంతులై వున్నారు సత్యం చెప్పడానికి భయపడుతున్నారు. ఈ పరిస్థితులు మార్చాలంటే యీ అసెంబ్లీలు పనికివస్తాయా లేదా, యీ అసెంబ్లీలతో ప్రజలకు సేవ చేయగలుగుతామా లేదా అనేది—ఇవన్నీ ఉన్నాయి. అందువల్ల యీ అసెంబ్లీలను రద్దు చేయాలి. రెండవది—భూమి అంతా నేషనలైజు చేసేయండి

సిన్సియరుగా ఉంటే అని చెబుతున్నాను మేము కూడా అంగీకరిస్తాము డబ్బు గలవారు దేశంలో వుండవద్దు అనుకుంటే భూమి జాతీయం చేసేసి, డబ్బు డిమోనటైజు చేసేస్తే బాగుంటుంది ఇవన్నీ వారు ఒప్పుకోవాలని కోరుతున్నాను

Sri Syed Hasan —Mr Speaker, Sir, I would like to discuss some pertinent points Firstly, as we know, the I A S recruitment is based on two methods One is by direct recruitment By this direct recruitment, all the graduates are eligible to appear for the examination It is a competitive examination wherein intelligence tests are taken along with other tests The other method is by promotion By this method, all the employees who are efficient and also senior, their names would be forwarded by the State Government to the Union Public Service Commission and the U P S C interviews them and out of the list sent by the State Government, persons are selected.

While welcoming the State Administrative Service which has been started in our State now, I am surprised to learn that the method adopted was neither useful and uniform nor in conformity with the I A S Rules Here, there are no intillegence tests The State Administrative Service was an open competitive test and all those who are in service and who are eligible for the test were not invited or allowed to sit for the examination There are nearly 500 persons who are eligible by way of good record and also service and fulfilling all the conditions Only few were selected and called for the interview This is highly objectionable It shows motives of the Government in selecting few persons They should have allowed all the eligible persons

Only in the beginning for the youth, this intelligence test is taken, as I put before you So, make use of this Emergency and look into this next time and I hope that such things will not repeat

12-50 p.m. While speaking on the General Administration I wish to say that most corrupt cases are pending for a long time We are just allowing them to retire before 60 years and no punishment is given They are spending money to get this facility, because there will be no alternative but to go to jail For example, against the Chief Inspector of Factories, prima facie case is established Vigilance Commissioner is of the opinion that he is charge-sheeted. But Government is holding back His name is also one of these under compulsory retirement Against the old Municipal Special Officer, 17 charges were framed If he is produced before the Court, he would be sentenced The Government is thinking how to accommodate him and how to give him the benefit of compulsory retirement -There are so many corrupt officials like the Registrar of Co-operative Societies He is at the helm of affairs, sitting as the Registrar We know the state of affairs The Minster and other people could get the assistance of the Registrar of Co-operative

Societies and so, no action is being taken A case is pending against him before the A C B But some persons say they were not aware of it

Regarding the Municipal Corporation of Hyderabad, it is high time to survey how it is now For the last five years, there is no corporation at all All the powers are vested in one person, i e, the Special Officer In the name of democracy and in all other cases, we say there should be democracy So, if this Corporation is to exist, election should be held From the time Mr Manik Rao was the Minister and from the beginning of the Assembly, assurances are given to hold elections and this time also, obviously there could be no elections, because emergency exists There was an amendment to Section 2 of the Municipal Corporation Act The amendment says that all the legislators including the members of the Council and M L As from the City should be ex-officio members of the Corporation In Rajya Sabha and Legislative Council one third members retire every second year When one-third of the members retire, the Council is not dissolved and it exists Likewise, Rajya Sabha is not dissolved Two-thirds remain one-third of the members retire and it is not dissolved Why not we, the members of this House and the other House and also the Members of Parliament of Hyderabad City, be placed similarly The Corporation can be continued in that way instead of vesting all the powers in one person I can quote many instances where Rs 40,000 or Rs 50,000 were spent without obtaining sanction

I may further say that the Chief Minister had agreed to go over to the City It was on the spur of the moment If he had actually meant, he would have pratically acted upon For every three months, he has to inspect If he made an inspection in January, two inspections should have been compleled by this time The Chief Minister is not interested either in the Corporation or in its affairs

Now I come to the Cooperative Department.

(As Mr Speaker gave the bell, the member resumed his seat)

శ్రీ బి. రామశర్మ (దేవరకొండ) —అధ్యక్షా, సప్లిమెంటరీ గ్రాంట్ల రూపంలో 42 కోట్ల రూపాయల మంజూరు కొరకు మనముందు ప్రవేశపెట్టారు, ఇందులో ఇరిగేషనుకు పవర్ కు సుమారు 13-14 కోట్లచొప్పున కేటాయించారు. ఇది ఒక విధంగా సంతోషించవలసిందే మన రాష్ట్రంలో ఉన్న నీటిని ఉపయోగించుకోలేని దశలో మనంఉన్నాం ఉదాహరణకు మనం నాగార్జున సాగరు నిర్మించుకుంటే ఆ నీటిని ఉపయోగించుకోడానికి అవసరమైన కాలువలను త్రవ్వుకోలేని స్థితిలో మనం ఉన్నాం దేశం మొత్తానికి ఆహారాన్ని అందించగలిగిన ప్రాజెక్టు ఉన్నప్పటికి ఆ నీటిని ఉపయోగించుకోలేని స్థితిలో ఉన్నామంటే మిగతా ప్రాజెక్టులు పూర్తి చేయాలంటే ఇంకా ఎంత కాలం పడుతుందో ఆలోచించవలసి ఉంది. అట్లాగే పోచంపాడు ప్రాజెక్టును సంపూర్ణమైన పోచంపాడు ప్రాజెక్టుకు తీర్చిదిద్ద

వలసిన అవసరం ఉంది. అప్పుడే తెలంగాణా ప్రాంతంలో కరువుకు గురియైన జిల్లాలకు ఉపయోగపడే అవకాశం ఉంది. అందువల్ల దీనిని సంపూర్ణ పోచంపాడు ప్రాజెక్టుగా గుర్తించి దానికి అవసరమైన నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయవలసిన అవసరం ఉంది ఇక పవరుకు సంబంధించి శ్రీశైలం ప్రాజెక్టుకు సంవత్సరానికి 12 కోట్లు చొప్పున ఖర్చు చేస్తూంటే ఐదారు సంవత్సరాల వరకు వెళ్లే పరిస్థితి ఉంది. మన పవర్ జనరేషన్ సరిగా లేక సంవత్సరానికి 105 కోట్లు వరకు నష్ట పడుతున్నాం మన రాష్ట్రంలో వ్యవసాయభివృద్ధి కావాలన్నా ఏ అభివృద్ధి కావాలన్నా మెట్ట ప్రాంతాలు బాగు పడాలన్నా బావులపై ఆధారపడే వ్యవసాయదారులకు విద్యుచ్ఛక్తి అందించకపోతే మనంఅభివృద్ధి కాలేము కనుక శ్రీశైలం ప్రాజెక్టుకు అదనంగా నిధులు కేటాయించి పూర్తి చేయాలి శ్రీశైలం ప్రాజెక్టును విద్యుచ్ఛక్తి విషయంలోనే కాక ఇరిగేషను ప్రాజెక్టుగా కూడా గుర్తించి రాయలసీమ ప్రాంతానికి నీరు అందించే ప్రయత్నం చేయవలసి ఉంది

1-00 p. m. నాగార్జునసాగర్ పవరు హౌస్ ఉంది దాని కొఱకు ఈ సంవత్సరం కొంత కేటాయించారు గాని త్వరగా పూర్తి చేయడానికి అదనపు డబ్బు కేటాయించవలసిన అవసరం ఉంది ప్రత్యేకంగా యిరిగేషను, పవరు ఈ రెండింటికీ మనం పెద్ద మొత్తం కేటాయించి రాష్ట్రాన్ని అభివృద్ధిచేయడానికి ప్రయత్నం చేయాలి. దానికి అవసరమైన నిధులను సంపాదించడానికి కేంద్రంతో పోట్లాడాలి మొత్తం దేశానికి సరిపడే ఆహారధాన్యాలను అందించే దశలో ఉన్నాం. ఆ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధతీసుకుని నిధులను తీసుకురావాలి. దిండి ప్రాజెక్టు ఉంది రివరు పాజెక్టు అని అదనపు శిస్తు వేస్తున్నాం. వేసినా గాని ఆ ప్రాజెక్టులో 8 రోజులకు సరిపోయే నీరుంది. 8 రోజులలోగా నీరు రాకపోతే నారు ఎండిపోయే ప్రమాదం ఉంది. శాశ్వత జలాధారాలు లేని భూములకు అడిషనల్ లాండు సెస్సునుంచి మినహాయించవలసిన అవసరం ఉంది. ఈ ప్రాజెక్టుకి 8 అడుగుల షట్టర్సు వేయాలని యిదివరకే ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాం. దీనిగురించి 72 నుంచి చెబుతున్నాం షట్టర్సు వేసినట్లయితే 12 వేల ఎకరాలకు సక్రమంగా సాగులోనికి తీసుకురావడానికి అవకాశం ఉంది. శాసనసభ్యుల సమావేశంలో చెప్పినప్పటికి యింతవరకు ప్రభుత్వం పట్టించుకోవడం లేదు 8 అడుగుల షట్టర్సును వేయాలని కోరుతున్నాను. ఫారెస్టు భూములకు సంబంధించిన విషయం ప్రతి సంవత్సరం రైతాంగానికి అధికారులకు మధ్య తగాదాలు జరుగుతున్నది రైతుల మీద కేసులు పెడుతున్నారు. లంచగొండితనం విపరీతంగా పెరుగుతున్నది 1964-65 నుంచి ఫారెస్టు భూములను చేస్తున్నటువంటి రైతులున్నారు. అక్కడ అడివిలో తంగేడు తప్ప వేరే చెట్లు ఏమీ లేవు. చెట్టున్న భూమిని యివ్వాలని మేము కూడా చెప్పం ఫారెస్టు భూములను రైతాంగానికి సేద్యానికి యిస్తే దేశం ఆహార పరిస్థితి మెరుగుపడుతుందని మనవిచేస్తున్నాను. ఫారెస్టుభూములలో చెట్లు ఉండడంలేదు. అటువంటి వాటిని సేద్యం చేస్తున్నరైతులను కేసులపాలు చేస్తున్నారు ఈ సందర్భంలో ఎన్ని ఫారెస్టు లాండ్సు ఉన్నాయో వాటిని రెవిన్యూ ఆఫీసర్సు ఫారెస్టు ఆఫీసర్సు చెక్ చేసి పట్టాలు యిప్పించడానికి ప్రయత్నం చేయాలి. పరిశ్రమల గురించి జిల్లాకు ఒక పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నామని ప్రకటనలు చేశారు. కాని జిల్లాకు పరిశ్రమలు రావలసినవి రావడం లేదు. ఉదాహరణకు మా ప్రాంతంలో

ఆముదాల ఫ్యాక్టరీ యిస్తామని యిప్పటి ముఖ్యమంత్రిగారు పరిశ్రమల మంత్రిగా ఉన్నప్పుడు అన్నారు. నాగార్జునసాగర్‌లో ఏర్పాటు చేయబోతున్నామన్నారు. 72 నుంచి యింతవరకు ఏమీ జరగలేదు శాసనసభ్యులుగా మా కాలంలో ఫ్యాక్టరీ వస్తుందో లేదో అనుమానం.

శ్రీ జె. వెంగళరావు — రామశర్మగారు మెంబరుగా ఉన్నకాలంలోనే ఫౌండేషను వేస్తాము తప్పకుండా

శ్రీ బి. రామశర్మ —కర్నూలులో కార్బో హైడ్రోటు ఫ్యాక్టరీ పెట్టే అవకాశంఉంది అక్కడ లైము స్టోను క్వారీ నుంచి ప్రయివేటు వ్యక్తులకు యిచ్చారు ఆ ప్రయివేటు వ్యక్తి పరిశ్రమలు పెట్టకుండా సరుకంతా యితర దేశాలకు తరలిస్తున్నాడు ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషను జాయింటుగా యితర దేశాలతో ఒప్పందం చేసుకుని ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నారని విన్నాము ప్రయివేటు వ్యక్తుల లైసెన్సు కాన్సెలు చేసి ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషనుకు యిచ్చి అక్కడనే పరిశ్రమలు స్థాపించడానికి పని చేయవలసిన అవసరం ఉంది. ఇండ్ల స్థలాలకు సంబంధించిన సమస్య ఉంది. కొన్ని సంవత్సరాల తరబడి ఆఫీసులలో ఫైల్సు మగ్గుతున్నవి. ఇప్పటి విధానం యిట్లానే కొనసాగితే వారికి యిండ్ల స్థలాలు దొరికే సమస్య లేదు. 20 అంశాల ఆర్థిక కార్యక్రమాలలో యిది ఒక భాగంగా ఉంది కాబట్టి వెంటనే రూల్సులో మార్పు తీసుకొని వస్తే తప్ప సమస్య పరిష్కారం కాదు దీనికి టైము లిమిటు పెట్టి టైము లోపల సమస్యను సెటిల్ చేయాలని అధికారులను ఆదేశించి రూల్సు సవరిస్తే సమస్య పరిష్కారం అవుతుంది హరిజనులకు యితర పేదవారికి యిండ్ల స్థలాలు యివ్వడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. ధరల పెరుగుదల చూస్తున్నాం. అత్యవసర పరిస్థితి వచ్చిన తరువాత ధరలు తగ్గుతున్నాయని ప్రచారం జరుగుతున్నది తప్ప అనుకున్నంత మేరకు తగ్గడం లేదు. కొబ్బరి నూనె, మంచి నూనెలో ఒక రూపాయ తగ్గింది కాని మిర్చి, యితర పదార్థాలలో ఈ రోజు వరకు తగ్గలేదు. ధరలు ప్రకటించాలని వర్తకులకు ఆదేశించినప్పటికి ధరలు ప్రకటించడం లేదు ప్రకటించిన వారిలో కొంతమంది ప్రకటించిన ధరలకు అమ్మడానికి సిద్ధముగా లేరంటున్నారు వారి చేత ధరలను ప్రకటించేటట్లు చేసి ఆ ధరలకు అమ్మించాలి తాలూకా లెవెలులో సూపరు బజారులను పెడతామని చెప్పారు. అవి సరిగా పని చేస్తున్నవో లేదో సక్రమంగా పంపకం జరుగుతున్నదో లేదో పరిశీలించడానికి నాన్—అఫీషియల్ కమిటీ ఏర్పాటు చేసి వాటి ద్వారా చెకప్ చేసి బియ్యం వగైరా నిత్యావసర వస్తువులను బీద ప్రజానీకానికి అందేటట్లు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. వ్యవసాయ కార్మికుల సమస్య 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలో ఒక భాగంగా ఉంది. ఇప్పుడు గ్రామాలలో యిస్తున్న వేతనములు పెరిగిన ధరలకు అనుగుణంగా లేవు. ఇదివరకు ఒక కమిటీ వేసి విచారణ ద్వారా 1200 కు మించి ఏ ప్రాంతంలోనూ లేదన్నారు. ఇప్పుడు నెలకు 60—70 రూపాయల కంటె వ్యవసాయ కార్మికులకు

గిట్టుబాటు కావడం లేదు. వేతనాలు పెంచడం ఒక భాగంగా పెంచిన వేతనాలను సక్రమంగా అమలు పరచడానికి పంచాయతీ సమితి లెవెలులో ఒక లేబరు ఆఫీసరును వేసి అమలు జరిపించి అమలు జరపని భూస్వాముల మీద ప్రాసిక్యూషను చర్యలు తీసుకోడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. నేషనలైజ్డ్ బ్యాంకుస్ అగ్రికల్చరలు పర్పసెస్‌కు లోన్సు యివ్వడం లేదు నా నియోజకవర్గంలో చూస్తే 25-30 మైళ్లు ఉంటుంది 10 మైళ్లలోపు బ్రాంచి యిస్తామన్నారు. అక్కడ కూడా టౌన్సులో వృత్తిలో ఉన్న వారికే యిస్తామనీ అగ్రికల్చరల్ పర్పసెస్‌కు యివ్వడానికి యినస్ట్రక్షన్సు లేవంటున్నారు. ఇప్పుడు మారటోరియం ప్రకటిస్తామంటున్నారు. దానివల్ల గ్రామాలలో రైతులకు అప్పులు పుట్టవు మారటోరియం ప్రకటించారు కనుక అప్పులు తీరుస్తారో తీర్చరో అని వడ్డీవ్యాపారస్థులు అప్పులు యివ్వరు. అందువల్ల బ్యాంకుల విధానంలో మార్పు రావాలి అగ్రికల్చరల్ పర్పసెస్‌కు కూడా సక్రమంగా లోన్సు ఇచ్చే రూపంలో బ్యాంకులను అదేశించాల్సిన అవసరం ఉంది. లంచగొండితనం ప్రతి డిపార్టుమెంటులోనూ ఉంది. ఎక్సయిజు డిపార్టుమెంటులో కాంట్రాక్టరు దగ్గర మామ్లాకు ఇంత అని వసూలు చేస్తున్నారు. దానివల్ల కల్తీలు జరిగి ప్రజల ప్రాణాలు నాశనం ఔతున్నవి లంచగొండివిధానం రూపుమాపాలి. విద్యుచ్ఛక్తి శాఖ ఉంది ప్రతి కనెక్షనుకు 100-200 రూపాయలు యివ్వనిదే దొరకడం లేదు. గ్రామానికి విద్యుచ్ఛక్తి యివ్వాలంటే వేయి రూపాయలు ఖర్చు పెట్టాల్సినదే ప్రతి డిపార్టుమెంటులోను లంచగొండితనం తీవ్రంగా పెరిగింది. దానిని దృష్టిలో పెట్టుకుని యితర రాష్ట్రాలలో లంచగొండి ఆఫీసర్ల్సుమీద కఠినంగా తీసుకుంటున్న విధముగానే యిక్కడ కూడా చర్యలు తీసుకోవాలి. ముఖ్యమంత్రిగారు రేపు ఆగస్టు మొదటి తేదీనుంచి ప్రారంభిస్తున్నామన్నారు. అధికారులలో ఉన్న అవినీతిని రూపు మాపకపోతే చట్టాల ద్వారా ప్రజలకు చేయదలచుకున్న మేలు వారికి దక్కదు ప్రజా కమిటీలను వేసి అటువంటి వారిని పరిపాలించేయాలి. నిర్బంధంగా రిటైరు చేయాలి నాన్-ఆఫీషియల్సును కూడా కోఆపరేటివ్ బ్యాంకులలోను భూమి తనఖా బ్యాంకుస్‌లోను ఉన్నవారి మీద అవినీతిపరులైన వారి మీద చర్య తీసుకోవాలి. మీస క్రింద డి.ఐ.ఆర్ క్రింద వారిని అరెస్టుచేసి చర్య తీసుకోవాలని 20 అంశాల ఆర్థిక పథకాన్ని కాలపరిమితి పెట్టి అమలు జరపాలని కోరుతూ దీనిని సమర్థిస్తూ శలవు తీసుకుంటున్నాను.

1.10 p. m. శ్రీ పి. రంగారెడ్డి :—అధ్యక్షా, సప్లిమెంటరీ డిమాండ్స్ మీద సుదీర్ఘమైన చర్చ జరిగింది. గౌరవసభ్యులు అనేక విషయాలపైన సలహాలను, సూచనలను చేసినందుకు ధన్యవాదాలు చెబుతున్నాను. మన సభలో వున్న సంప్రదాయము గురించి వెంకటరత్నం గారు ప్రస్తావించారు. తమరు దానికి జవాబు చెప్పారు. ఇక్కడ జరిగిన చర్చలలో పలు శాఖలకు సంబంధించిన విషయాలపైన ప్రస్తావన చేస్తే ఆ శాఖకు సంబంధించిన మంత్రిగారు జవాబు చెప్పవలసి వుందనే మాటను వారు చెప్పారు. కాని సాధారణ బడ్జెటు పైన చర్చ చేసుకొనడము, తరువాత అయా శాఖల డిమాండ్లు వచ్చినపుడు ఆ డిమాండ్లపైన చర్చ జరగడము, దానికి

ఆ మంత్రిగారు జవాబు చెప్పే సంప్రదాయము వున్నది. సప్లిమెంటరీ డిమాండ్స్ వచ్చినపుడు అటువంటి సంప్రదాయము లేదు ఏమైనప్పటికీ చర్చించిన అన్ని విషయాలకు ఆర్థిక మంత్రిగా నేను యిప్పుడే సమాధానము చెప్పాలంటే కష్టమైన విషయము ఉమ్మడిగా సంబంధించిన విషయాలే కాకుండా సభ్యులు వారి వారి నియోజకవర్గాలకు సంబంధించిన విషయాలను ప్రస్తావించడము జరిగింది. వారు ప్రస్తావించవలసినదే రామశర్మ గారు మాట్లాడుతూ కాస్టర్ ఆయిల్ ఫ్యాక్టరీ విషయము ఏమైనదని యిప్పుడే అడిగారు. ఆలోచిస్తామని చెప్పేవాణ్ణి. ముఖ్యమంత్రిగారు ఇక్కడ వున్నారు దానితో సంబంధం వుంది. కనుక వారు చెప్పగలిగారు. వెంకటరత్నం గారు, యితర గౌరవ సభ్యులు చెప్పిన అన్ని విషయాలను ఆ శాఖలకు సంబంధించిన డిపార్టుమెంట్లకు, మంత్రులకు క్రోడీకరించి పంపించడము జరుగుతుంది. వాటిమీద వారు తున్నముగా చర్య తీసుకొని చేయగలిగిన పని చేస్తారనే విశ్వాసమును తొలుత యివ్వగలుగుతున్నాను. 42 కోట్ల రూపాయల మొత్తముతో సప్లిమెంటరీ డిమాండ్స్‌గా మన సభ ముందుకు ఇంతకుముందు రాకపోవడమువల్లనేమో ఇది మిని బడ్జెటుగా వుందని చెప్పారు. వాస్తవమే. అందుకు ఆర్థిక-ప్లానింగ్ శాఖను అభినందిస్తారని అనుకొంటున్నాను. ఇంతకుముందు సప్లిమెంటరీ డిమాండ్స్ డిసెంబరు సమావేశములో వస్తూ వుండేవి. ఆరోజు కొత్తగా అడిగే స్కీములకు శాంతన్ యిస్తే అవి మార్చి లోపల పూర్తి కాకపోవడము, స్పిల్ ఓవర్ స్కీములుగా వుండడమూ జరుగుతూవుండేవి. ఈసారి అట్లా కాకుండా బడ్జెట్ మీటింగు అయిన తరువాత మన ప్లానింగ్ అండ్ ఆర్థికశాఖ యీ సంవత్సరం మన రిసోర్సెస్ ఏ విధంగా పెరుగుతున్నవనే అంచనా వేసుకొని రీసెర్చి చేసి దానిని పురస్కరించుకొని మన ప్లాను 157 కోట్లను 190 కోట్లకు పెంచడము, దానినుంచి అదనముగా వచ్చిన 88 కోట్ల రూపాయలను ఆయా పనులను కేటాయించి దానిని సభ ముందు పెట్టి సభ ఆమోదము తీసుకుంటే బడ్జెట్‌లో యిచ్చిన స్కీములే కాకుండా యిప్పుడు కూడా త్వరగా పనులు జరిగే దానికి అవకాశము వుంటుందనే అభిప్రాయముతో యిట్లా చేయడము జరిగింది. కాని సభను కించపరచే విధముగా చేయడము కాదని మనవి చేస్తున్నాను.

శ్రీమతి జె ఈశ్వరీబాయి —4 నెలలు కూడా కాలేదు. మార్చిలో 600 కోట్ల రూపాయలు ప్రభుత్వం చేతులలో పెట్టాము. అంతలోనే సప్లిమెంటరీ డిమాండ్స్ వచ్చినవి ఏమిటి అనేది ప్రశ్న

శ్రీ జె వెంగళరావు :—600 కోట్ల నుంచి 650 కోట్లకు పెంచి ఆ 50 కోట్లు అదనముగా ఖర్చు పెట్టాలనేది ఉద్దేశ్యము. నిజాంసాగర్‌కి బడ్జెట్‌లో ఒక కోటి రూపాయలు కేటాయించాము ఇప్పుడు రెండుకోట్లు ఖర్చు పెడుతున్నాము.

శ్రీ పి రంగారెడ్డి —గౌరవసభ్యురాలు బడ్జెట్ చర్చ సందర్భంలో చేసిన ఉపన్యాసమును, డిమాండ్స్ వచ్చినపుడు చేసిన ఉపన్యాసములను ఒకసారి జ్ఞాపకం చేసుకొంటే ఏ విషయాలలో ఎక్కువ కేటాయింపులు జరగాలని, వారి నియోజక వర్గాలలో ఏవి అవసరమని చెప్పారో వాటిని దృష్టిలో పెట్టుకోవడము, ప్రధానముగా నీటిపారుదల విషయంలో కాని, విద్యుచ్ఛక్తి విషయములో కాని,

వ్యవసాయ విషయములో కాని, సాంఘిక సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలకు కాని మనకు వున్న పరిమిత రిసోర్సెస్‌లో అదనముగా కేటాయింపులు చేస్తూ సప్లిమెంటరీ డిమాండ్స్ తీసుకువచ్చామనేది స్పష్టముగా వారు గ్రహిస్తారని విశ్వసిస్తున్నాను. వీటికి ఆమోదము యివ్వడమే కాకుండా సక్రమముగా జరిగేదానికి సభ్యుల సహాయ, సహకారములు కూడా లభిస్తాయని ఆశిస్తున్నాను నీటిపారుదల విషయం ప్రస్తావించారు నాగిరెడ్డిగారు, రామశర్మగారు చెప్పారు. ఇది వరకు 10 కోట్లు నాగార్జునసాగర్ కి యిచ్చి 2 కోట్లు యిప్పుడు సప్లిమెంటరీ డిమాండ్స్ యిచ్చినంతమాత్రాన వారికి ఎట్లా సంతృప్తి లేదో మాకు అట్లాగే సంతృప్తి లేదు నీరు బాగా వుండి పారుదల అయ్యే అవకాశము వున్నప్పుడు యీ ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేసుకోవాలి అనే కోరిక వుంది. అట్లాగే పోచంపాడు కాని, హైలెవెల్ కెనాల్ కాని, మధ్య తరగతి, మైనర్ యిర్రిగేషన్ ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత యిచ్చి పూర్తి చేయాలనే అభిలాష వుంది. మన రాష్ట్రము వ్యవసాయ రాష్ట్రము. ప్రాజెక్టులు పూర్తి అయితే మనకే కాకుండా దేశానికే ధాన్యము యివ్వగలిగిన పరిస్థితి వుందనేది గౌరవసభ్యులకు తెలుసు. గౌరవసభ్యులు చాలాసార్లు చెప్పారు. నిన్ననే ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఈ ఎమర్జెన్సీ పిరియడ్‌లో నీటిపారుదలకు కాని, విద్యుచ్ఛక్తికి కాని, సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు కాని ఎక్కువగా కేంద్రప్రభుత్వము యిస్తుందనే ఆశ వుంది ఈ సంవత్సరం వారి ప్లాను పెద్దదిగా చేయడము పత్రికలలో చూశాము. దీని విషయములో ప్రత్యేకముగా కేంద్రప్రభుత్వమును అడగవలసిన అవసరము వుంది కేంద్రప్రభుత్వ దృక్పథము, ప్రధానమంత్రిగారి దృక్పథము ఎమర్జెన్సీలో ఎట్లా వుందనేది చూసినపుడు మన కోరిక సంతృప్తికరముగా తీరగలదు అనే ఆశ వుంది దాన్ని సందేహించవలసిన అవసరము లేదు. సందేహించే వారు వుండవచ్చు. ఇట్లా చేసినపుడు యీ రోజున వున్న వారి అభిప్రాయము ఎంత పొరపాటో గ్రహించగలరని మనవి చేస్తున్నాను. వారికి కూడా విశ్వాసము కలుగుతుందని నమ్మకమైనా పెట్టుకోండి అని చెబుతున్నాను. మేము విన్పించుకోము అంటే చెప్పగలిగిందేమీ లేదు. ఎమర్జెన్సీ విషయము యీ రోజున కూడ ప్రస్తావించారు. నిన్న సుదీర్ఘమైన చర్చ జరిగింది కనుక పునశ్చరణ చేయవలసిన అవసరము లేదు. ఈ రోజున కూడ చెప్పారు. ప్రజల విషయము అట్లా వుంచి మన సభను తీసుకుందాము. రాజ్యాంగ సవరణ పైన చర్చ జరిగినపుడు ఒక సభ్యుడు మాత్రము దానిని వ్యతిరేకించారు. దీని ఫలితము ఏమిటనే అడుగుతున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అంతరాత్మను చంపుకోవాలని అంటారా?

శ్రీ పి. రంగారెడ్డి :—యదార్థము చెప్పండి చెవులు వున్నవి కనుక విన్పించుకోండి. ఏమైనప్పటికి మంచి ఫలితాలు లభిస్తాయనే నమ్మకము వుంది. ఎమర్జెన్సీ వచ్చిన తరువాత ఈ మాసము రోజులలో ప్రజలు ఏమనుకుంటున్నారో [illegible]తెండని మనవి చేస్తున్నాను.

ప్రజలు మొదట ఏ అభిప్రాయంలో వున్నప్పటికీ ఈ ముప్పయిరోజులలో వారిలో కల్గిన మార్పును మీరంతా గమనించారా అని నేను ప్రశ్నిస్తున్నాను. సత్ఫలితాలు తప్పక కలుగుతాయి ఎమర్జన్సీ ఎందుకు వచ్చింది. దానిని ఏ విధంగా వినియోగించాలి. ఎటువంటి క్రమశిక్షణ రావాలి అన్న విషయాలలో మీ అందరి సహాయ సహకారాలు కావాలి. మనకు సంబంధించి 20 పాయింట్లు లేకపోయినా కొన్ని అంశాలు మనకు సంబంధించినవి వున్నాయి వాటికి సంబంధించి సత్ఫలితాలు వచ్చేట్లు చూడవలసిన బాధ్యత మనందరిపై వుంది

ఇదివరకు బడ్జెటు చర్చలో వచ్చినవిషయాలే ఇప్పుడు కూడా వచ్చాయి. లాండ్ రిఫార్మ్స్ విషయం ప్రస్తావించారు. నిన్ననే ముఖ్యమంత్రిగారు వివరంగా చెప్పారు. తు చ తప్పకుండా సత్వరంగా అమలు చేస్తామని వారు చెప్పారు. నేను ఒక విషయం మనవిచేస్తున్నాను. మీరు కూడా శ్రద్ధ తీసుకోండి. మీ మీ నియోజకవర్గాలలో ట్రిబ్యునల్స్ ఏవిధంగా పనిచేస్తున్నాయో చూసి చెప్పండి ఎక్కడెక్కడ పెద్ద పెద్ద భూస్వాములు మరుగుపరుస్తున్నారో చెప్పండి వేసిన ట్రిబ్యునల్స్‌కాని, పనిచేసే ఉద్యోగులు కాని దైవ సంభూతులు, ఎక్కడ అన్యాయం జరగకుండా, లంచం పుచ్చుకోకుండా పని చేస్తారని నేను చెప్పడంలేదు. అంతమాత్రంచేత అందరూ లంచగొండులని, అంతా అన్యాయం చేసేవారని కూడా కాదు. మీమీ నియోజకవర్గాలలో ఏమి జరుగుతున్నది మీకు బాగా తెలుస్తుంది. మీరు అప్రమత్తతో పరిశీలించి చెప్పండి. అక్కడ వుండే మంత్రులకు అన్ని విషయాలు తెలుసుకోవడం సాధ్యం అయ్యే విషయం కాదు. మీరు కూడా శ్రద్ధ తీసుకోండి ట్రిబ్యునల్స్‌కు ఎన్నివచ్చాయి. ఎన్ని డిస్పోజాఫ్ అయ్యాయి ఏ విధంగా పనిచేస్తున్నాయనే విషయాలు గమనించండి. లోపాలు, అన్యాయాలు వుంటే మా దృష్టికి తీసుకురండి మీరు కూడా సహకరిస్తే అదనంగావచ్చే భూమిని పేద వారికి పంచే కార్యక్రమాన్ని సత్వరంగా పూర్తిచేసి న్యాయం కల్గిందనే కీర్తిని మనం సంపాదించవచ్చు 1-20 p. m.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ :—మేము కోరేది కూడా పేదవారికి త్వరగా భూములు పంచాలనేది. మీరు మేము కలసి పని చేద్దాము.

శ్రీ పి రంగారెడ్డి :—మనం కలిసే పని చేసుకుందాం లెండి

సభ్యులు కొందరు బంజరు భూముల పంపకం విషయం ప్రస్తావించడం జరిగింది. నేను ఇప్పుడే రెవిన్యూ మినిష్టరుగారిని అడిగాను మన రాష్ట్రంలో మూడు లక్షలు తీసుకుంటే కొన్ని వేల ఎకరాలు మాత్రమే మిగిలింది. బంజరు భూముల పంపకం దాదాపు పూర్తి అయినట్లే, తగాదాలలో కోర్టులలో వుండేవి. చెరువులు, పోరంబోకులు వీటికి సంబంధించినవి అక్కడక్కడా వున్నాయి. వాటికి కూడా ఉత్తర్వులు ఇచ్చి త్వరగా పేదవారికి పంపకం చేయడం పూర్తి అవుతుంది. పట్టాలు ఇచ్చే విషయంలో జాప్యం జరుగుతున్నదని చెప్పారు. వాటికి సంబంధించి కూడా ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. ఇదివరకు కలెక్టరు చేతిలో వున్న అధికారాలను డెప్యూటి కలెక్టరుకు ఇవ్వటం జరిగింది. అందుచేత ఆకార్యక్రమం కూడా జరుగుతుంది. క్యాబినెట్ సబ్ కమిటి వాటిని పరిశీలిస్తున్నది. ఇదివరకు

వున్న రూల్స్‌ను లిబరలైజ్ చేసి త్వరగా పట్టాలు ఇప్పించటానికి క్యాబినెట్ సబ్ కమిటీ పరిశీలించిన తర్వాత ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుంది. ఇండ్ల స్థలాల విషయం చెప్పారు. దానిగురించి నేను ఇదివరకే బడ్జెటు ఉపన్యాసములో చెప్పాను. నాకే తృప్తిలేదు దీనికి ఇదివరకు ఒకటిన్నర కోట్లు ఖర్చు పెడితే ఈ సంవత్సరం రెండున్నర కోట్లు పెట్టబోతున్నాము మొత్తం అంచనా వేస్తే కేవలం ఇండ్ల స్థలాల కొరకు 40 కోట్లు కావాలి, డెవలప్ చేసి ఇంకా హౌస్ సైట్స్ ఇవ్వాలంటే 60 కోట్లు కావాలని అంచనా వేయడం జరిగింది ఆ లెక్కలన్నీ సెక్రటేరియట్‌లో వున్నాయి. ఈనాడు మనం వున్న పరిస్థితులో అంత డబ్బు ఎక్కడ్నుంచి తేగలం అనేది ఆలోచించాలి. కేంద్రప్రభుత్వం ఒక పథకాన్ని అమలులో పెట్టింది. అది ఆదిలాబాద్‌లో అమలుపెట్టడం జరిగింది హరిజనులకే కాకుండా ఇండ్లులేని పేదవారికి, వ్యవసాయ కూలీలకు మొదలైనవారికి ఇండ్ల స్థలాలు ఇచ్చే విధానం అమలుపెట్టాలని వుంది. నాల్గవ ప్రణాళికలో కొంత జరిగింది కాని తరువాత విరమించడం జరిగింది. ఈ నాడు ఇండ్ల స్థలాలు అడగటంలో న్యాయం వుంది దానికి ప్రత్యేకంగా కేంద్రప్రభుత్వాన్ని సహాయం అడగాలనే కోర్కెవుంది. దీనిని రెవిన్యూమంత్రిగారు, కోఆపరేటివ్ మంత్రిగారు సోషల్ వెల్ఫేర్ మంత్రిగారు క్యాబినెట్ సబ్ కమిటీగా ఫారం అయి ఒక స్కీము తయారు చేయాలని ప్రయత్నం చేస్తున్నారు ప్రభుత్వ సృక్పథం చూడాలంటే ఇదివరకు ఇచ్చింది కాకుండా దీనిలో కూడా అదనంగా కేటాయింపు చేయడం జరిగిందనేది మీరు చూసి వుండాలి. బృహత్తరమైన ఈ సమస్యను ఇవాళ కాకపోయినా రేపు తీరుస్తామని ఇప్పుడు నేను వాగ్దానం చేయలేకపోయినా దీనిని ఈ ప్రభుత్వం ప్రధాన కార్యక్రమంగా తీసుకుని, దీనికి ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించటానికి ప్రయత్నం చేస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీ యం. నాగిరెడ్డి :—లాండ్ ఎక్విజిషన్ ప్రొసీజర్ మార్చాలని చెప్పాము.

శ్రీ పి. రంగారెడ్డి :—క్యాబినెట్ సబ్ కమిటి అవి చూస్తుంది. కొన్ని కొన్ని కేసులు సంవత్సరాల తరబడి వున్నాయి. భూస్వాములు తారుమారు చేసి పేదలను కష్టపెట్టి కేసులు పెట్టి కోర్టులలో సంవత్సరాలతరబడి వున్నవి వున్నాయి. చట్టం తెచ్చి అవసరమైతే రూల్స్ మార్చి అయినా సత్వరం చేయాలని అనుకుంటున్నాము, నా అభిప్రాయం ఎక్కడ హరిజనుడు ఇండ్ల స్థలం కావాలని అడిగినా ముందు ఫ్రీజ్ ఇచ్చి తరువాత ఎట్లా తీసుకుందామనేది ప్రయత్నం చేస్తే ప్రజలలో ఎక్కువ విశ్వాసం కలుగుతుంది. అదికూడా ఆలోచిస్తున్నాము. సర్‌ప్లస్ ల్యాండ్ వస్తే దానిని ఇండ్లస్థలాలుగా ఇవ్వటానికి కూడా ఆలోచనలో వుంది. క్యాబినెట్ సబ్ కమిటీవారు ఇవన్నీ కుణ్ణంగా ఆలోచించి సత్వరంగా ఒక పథకం రూపొందించి ఇవ్వడం జరుగుతుంది. మళ్ళీ శాసనసభ సమావేశానికి సభవారికి అవి అందజేయటం జరుగుంది. ఇదివరకు వున్న ఎలోకేషన్ 10క కోట్ల నుండి 20క కోట్లు హౌస్ సైట్స్‌కు ఇవ్వడం జరిగింది. అది చాలదు. పరిమితమైనదే. దీనిపైననే ఆధారపడకుండా కేంద్రప్రభుత్వ

సహాయమూ, మన రిసోర్సెస్ కూడ చూసి, ఇంకా మిగుళ్లు వీటిలో ఇటువంటి ముఖ్యమైన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. మనకు ఏదైనా రిసోర్సెస్ సహాయపడి ఏదైనా మిగులు వుంటే యిటువంటి ముఖ్యమైన కార్యక్రమాలకు చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. పోతే శ్రీనివాసులు రెడ్డిగారు సిక్స్‌పాయింటు ఫార్ములా గురించి ప్రస్తావన చేశారు. మీకు తెలిసి నటువంటిదే, మొట్టమొదటి సంవత్సరములో కొంత ఆలస్యంగా వచ్చింది. మొత్తం కూడా ప్లానింగు కమీషనుకు పంపించబడి ఆమోదం వచ్చేవరకు ఆలస్యం అయింది. దానివల్ల అనుకున్నటువంటి ఖర్చు పూర్తి చేయలేకపోయినమాట వాస్తవం. ఈ సంవత్సరముకు సంబంధించి మొన్ననే స్టేటు ప్లానింగు డెవలప్‌మెంటు బోర్డులో వచ్చింది. రీజినల్ బోర్డ్సు సమావేశమై వారి వారి జిల్లాలలో వుండే స్కీమ్సు వారికి కేటాయించిన మొత్తాలకు సంబంధించి పంపించడం స్టేటు ప్లానింగు బోర్డు ఆమోదించడం జరిగింది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఒక్కొక్క జిల్లాకు కోటి రూపాయలు యిచ్చారు

శ్రీ పి. రంగారెడ్డి :—మొత్తం రాష్ట్రానికి యీ సంవత్సరానికి 18 కోట్లు యివ్వడం జరిగింది. పోయిన సంవత్సరం పని జరుగుతున్నది. మీరు పని జరిగేది చూడరు వూరకనే చెబుతారు. ఈ సంవత్సరం ఎటువంటి జాప్యం లేకుండా ఇప్పటికప్పుడే ప్లానింగు కమీషనుకు పంపించడం జరిగింది గత సంవత్సరం అనుభవం వుంది, వారు ఎటువంటి జాప్యం లేకుండా ఏ ఏ స్కీమ్సు వెంటనే ఆమోదించి పంపుతారనే అనుభవం వుంది. యీ పర్యాయం పంపించినటువంటి వాటిలో ఎటువంటి జాప్యం వుండదని ఆశిస్తున్నాను. ఒకవేళ ఏదైనా వుంటే ఏ స్కీము అయితే గత సంవత్సరములో వారు హుటాహుటిగా ఆమోదించి పంపించారో అటువంటిది యిక్కడ అమలు జరపడములో ఎటువంటి జాప్యం లేకుండా మా రిసోర్సెస్ నుండి రిలీజు చేసి తరువాత రీయింబర్స్ చేసుకోవచ్చనే విధంగా యీ కార్యక్రమం ఆలస్యం లేకుండా చేయడం జరిగింది. ఈ సంవత్సరం జూలై వరకు అయిపోయింది. ఎందుకు మార్చి ఏప్రిల్ వరకే పూర్తిచేయరు అని చెప్పారు. వచ్చే సంవత్సరానికి కలక్టర్లకు యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చి రీజినల్ బోర్డ్సు వారి సలహాలు యిచ్చి వారు పరిశీలన చేసి స్కీమ్సు పంపించాలని చెప్పడం జరిగింది, అవి వస్తే తప్పకుండా బడ్జెటు కార్యక్రమం ఏప్రిల్‌నుండి ఎట్లా ప్రారంభం అవుతుందో యిదికూడా ప్రారంభం కావడానికి చర్యలు తీసుకోవడము జరుగుతుందని మనవి చేస్తున్నాను. డ్రింకింగ్ వాటరు కొరకు మెడికల్ కొరకు అదనమైన కేటాయింపులు కావాలని వెంకటరత్నంగారు కోరారు. ఇప్పుడు వున్న దానిలో కూడా ఎలోకేషన్సు have been made and besides this under the Six Point Formula another Rs. 2 crores is allotted so far as drinking water is concerned- అలాగే మెడికల్‌కు సంబంధించి కూడా నార్మల్ ఎలోకేషను 25 లక్షలు అయితే యిప్పుడు 75 లక్షలు ఎడిషనల్‌గా యివ్వడం జరిగింది, మొత్తం కోటి రూపాయల వరకు వచ్చింది మనకు వున్నటు 1.30 p.m.

వంటి ధనాన్ని శక్తిని పురస్కరించుకొని యివి అన్ని అభివృద్ధి చేయడం జరుగుతుంది

శ్రీ ఎన్ వెంకటరత్నం. —కోట్ల సంగతి కాదు, ఆసుపత్రుల పరిస్థితి చూడండి. ఆరోగ్య వసతుల గురించి ఆలోచించండి.

శ్రీ పి రంగారెడ్డి —కాన్పుల కేసులు జరిగే చోట నిలబడడానికి కూడా స్థలం లేదని చెప్పారు. వాస్తవమే, వుండవచ్చు. హుటాహుటీగా ఏమి చెప్ప గలను? వారు లేనప్పుడు చెప్పాను, అటువంటి విషయాలు ఆ శాఖ మంత్రిగారికి పంపించి వారు దానిని పరిశీలించి అటువంటి యిబ్బందులు లేకుండా తొలగించే యత్నం జరుగుతుందని చెప్పాను, ఇకపోతే వారు కోర్టు విషయం కూడా చెప్పారు. ఉన్నటువంటి రిసోర్సెస్‌కు ప్రయారిటీస్ ఫిక్స్ చేసుకోవడములో మన దృక్పథం వుంది, బిల్డింగ్సు అత్యావసరం, కావలసిందే, అయితే వాటికి అదనంగా కేటాయింపు చేసుకుంటాము లేకపోతే యిందాక చెప్పినట్లుగా బీదవారి యిండ్ల స్థలాలకు కేటాయించుకుందామా? వాటి అవసరం వున్నప్పటికి అధిక ప్రాధాన్యం యివ్వవలసిన వాటికి యివ్వవలసి వుంది, మొత్తం అన్ని కోర్టు బిల్డింగ్సు జ్యుడిషియల్ ఆఫీసర్సు రెజిడెన్షియల్ బిల్డింగ్సు ఒకే పర్యాయం కట్టడం కాదు, దీనిక్రింద ఒరిజినల్ ప్రొవిజన్ పది లక్షలు వుంటే మరొక 20 లక్షలు యిచ్చి 30 లక్షలకు పెంచడం జరిగింది. ఆ విధంగా దీని మీద శ్రద్ధ వుందని కేటాయింపుల వల్ల తెలుసుకో వచ్చును. పోతే రంగదాసుగారు హ్యాండ్లూమ్స్ విషయం చెప్పరు? 1 2 కోట్లు ఆంధ్ర ప్రదేశ్ టెక్స్టాయల్ కార్పొరేషనుకు కేటాయింపు చేసార నేది. 1.25 Crores of loan from the Government for clearing accumulated stocks ఆ లోనుకు అది రీయంబర్స్ అవుతుంది, దానికి గాను కేటాయించడం జరిగింది, హ్యాండ్లూమ్ యిండస్ట్రీకి ప్రోత్సాహం కావాలి, ఎక్యూము లేటెడ్ స్టాకు, వీవర్సుకు వున్న యిబ్బందుల గురించి పత్రికలలో చూస్తున్నాము.

శ్రీ పి. జనార్ధన రెడ్డి —ఒక కోటి రూపాయలు సెంటరు లోనుగా యిచ్చారన్నారు, నబ్బడి క్రింద వాడుతున్నారా? దేని క్రింద వాడుతున్నారు ?

శ్రీ పి. రంగారెడ్డి —టెక్స్టాయిల్ కార్పొరేషనుకు యిస్తామన్నాము.

శ్రీ జె వెంగళరావు :—టెక్స్టాయిల్ కార్పొరెషనుకు షేర్ కేపిటల్‌గా యిస్తే దానికి 500 టైమ్సు బ్యాంకుల నుండి తీసుకొని అదీ కొనుక్కోడానికి వీలుంటుంది.

శ్రీ వి. జనార్ధనరెడ్డి :—ఫైనాన్స్ మినిస్టరుగారు చెప్పినట్లు అమ్ముడు పోకుండా సబ్‌స్టాండర్డు క్లాథ్ మిగిలిపోయింది. దానిని సబ్సిడైజ్ చేసి అమ్ము తారని వింటున్నాము అది వాస్తవిమేనా?

శ్రీ జె. వెంగళరావు :—వారి వద్ద స్టాక్సు నిలిచిపోయి వుంటే ఎపెక్స్ సొసైటీస్ కొంటాయి ఎపెక్స్ సొసైటీస్‌కు సహాయం చేస్తున్నాము. హాఫ్ ఆఫ్ ది స్టాకు వారు వెంటనే కొంటున్నారు.

శ్రీ పి. రంగారెడ్డి :—అధ్యక్షా, పోతే ఈశ్వరీబాయిగారు హెల్తు మినిస్టరు గారి గురించి ఒక మాట అనింది అది మంచిది గాదని మనవి చేస్తున్నాను. నేను ఒకటి అడుగుతున్నాను. ఆయనను యూజ్‌లెస్ మినిస్టరు అని ఏదో అన్నది. నేను యీమెను అట్‌మోస్ట్ యూజ్‌లెస్ మెంబరు అంటే ఆమెకు ఎంత బాధ కలుగుతుంది అని అడుగుతున్నాను

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—నా చేతిలో అధికారము వుండి నేను చేయక పోతే మీరు ఏమి అన్నా ఒప్పుకుంటాను. ఏమి చేస్తున్నారు? డాక్టర్సు లేరు. తన స్వంత నియోజకవర్గములో డాక్టరు లేదు, మీరు ఏమి చేయరు గాబట్టి ఒప్పుకోవాలి మేము అంటే

శ్రీ పి. రంగారెడ్డి :—ఆమెకు తెలియదు, మా మంత్రి బాగా గట్టిగా పని చేసేవారు, గట్టిగా పని చేస్తున్నారు. అందరికి తెలిసిన విషయమే, అటువంటి మాటలు వుపయోగించడం మంచిది గాదు మాలో తప్పులు వుంటే చెప్పండి. ఫలానా తప్పులు చేశారని, మినిస్టర్లు కరప్టు అని కొంత మంది చెప్పారు మీరు చెప్పండి. స్పీకరుగారికి చెప్పండి, ఫలానా వారు ఫలానా విధంగా కరప్టు అని మీరు రుజువుచేస్తే ఆ మంత్రిగా రేగాదు మేమందరము వెళ్ళిపోవడానికి సిద్ధంగా వున్నాము ఏదో స్వీపింగ్ రిమార్కు చేస్తే ఏమి లాభము?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—దట్ యీజ్ యింపాజిబుల్ మీరు చెప్పండి మీలో ఎవరు కరప్టు కాదని, కరప్టు మినిస్టర్లు లేరని చెబుతారా, వున్నారు. మినిస్టర్లలో వున్నారు. ఎం. ఎల్. ఎ. లలో వున్నారు. యం. పి. లలో వున్నారు.

శ్రీ పి. రంగారెడ్డి :—మీ అభిప్రాయం మార్చుకోవడం మంచిది పెద్దవారు అవుతున్నారు. పోతే వెంకటరత్నంగారు ఒక డి. ఎఫ్. ఓ గారు రెండు లక్షలు అపహరించే విధంగా కార్యం చేశారన్నారు. అటువంటిది ఒకవేళ బహిరంగంగా చెప్పకపోయినా వారు ముఖ్యమంత్రిగారికి గాని లేదా తమకు గాని సీల్డు కవరులో పెట్టి వ్రాయవచ్చును ఒక కరప్టు ఆఫీసరుగాని ఒక పొలిటిషియన్‌గాని స్టేటుకు గాని ప్రజలకుగాని అపకారం చేసే విధంగా ప్రవర్తించినప్పుడు దానిపైన వ్రాసినప్పుడు చర్య తీసుకోకపోతే ఎందుకు తీసుకోలేదని బహిరంగంగా యీ సభలో అడుగవచ్చు.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—ఆ ఒక్క డి. ఎఫ్. ఒ. అనేగాదు. ఫారెస్టు డిపార్టుమెంటులో వున్నటువంటి ఆఫీసర్ల ఒరిజినల్ ప్రాపర్టీస్ యిప్పుడున్న ప్రాపర్టీస్ యొక్క యిన్ఫర్మేషన్ తెప్పించి హౌస్ ముందు పెట్టగలరా?

శ్రీ పి. రంగారెడ్డి :—రెండు లక్షలు అపహరించే విధంగా చేశారని చెప్పినందుకు వారిని ఏమీ అనడం లేదు. మీరు తెలియజేయండి.

శ్రీ యన్. వెంకటరత్నం :—యీ ఫారెస్టు డిపార్టుమెంటులో ఉన్న ఆఫీసర్సు వారు సర్వీసులో ఉన్నప్పుడు ఉన్న ఆస్థి ఎంత సర్వీసులో లేనప్పుడు ఉన్న ఆస్థి ఎంత ఆ వివరాలు చెప్పగలరా? 1-40 p.m.

శ్రీ పి. రంగారెడ్డి:—కరప్షను లేకుండా చేయాలని ఉంది. ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. ఇనెఫిషియంటు ఆఫీసర్సు, కరప్ట్ ఆఫీసర్సు విషయం ఒకటవ తేదీ నుంచి పరిశీలిస్తారు, అన్ని విషయాలకు ప్రతి విషయానికి జవాబు చెప్పడం సాధ్యంకాదు. టైము చాలదు. అయినప్పటికి సభ్యులుచెప్పిన అన్ని విషయాలు పరిశీలించి చర్యలు తీసుకుంటాము కాబట్టి సభవారు యీ సప్లిమెంటరి డిమాండ్సును ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి —పోయిన బడ్జెటు సమావేశంలో గ్రాంట్ కు ఫండ్సు ఇచ్చారు. పని పూర్తయినప్పటికి బిల్సు ఇవ్వడంలేదు ప్రభుత్వం నుంచి డబ్బు రావడంలేదంటున్నారు అటువంటి కేసులు మా జిల్లాలో ఉన్నాయి

శ్రీ జె. వెంగళరావు —ఇప్పుడు అలాట్ మెంటు అయింది

శ్రీ యం. నాగిరెడ్డి —లిఫ్టు ఇరిగేషను స్కీము అమలు చేయాలంటె క్యాపిటల్ ఎక్స్పెండిచరు రైతులు భరించాలంటున్నారు. కాని మిగిలిన స్కీములకు ఆ పద్ధతి లేదు.

శ్రీ పి. రంగారెడ్డి .— 50 శాతం సబ్ సిడిగా ఇవ్వాలన్నారు. కాని అది సాధ్యంకాదు. ఆ విషయం పరిశీలించి వారి సూచనలు మేరకు ఎంతవరకూ సహాయంచేయడానికి వీలుందో అంతవరకూ చేస్తారు.

శ్రీ యన్. వెంకటరత్నం: —మంగళగిరి ఓవర్ బ్రిడ్జ్ ఎప్పుడుకడతారు ?

శ్రీ జె. వెంగళరావు:—అది శాంక్షను అయినప్పుడు కడతాము

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:—ఎమర్జన్సి క్రింద అరస్టు అయిన లెజిస్లేటర్సు పేరులు బయటపెట్టారు. ఫుడ్ అడల్టరేషను క్రింద అరస్టు అయిన వారి పేరులు కూడా బయటపెడతారా ?

శ్రీ జె. వెంగళరావు — సప్లిమెంటరి డిమాండ్సు ఆ అరస్టులకు సంబంధంలేదు. వారి పేరులు చెప్పము.

Mr. Speaker.—I am now putting the cut motions to vote.

The question is.

To reduce the allotment of Rs 9,73,100 for Administration of Justice by Rs 100/-

Government's failure in providing residential accommodation to Judicial Officers.

To reduce the allotment of Rs. 50,000 for General Administrative Services by Rs 100/-

For arbitrary method of selection to State Administration Service.

To reduce the allotment of Rs. 50,000 for General Administrative Services by Rs. 100/

To discuss the discontentment among the Officers, who were not given chance to appear in the recent State Administiative Service and the very method of selection adopted for such selection being highly objectionable

To reduce the allotment of Rs 49,32,400 for Public Works by Rs. 100/-

For failure to provide drinking water to villages, particularly Etukur, Walpuram etc in Guntur Taluk

To reduce the allotment of Rs 69,32,400 Education by Rs 100/-

For bifurcating the Directotate before the act is introduced in the House and for arbitrary appointment of Directors

To reduce the allotment of Rs 8,00,000 for Medical and Health Services by Rs 100/-

Failure to prevent insanitary conditions in Guntur General Hospital

To reduce the allotment ol Rs. 32,01,000 for Urban Development by Rs 100/-

To stress the need of making the present Advisory Committe of the Municipal Corporation of Hyderabad, function effectively by giving it adequate powers

To reduce the allotment of Rs 1,76,12,500 for Social Welfare by Rs 100/-

For failure to provide house sites to Harijans and other weaker sections

To reduce the allotment of Rs 4,24,003 for Tribal Welfare by Rs. 100/-

For failure to provide adequte value for "Adda" keaves and tamarind fruit in tribal areas

To reduce the allotment of Rs 43,23,300 for Co-operation by Rs 100/-

To stress the need in implementing the policies of Socialism, which could largely be done through Co-operative movement specially to the backward and weaker sections of the Society more effectively.

To reduce the allotment of Rs.43,23,300 for Co-operation by Rs. 100/-

To bring to the notice of the House the Beaurocratic unhelpful and non-cooperative Department in dealing with the matters

pertaining to the Co-operative movement and the Governments helplessness to check it

To reduce the allotment of Rs 8,59,300 for Fisheries by Rs 100/-

For failure to hand over rights to lease out fishery rights to the fisheries department from Panchayat Department

To reduce the allotment of Rs. 35,00,000 far Forests by Rs 100/-

For failure to control corruption in the Department and destruction of forest property.

To reduce the allotment of Rs 8,65,00,000 for Irrigation by Rs 100/-

For failure to supply water to tail end ayacutdars

To reduce the allotment of Rs 2,00,00,100 for Road Development by Rs 100/-

For failure to Provide over bridge at Mangalagiri

The cut motions were negatived.

Mr Speaker —I am now putting the motion to vote

The question is

"That the Government be granted a sum not exceeding Rs. 42,04,35,100 for further expenditure in the year 1975-76 as per the Heads of Demands shown below",

| Demand Number | Service and purpose | Sums not exceeding |
|---|---|---|
| (1) | (2) | (3) |
| | | Rs |
| I. | State Legislature | 1,00,000 |
| III. | Administration of Justice | 9,73,100 |
| V. | General Administrative Services | 50,000 |
| IX | Excise Administration | 8,85,200 |
| XII | Treasury and Accounts Administration | 14,78,900 |
| XVI. | Public Works | 49,32,400 |
| XVII. | Fire Services | 42,52,100 |
| XX. | Education | 69,32,400 |
| XXI. | Medical and Health Services | 8,00,000 |
| XXII. | Housing | 10,00,000 |
| XXIII. | Urban Development | 32,01,000 |

| (1) | (2) | (3) |
|---|---|---|
| XXV | Labour and Employment | 5,000 |
| XXVII | Social Welfare | 1,76,12,500 |
| XXVIII | Tribal Welfare | 4,24,000 |
| XXIX | Women and Child Welfare | 3,00,100 |
| XXXIII. | Co-operation | 43,23,300 |
| XXXIV. | Agriculture | 5,37,00,000 |
| XXXV | Minor Irrigation | 2,28,46,000 |
| XXXVII | Dairy Development | 1,00,000 |
| XXXVIII | Fisheries | 8,59,100 |
| XXXIX | Forests | 35,00,000 |
| XLI | Industries | 3,23,50,000 |
| XLII. | Village and Small Industries | 21,50,000 |
| XLIII | Mines and Minerals | 1,00,000 |
| XLIV | Multipurpose River Projects | 2,00,00,000 |
| XLV | Irrigation | 8,65,00,000 |
| XLVI | Power Development | 13,00,00,000 |
| XLVII | Minor Port Development | 60,000 |
| XLVIII | Road Development | 2,00,00,100 |
| LII | Loans to Government Servants and other Miscellaneous Loans | 10,00,000 |
| | Total · | 42,04,35,100 |

The motion was adopted and the Demands granted

Mr Speaker —The House now stands adjourned to meet again at 9.00 a.m. to-morrow

(The House then adjourned at 1.45 P.M. till 9.00 a m. on Wednesday, the 30th July, 1975).